ఉద్యోగ కోర్సులకు శిక్షణ
1 డ్రాయింగ్. 2. వీవింగ్. 3 అగ్రికల్చర్
4 ప్రెస్ ప్రింటింగ్. 5 ప్రెస్ కంపోజ్
మొదలగు ప్రభుత్వ సాంకేతిక కోర్సులకు అర్హతగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ కోర్సులకు ప్రభుత్వము ఇంకొకసారి మాత్రమే పరీక్షలు నిర్వహించనున్నది.
అర్హత: 7 పాస్, మెట్రిక్, S.S.C., ఇంటర్. డిగ్రి పాస్ లేక ఫెయిల్ లేక చదువుచున్న అభ్యర్థులు.
శిక్షణ: పోస్ట్‌ద్వారా లేక రెగ్యులర్‌గ స్వల్పకాలం.
★ పుస్తకాలు, ప్రభుత్వ పరీక్ష ఫీజులు, రూము భోజనము ఉచితం.
వివరాలకు, దరఖాస్తులకు 30 న పేజీలోగా రు.6/- M.O. చేయండి.
S. R. A. T. T. College, Bhattiprolu-522256.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

Andhra Patrika Regd. H|VJ No. 49 విజయవాడ — గురువారం — 17-10-85 — సంపుటం: 72 — సంచిక: 196 — పుటలు: 8 — వెల 70 పైసలు — ఉదయం

జాతీయ జాతీయ జాతీయ
బి. విఠలాచార్య
అపూర్వ సృష్టి
విశ్వచిత్ర
నిర్మాత
వైభవాత్మ
3D స్టీరియో పిక్చర్

సుప్రీమ్ కోర్టులో రాష్ట్రప్రభుత్వానికి శృంగభంగం



న్యూఢిల్లీ. అక్టోబరు 16:

ప్రభుత్వోద్యోగుల రిటైర్‌మెంటు కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిటిషన్‌ను సుప్రీంకోర్టు నేడు ఖర్చులతోసహా కొట్టివేసింది.

రాష్ట్ర ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొన్నవాదాలు తప్పుగా వున్నాయని కోర్టు అభిప్రాయపడింది.

రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తాత్కాలిక ఉత్తర్వులను ఉలంఘించిందని ఆరోపిస్తూ, రిటైరైన ఉద్యోగులు దాఖలు చేసుకున్న కోర్టు ధిక్కార నేరారోపణ దరఖాస్తుపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది.

జస్టిస్ శ్రీ ఓ. చిన్నప్పరెడ్డి, జస్టిస్ వి. వి. ఎస్. జస్టిస్ వి. సాలీద్ అర్సులను 5 వేల రూపాయలగా నిర్ణయించారు

రాష్ట్రప్రభుత్వం సరయిన రివ్యూ దరఖాస్తు దాఖలు చేయలేదని, ఇందుకు సంబంధించి అభ్యర్థన కూడా చేయలేదని శ్రీ చిన్నప్పరెడ్డి పేర్కొన్నారు

58సంవత్సరాలనిండి, 58సంవత్సరాలు పూర్తికాని రిటైరయిన ఉద్యోగులందరిని తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవాలని, లేదా వారికి పరిహారం చెల్లించాలని సుప్రీం కోర్టు యిచ్చిన ఆదేశంపై రాష్ట్ర ప్రభుత్వం పరిహారం పూర్తిగా చెల్లించలేదని కోర్టుకు విజ్ఞప్తి చేసింది.

సుప్రీం కోర్టు తీర్పువల్ల రిటైరయిన ఉద్యోగులకు 87 కోట్ల రూపాయలు చెల్లించవలసి వుంటుందని, ఇందువలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు దెబ్బతింటాయని ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొన్నది.

ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించవలసిన మొత్తంగురించి అంతే మాత్రంతెలియజేసిందనీ, గణాంక వివరాలు, వివరణలు లేవని. కోర్టుకు విషయం తెలియజేయడం కనీసధర్మమని శ్రీ రెడ్డి పేర్కొన్నారు

"నేను చాలకలిన వివరాలు మాట్లాడవలసివుంది అయితే మీ ముందు మాట్లాడటం లాభస్థంలేదు" అని శ్రీ రెడ్డి భారత అటార్నీ జనరల్ శ్రీ కె. పరాశరంను ఉద్దేశించి అన్నారు. శ్రీ పరాశరం రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరయ్యారు.

"మీరు పరిణామ పునస్సమీక్ష దరఖాస్తును భాగాలు చేయలేదు. ప్రభుత్వం కూడా ఈ విధమైన ఎత్తుగడలు అనవసరిస్తోంది" అని న్యాయమూర్తి పేర్కొన్నారు.

రిటైర్‌మెంటుకేసు కోర్టు విచారణలో వుండగా ప్రకటనలు చేయడం సమంజసమేనా అని శ్రీ రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. ఆర్. ఇటీవల చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానించారు.

కలైడోస్కోప్

ఇది దుర్భిక్ష ప్రాంతంలా వుందే? ఒక్కరూ భిక్షం వెయ్యటం లేదు!

ఒరిస్సాలో తుపానుబీభత్సం

భువనేశ్వర్. అక్టోబరు 16: నేటి ఉదయం బాలసోర్‌వద్ద ఒరిస్సా తీరానికి దాటిన తీవ్ర తుపానుకు గురయి ఒరిస్సా రాష్ట్ర తీర జిల్లాలు బాలసోర్, కటక్‌లో సాధారణ జీవితం స్తంభించి పోయింది.

భారీ వర్షాలతోకూడిన ఈ తుపానులో చెట్లు కూలిపోయి, గుడిసెల కప్పులు లేచిపోయి వందలాది గ్రామాలకు రోడ్డుతంతి విద్యుత్ సంబంధాలు లేకుండా చేసింది.

నేటి ఉదయం తుపాను బాలసోర్ జిల్లాలో కేంద్రీకృతమైంది. అది ఈశాన్య దిశగా వయనిస్తోంది.

గత 24 గంటలనుండి ధారాపాతంగా కురుస్తున్న వర్షాలవల్ల కటక్‌లో పలు ప్రాంతాలు జలమయమై, బాలా నుట్టఇళ్ళు కూలి పోయాయని తెలుస్తోంది.

కటక్ జిల్లాలోని ఎన్సామా, కుజంగా, మహాతలపారా లోనూ. బాల్పూర్ జిల్లాలోని. చాంద్‌బలి, రామదేవపూర్, ప్రాంతాలలో పంటలు జలమయమైనాయి. టెలిఫోన్ లైన్లు తెగిపోయాయి.

పరదీప్‌లో 11 సెం. మీ. వర్షంపడగా భువనేశ్వర్‌లో 6.12 సెం. మీ. పడినట్లు వర్షపాతం నమోదయింది.

పరదీప్‌రేవులో పనులు నిలిచిపోయాయి. కటక్. పరదీప్. బాలసోరో ఫ్యాక్టరీలలో బాల టెలిఫోన్లు పని చేయటంలేదు.

పరదీప్‌రేవు పట్టుగాల రేవు కార్మికుల మట్టి గుడిసెలు 800పైగా కూలిపోయాయి. చెట్లు పడిపోయినందువల్ల రోడ్లపై రాకపోకలు నిలిచిపోయాయి.

సహకార చక్కెర మిల్లులకు రు. 50 లక్షలు ఋణాలు

హైదరాబాద్, అక్టోబరు 16: చెరకు పంట అభివృద్ధికి సహకార చక్కెర ఫ్యాక్టరీలకు 50 లక్షల రూపాయల ఋణం మంజూరు చేసేవిధంగా చక్కెర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎన్. పరూక్ నేడు తెలిపారు.

ఇందులో కాకినాడ చక్కెర ఫ్యాక్టరీకి 6 లక్షల రూపాయలు, వాగార్థను, నవ్వవేని వెంకట్రావు చక్కెరఫ్యాక్టరీలకు 7 లక్షల రూపాయల చొప్పున, అమలాపురం వలస, అనకాపల్లి, విజయాబాద్, చిత్తూరు, బోడవరం కాండపం ఫ్యాక్టరీలకు రెండున్నర లక్షల రూపాయల చొప్పున ఇస్తారని ఆయన విలేకరులకు తెలిపారు.

పడవ ప్రమాదంలో ఐదుగురి మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నిజాంపట్నం. అక్టోబరు 16; కళాశాల నిమ్మం పోర్టు ఎంట్రెన్స్ ఛానెల్‌లో పోర్టుపై. యారాడ కొండల మధ్య చెలరేగుతున్న పెనుగాలులకు ఎంతమంది ప్రయాణికులు ఉన్నదీ సరిగా తెలియకపోయినా 50 మంది వరకు ప్రీడా, పడవలు. ఏర్పాటు ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ ప్రమాదం జరిగిన వెంటనే కొందరు ఈదుకుంటూ ఒడ్డుకు చేరగా హార్బరుకు చెందిన కొందరు డ్రైవర్లు శరవేగంతో ప్రమాదస్థలానికి వెళ్ళి 31 మందిని ఒడ్డుకు చేర వేశారు. ఒక బాలుని శవం. 4 గురు స్త్రీల శవాలు దొరికాయి. వడ్డుకుచేర్చిన 34 మందిని పోర్టు ఆసుపత్రికి ప్రథమ చికిత్సకు పంపారు.

ధానర్‌లో పడవప్రమాదానికి లోనైన మరికొంత మంది కోసం డ్రైవర్లు గాలిస్తున్నారు. ప్రమాదస్థలానికి గాలింపు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న వారిలో పోర్టు ట్రస్టు డిప్యూటీ చైర్మన్ శ్రీ శ్రీధరన్ కార్యదర్శి శ్రీ పార్థసారథి డిప్యూటీ పోర్టుఆఫీసర్ శ్రీ తిరుపతిరాజు, జాయింట్ కలెక్టరు డాక్టరు ఎన్. జయప్రకాశ్‌నారాయణ పోలీసు సూపరింటెండెంటు శ్రీ రామచంద్రయ్య, మున్సిపల్ కార్పొరేటరు శ్రీమతి పాలూరి శేషుమాంబ తదితరులు ఉన్నారు.

పడవ ఆడుగు భాగం చెడిపోవడంవల్లనే లోపలికి నీరు వచ్చేసిందని, అందరూ కేకలు పెట్టగానే బోటులో ఉన్న కొన్ని నాటు పడవలవారు రక్షణ కొరకు ఎదిన వద్దకు వచ్చారని తీరా గా కొందరు మునిగిపోయారని ఒకరు తెలియజేశారు మిగతా వారిని తాళ్లు పోర్టు డ్రైవర్లు రక్షించారు.

'కారంచేడు'పై ప్రభుత్వం గాఢ నిద్ర'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్. అక్టోబరు 16: కారంచేడు సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం అశ్రద్ధ వహించడం, విచారకరం. ఎవరో ఒకరిద్దరు వ్యక్తులు కాపాడేందుకు 60 మంది అమాయకులను జైళ్లలో పెడితేనట్లుగా ఆయన అడిగారు. హరిజనులు నివాసాలు ఖాళీ చేసి పెట్టి కుటుంబాలతో ఉద్యోగంలోనే ప్రభుత్వం దళిత నాయకులు వద్దారావు రాజశేఖర్ లను అరెస్టు చేసిందని ఆయన ఆరోపించారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు కు ప్రాధాన్యతలు తెలియవని ఆయన విమర్శించారు. తెల్లవారి లేచినది మొదలుకుని "తెలుగు. తెలుగు." అంటూ మోసించే ముఖ్యమంత్రి తెలుగువారికి ఏమైనా మేలు చేస్తున్నారా అంటే అదీలేదని. శ్రీ దాస్ ప్రకాశ్ అనే వ్యక్తిని గురువు పంచేలస్టీవార్డ్‌గా నియమించారని శ్రీ భాస్కరరావు చెప్పారు. గతంలో శ్రీ రామారావుకు చెందిన తె.దే. కాపన పత్రులకు మైసూరులోని తన హోటల్లో శ్రీ దాస్ ప్రకాశ్ ఆశ్రయం ఇవ్వడమే ఇందుకు కారణమని ఆయన అన్నారు.

ఈ నెలాఖరులో తన పార్టీ నాయకులతో కాను చీరాల, కారంచేడులను పరిశీలించ దలచినట్లు శ్రీ భాస్కరరావు చెప్పారు. ఈ సంఘటనను రాజకీయాలను వాడుకోవాలనే దృష్టితో గాకుండా. ఉభయ వర్గాలవారిమధ్య సామరస్య ధోరణిని పాదించడమే తమ ఈ పర్యటనలోని అంతర్యమని ఆయన స్పష్టంచేశారు.

ఈనెల చివరలో తమపార్టీ గుంటూరు జిల్లాకు చెందిన పదస్సు వున్నదన్నారు.

కారంచేడు సంఘటనపై సి. బి. ఐ. చేదర్యాప్తు చేయించేందుకు ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోందని ఆయన ప్రశ్నించారు.

హైదరాబాద్ నగర పాలకసంఘ ఎన్నికలలో తమపార్టీ పోటీచేస్తుందని శ్రీ భాస్కరరావు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

మాజీమంత్రులు శ్రీ వి. రామస్వామి, శ్రీ ఎమ్. రామచంద్రరావు నగరంలోని కార్యాలయాలను ప్రారంభిస్తున్నారని ఆయన చెప్పారు.

రాష్ట్రపతి నేడే లక్షదీవుల యాత్ర

కొచ్చిన్, అక్టోబరు 16: లక్షదీవులకు రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ రేపు వెడలారు. ఈ దీవులు కేంద్రపాలిత ప్రాంతంగా రూపొందిన తర్వాత రాష్ట్రపతి ఈ దీవులను సందర్శించడం ఇదే ప్రథమం. ఆయన కొచ్చిన్‌నుంచి ప్రత్యేక నౌకాదళ నౌకలో తవరత్తి వెడతారు. ఆయన అక్కడ నాలుగురోజులు వుంటారు.

సహకార చక్కెర మిల్లులకు రు. 50 లక్షలు ఋణాలు

హైదరాబాద్, అక్టోబరు 16: చెరకు పంట అభివృద్ధికి సహకార చక్కెర ఫ్యాక్టరీలకు 50 లక్షల రూపాయల ఋణం మంజూరు చేసేవిధంగా చక్కెర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎన్. పరూక్ నేడు తెలిపారు.

ఇందులో కాకినాడ చక్కెర ఫ్యాక్టరీకి 6 లక్షల రూపాయలు, వాగార్థను, నవ్వవేని వెంకట్రావు చక్కెరఫ్యాక్టరీలకు 7 లక్షల రూపాయల చొప్పున, అమలాపురం వలస, అనకాపల్లి, విజయాబాద్, చిత్తూరు, బోడవరం కాండపం ఫ్యాక్టరీలకు రెండున్నర లక్షల రూపాయల చొప్పున ఇస్తారని ఆయన విలేకరులకు తెలిపారు.

కావలి డివిజన్‌కు రు. 30 లక్షలు మంజూరు

కావలి, అక్టోబరు 16: కావలి పంచాయతీరాజ్ డివిజన్‌లో మంచినీటి ఎద్దడి ప్రాంతాలలో గొట్టపు బావులు. సాధారణ బావులు త్రవ్వడానికి రక్షిత నీటి పథకాలకు గాను కరువు సహాయ కార్యక్రమం క్రింద రు. 30 లక్షలు మంజూరు చేశారు.

కావలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ డి. రామకృష్ణయ్య నేడు ఈ విషయం వెల్లడించారు.

నిటివద్దిగల గ్రామాలలో 135 గొట్టపు బావులు, 20 సాధారణ బావులు త్రవ్వుతామని ఆయన తెలిపారు.

వింజమూరు సమితి పెరికపాలెం, మర్రిగుంట, ఏడుకొల్లు సమితి కమ్మపాలెం, ఇర్లపాడు సమితి కంచెపాలెం హరిజనవాడ, రాజుపాలెం, ఉదయగిరి సమితి ఏర్పుతులలో మంచినీటి పథకాలు మంజూరయినట్లు శ్రీ రామకృష్ణయ్య చెప్పారు.

ప. జర్మనీ శాస్త్రవేత్తకు నోబెల్ బహుమతి

స్టాక్‌హోం, అక్టోబరు 16: పశ్చిమ జర్మనీకి చెందిన క్లాస్‌వాన్ క్లిట్జింగ్‌కు 1985 సంవత్సరానికి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది.

స్వీడన్ సైన్సు అకాడమీ నేడు ఈ అవార్డును ప్రకటించింది.

సింగరేణి గనిలో 4గురు కార్మికుల దుర్మరణం

బెల్లంపల్లి. అక్టోబరు 16: ఇక్కడి సింగరేణి గనుల అయిదవ ఎన్క్లేవులో పొగ్గు త్రవ్వుతున్న నలుగురు కార్మికులు మరణించారు. మరో ముగ్గురు గాయపడ్డారు. శుక్రవారం అర్ధరాత్రి వేళ భూగర్భంలో జరిగింది.

ఈ సంఘటన కారణంగా కొత్తగూడెం నుంచి మేనేజింగ్ డైరక్టరు శ్రీ జి.పి.రావు సాంకేతిక విభాగ డైరక్టర్ ఇక్కడికివచ్చి పరిస్థితిని పరిశీలించారు.

ప్రమాదం వివరాలు తెలియరాలేదు.

'వికలాంగుల సంక్షేమంపై ప్రభుత్వ శ్రద్ధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్. అక్టోబరు 16: వికలాంగుల సంక్షేమానికి వివిధరకాల పథకాలను అమలుపరచడంద్వారా వారిని జాతీయ జీవన స్రవంతిలోకి తీసుకురావాలనే ప్రభుత్వ ప్రధానధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖమంత్రి శ్రీమతి కె. ప్రతిభాభారతి తెలియజేశారు.

హైదరాబాద్ నగరంలోని మలక్‌పేటలో తులీకుతులీ సంస్థ సహకారంతో అంధులకై ప్రత్యేకంగా ఒక శిక్షణ, ఉత్పత్తి కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేయాలనుకుంటున్నట్లు మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ "వికలాంగులకు ఉపాధి - ప్రభుత్వ ప్రణాళికలరంగ, సంస్థల పాత్ర" అనే అంశంపై జాతీయ సదస్సును ఏర్పాటు చేసింది.

మంత్రి శ్రీమతి ప్రతిభా భారతి సదస్సును ప్రారంభిస్తూ, ఇప్పటికే వికలాంగుల శిక్షణ, ఉత్పత్తి కేంద్రాలు శ్రీకాకుళం, విశాఖపట్నం, నెల్లూరు, విజయవాడ, అనంతపురం, హైదరాబాద్, పదాశివపేటలో నున్నాయనీ, ప్రత్యేకంగా అంధులకోసం మలక్ పేటలో ఇటువంటి కేంద్రాన్ని నెలకొల్పి ఇంజనీరింగ్, వాన్ ఇంజనీరింగ్ వృత్తులలో శిక్షణయివ్వడం జరుగుతోందని అమె చెప్పారు.

దురదృష్టవంతులైన వికలాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదనీ, వారికి హాస్టళ్ళు, ఉపకార వేతనాలు, నిరుద్యోగ భృతి వంటి అనేక సౌకర్యాలు కల్పించామనీ, వీరి సంక్షేమానికై ఒక ప్రత్యేక డైరక్టరేట్‌ను, సహకార సంస్థనుకూడా ఏర్పాటుచేశామనీ తెలిపారు.

వికలాంగులకు ఆర్థికంగా ప్రోత్సాహాన్ని కల్పించే పథకాలకోసంప్రభుత్వం 1985-86వ సంవత్సరంలో రు 60లక్షలు కేటాయించినట్లు మంత్రి తెలిపారు.

అందులోని విద్యార్థులకు చేపురికార్డరు పాఠ్యపుస్తకాలను కూడా ప్రభుత్వం సప్లయి చేస్తోందన్నారు.

సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. శంకరన్ ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర వికలాంగుల సహకారసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. వీరరామనరావు ప్రధానోపన్యాసం యిస్తూ, కొందరు వికలాంగులు స్వయం ఉపాధి పథకాలు చేపట్టి విజయమయ్యారనీ. ఈ పథకాలకు సహాయ పడేందుకు బ్యాంకులు కూడా ముందుకు రావడం లేదనీ, అందువల్ల వికలాంగులకు వివిధ పరిశ్రమలలో

(మిగతా 8 వ పేజీలో)

పాకిస్తాన్ సైనిక శాసనం బిల్లుపై రాజీ

ఇస్లామాబాద్. అక్టోబరు 16: పాకిస్థాన్‌లో గత ఎనిమిదేళ్ళ సైనికపాలనను న్యాయబద్ధంచేసే వివాదాస్పద బిల్లుపై ప్రభుత్వం. జాతీయ అసెంబ్లీలో ప్రతిపక్షం రాజీకి వచ్చాయని ప్రధానమంత్రి మహమ్మద్‌ఖాన్ జూనేజో నేడు వెల్లడించారు.

కొద్దిరోజులలో బిల్లును జాతీయఅసెంబ్లి ఆమోదిస్తుందన్నారు.

బిల్లుపైరాజీ జరుదుత్తరోడానికి ప్రధాని జూనేజో, అధ్యక్షుడు జనరల్ జియాఉల్‌హక్ తమ విదేశీపర్యటన కార్యక్రమాలనుకూడా రద్దుచేసుకున్నారు.

సైనిక పాలనపై విచారణ లేకుండా బిల్లు చేయ కల్పిస్తుంది.

సైనికపాలన పట్ల తలెత్తకుండా సమాధి చేయగలం అని జూనేజో అన్నారు.

వచ్చే దశాబ్దం 31తో సైనికపాలన అంతమవుతుందని ఆయన చెప్పారు.

గత అర్ధరాత్రి మంత్రివర్గ అత్యవసర సమావేశం జరిగింది. అధ్యక్షుడి కొన్ని అధికారాలకు పరిమితి విధించాలని, విషేదింపబడిన రాజకీయ పార్టీల పునరుద్ధరణకు ఉదారవైఖరి అవలంబించాలని సమావేశం నిర్ణయించింది.

జాతీయ అసెంబ్లీలోని 86 మంది ఇండిపెండెంటు సభ్యులు జనరల్ జియా 1977 లో జరిపిన రిఫరెండంకు మద్దతునివ్వడానికి అంగీకరించారు.

బిల్లుకి బిల్లు ఆమోదింపబడటానికి అవసరమైన మెజారిటీ ప్రభుత్వ పక్షానికి వుంది. అయినా సైనిక శాసనం బిల్లుపై ఏకాభిప్రాయ సాధనకు ప్రభుత్వం ప్రయత్నించింది.

గత ఫిబ్రవరిలో జరిగిన సాధారణ ఎన్నికలను ప్రతిపక్షాలుబహిష్కరించాయి సైనిక శాసనం ఎత్తివేయగానే ఇది జాతీయ అసెంబ్లీకి వ్యతిరేకంగా ఉద్యమించవచ్చు.

బిల్లుపై ప్రభుత్వం కొంత తగ్గి రాజీకి రావడం జాతీయ అసెంబ్లీ రబ్బరు స్టాంపు పార్లమెంటుకాదని ఋజువయిందని ఇండిపెండెంట్ల నాయకుడు హాజీసైఫుల్లాఖాన్ పేర్కొన్నారు.

జాతీయ అసెంబ్లీని అధ్యక్షుడు తన ఇష్టప్రకారం రద్దు చేయడానికి వీలులేదని జూనేజో నేడు జరిగిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో ప్రకటించారు.

వేర్పాటు వాదానికి తావులేదు: అకాలీ ప్రభుత్వం

చండీఘర్. అక్టోబరు 16: పంజాబ్, భారతదేశంలో అంతర్భాగంగానే ఉండగలదని కొత్త అకాలీ ప్రభుత్వం నేడు పంజాబ్ విధానసభలో ప్రధాన విధాన ప్రకటనచేసింది. ఎలాంటి వేర్పాటువాద, లేక చీరికవాద సిద్ధాంతాలకు గానీ, వారి కార్యకలాపాలకు గానీ తావులేదని పునరుద్ఘాటించింది.

కొత్తగా ఎన్నికయిన పంజాబ్ శాసన సభ ప్రారంభోపన్యాసంలో రాష్ట్రగవర్నర్ శ్రీ అర్జున్‌సింగ్ ఈ విధాన ప్రకటన చేశారు.

ఈ మధ్య ఎన్నికల్లో అకాలీ విజయం మన ప్రజల ప్రజాస్వామ్య విశ్వాసానికి, కృత నిశ్చయానికి విజయం. విద్వేషం, నిచ్చిన్నతర, అస్థిరత, తీవ్రవాద శక్తులపై జరిపిన పోరాటానికి విజయం అని ఆయన అభివర్ణించారు.

ప్రజల నియమైన ప్రజాస్వామ్య అభిలుషులు, కోరికలు, హక్కులు అకాలీదళ్ చే పరిరక్షింపబడగలవు. జాతీయ దృక్పథంలో వీటిని చూడాలి. మంచిని గమనించాలి అని ఆయన ఉద్బోధించారు.

26 జనవరి 1966 న చండీఘర్ పంజాబ్‌కి బదిలీ అయినప్పటినుండి ఆ నగర అందమైన ప్రత్యేక వైభవాన్ని నిలబెట్టగలమని అకాలీ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

పంజాబ్. హర్యానాలకు ఇప్పటివరకూ ఉమ్మడి రాజధానిగా చెలామణి అయిన చండీఘర్ నవీకరణ చెడిపోకుండా దాని అభివృద్ధికి ప్రత్యేకకృషి జరుగుతుందని గవర్నరు అర్జున్‌సింగ్ తమ ఉపన్యాసంలో అన్నారు.

వివిధ పట్టణాభివృద్ధి సంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించేందుకు, సంస్థాగతమైన విధులు పెంచేమార్గాల అన్వేషణకు ఒక రాష్ట్రపట్టణ అభివృద్ధి సంస్థను నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పిస్తోందని ఆయన తెలిపారు.

ఒప్పందాన్ని ప్రస్తావించి ఈఒప్పందాన్ని పూర్తిగా నిశ్చయంతో అమలు చేసినప్పుడే పంజాబ్‌లో శాంతి, అభివృద్ధి నెలకొనగలవు. ఒప్పందం నిర్దిష్టకాలపరిధి ప్రజల హక్కులను అభివృద్ధులను పరిరక్షించటానికి ప్రభుత్వం కట్టుబడుంది. కేంద్రంకూడా అదేవిధమైన నమ్రతతో ఈ ఒప్పందాన్ని చూడగలదని భావిస్తున్నాను అని శ్రీ అర్జున్‌సింగ్ అన్నారు. ఈ ఒప్పందం ఒకగొప్ప రాజనీతిజ్ఞతతో చేసినదర్శ. జాతీయ సమగ్రతకు ఒక నూతనశకం ప్రారంభం అయిందని ఆయన అన్నారు.

సంత్ లోంగోవాల్ బలిదానం అయిన సాహసాన్నేగాక, ఆయన అవంతల నిశ్చయాన్ని తెలియజేస్తోంది. పంజాబ్‌లోని హిందూ, సిక్కు, క్రైస్తవ, ముస్లిం, హరిజనులమధ్య ఏకీభావం సహకారాలు పట్ల ఆయనకు ఆయన అనుచరులకుగల నిశ్చయం స్పష్టం. సంత్ లోంగోవాల్‌కి తగిన స్మృతిచిహ్నాలు నిర్మిస్తామని శ్రీ అర్జున్‌సింగ్ వాగ్దానంచేశారు.

మానభంగం కేసు: ఇద్దరు కానిస్టేబుళ్ళ బర్తరఫ్

విజయవాడ, అక్టోబరు 16: ఒక యువతిని మానభంగం చేసారన్న నేరానికి సంబంధించి రిజర్వు హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ రహమాన్ రిజర్వు కానిస్టేబుల్ బి. గోపాలరావులను సర్వీసునుంచి బర్తరఫ్ చేసినట్లు ఎస్.పి. శ్రీ కె. ఎస్. వ్యాస్ తెలిపారు.

గన్నవరంవిమానాశ్రయంవద్ద వీరిద్దరూ జూలై 11న ఒక యువతిపై అత్యాచారం చేసినట్లు ఆరోపణవచ్చినవిషయంవిదితమే. ఈ కేసుకు సంబంధించి డిపార్ట్‌మెంటల్ విచారణ జరిగిన అనంతరం దీనిపై తగిన చర్య తీసుకొన్నట్లు యస్.పి వెల్లడించారు.

వారిపై ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకొనబడుతున్నాయని కూడా ఆయన వివరించారు.

న్యూఢిల్లీ, అక్టోబరు 16: ఉత్తర ప్రదేశ్‌లోని నైనిటాల్ జిల్లాలో భారీవర్షాలు పడి, పెక్కుచోట్ల కొండ చరియలు కూలిపోయాయి. ఎందరూ ఇప్పుడు కూలిపోయాయి. ఈ సారి వర్షాలకు, వరదలకు మరణించినవారి సంఖ్య 807కు పెరిగింది.

గోపాలపురం గ్రామపంచాయితీ

గోపాలపురం మండలం, ప. గో. జిల్లా

టెండరు నోటీసు

పశ్చిమగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, గోపాలపురం పంచాయితీలోని, మొత్తము రూ. 75,000-00 విలువగల పనులు చేయుటకును, పంచాయితీకి కావలసిన స్టూలుబిడి, బల్బులు వగైరాలు విడి భాగములు సప్లయిచేయుటకుగాను, 3 H. P. ఎలక్ట్రికల్ మోటారు సప్లయి లకును, వీటి చేసిన టెండర్లు 18-10-85వ తేదీ శుక్రవారం మధ్యాహ్నము 3 గంటల వరకు గోపాలపురం గ్రామ పంచాయితీ ఆఫీసుబద్ధ కార్యనిర్వాహణాధికారిచేగాని వారి అధికారముపొందిన వారిచేగాని స్వీకరింపబడును. వచ్చిన టెండరు అదే రోజున సా. 3-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ధరావత్తులు పనులు చేయుటకుగాను, 100/-కి 5/-డబ్బును లైటింగు పనులకు రూ. 50/-న్ను. మోటారు సప్లయిచేయుటకు రూ 50/- ధరావతులు చెల్లించి రసీదులు టెండర్లకు జతపర్చవలెను. మిగతా వివరములు ఆఫీసు పని చేయుకాలమందు తెలుసుకొనవచ్చును.

(సం.) యమ్. సత్యనారాయణరెడ్డి,
కార్యనిర్వాహణాధికారి ఇన్‌చార్జి.

ఆగ్నేయ రైల్వే

టెండర్లు

బాత్తేడు డివిజను. కె. కె. లైనుపై కారకపలన - చిమిడిపల్లి స్టేషన్లమధ్య నెం. 31ఏ బి. సి. డి., 138 ఏ. బి. మరియు 41.ఏ కట్ అండ్ కవర్డ్ కల్వర్టు పైన-ఎర్త్ కుషన్ ఏర్పాటు చేయుటకు అనుభవంగల కంట్రాక్టర్లనుండి సీలు వేసిన టెండర్లను (Tender Notice No.32/85/KK/Wat/kngg) కోరడమైనది. ధరావతు రు. 5800/— వని చుమారు విలువ రు. 229000/-

టెండర్లను 30-10-85 పా 3 గంటల వరకు స్వీకరింది అదేరోజున 3.30గంటకు తెరువబడును.

టెండరుఫారం (ఇతరులకు మార్పు కాదగినది) వివరములను ఈ దిగువ పంతకమువారిని అడిగిపుచుండి 30-10-85 సు. 12-00 గం. వరకు టెండరుఫారం ఖరీదు రు. 50/- (తిరిగి ఇవ్వబడదు) ప్రతిపెట్టుకు డివిజనల్ క్యాషియర్ అండ్ పే మాస్టర్/ఆగ్నేయరైల్వే. బాత్తేడు వారికి లేదా బాత్తేడుడివిజనులో ఏ స్టేషను మాస్టరు కైనమా చెల్లించి రసీదు దాఖలు చేసుకొని పొందవలెను.

డివిజనల్ రైల్వే మేనేజర్

Engg/477 (ఇంజనీరింగ్) బాత్తేడు.
Dt. 10.10.85.

మిడ్నాపూర్ జిల్లాలో భారీ వర్షాలు : ఒకని మృతి

మిడ్నాపూర్, (పశ్చిమ బెంగాల్), అక్టోబరు 16 : మిడ్నాపూర్, దాని పరిసర ప్రాంతాలలో నేడు సంభవించిన పెను తుఫాను మూలంగా ప్రజా జీవనం స్తంభించి పోయింది. 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచి : భారీ వర్షాలు కురిపాయని ఒక వ్యక్తి మరణించాడని, అదనపు జిల్లా మేజిస్ట్రేటు శ్రీ వీరీపముఖర్జీ తెలియజేశాడు.

పొలంలో వున్న వ్యక్తిపై విరుగు పడగా ఆ వ్యక్తి మృతి చెందాడని అయన విలేఖరులకు తెలియజేశాడు 200 ఇళ్ళు కూలి పోయాయి. టెలిఫోన్, విద్యుత్ లైన్లు పాడై పోయాయి, అయన తెలిపాడు

దిమా, తమ్లవ్, ఎగ్రా, రాంనగర్, మిడ్నాపూర్‌యా పట్టణాలు తుఫానుకు గురయ్యాయని అయన వివరించాడు.

జ్యోతిష పుస్తకములు

వోలేటి రామనాథశాస్త్రి రచనలు :

1. సర్వగ్రహస్తోత్రములు రూ. 4.00
2. వాస్తుశాస్త్ర రహస్యాలు రూ. 6.00
3. జ్యోతిష మర్మబోధిని రూ. 10.00
4. ముహూర్తవిజ్ఞానదాస్కరము రూ 8.00

కావలసినవారికి యం. ఓ చేయుంది. పోస్టేజి ఉచితం. వి. పి. పద్ధతి లేదు.

ఆంధ్రకళా జ్యోతిషాలయం.
పురిటిపెంట - గజపతినగరం తాలూ
విజయనగరంజిల్లా (A. P.) 531 275.

RAILWAY RECRUITMENT BOARD.
Secunderabad
EmploymentNotice No 1/85
CORRIGENDUM
In the above advt. Published on 15-10-85 the age prescribed for the post of Hindi Typist at category No. 21 is 18-28 and not 18-25 as published.

మహిళా సాంఘిక కార్యకర్తలు

కావలెను

కర్ణాటక మరియు ఆంధ్ర ప్రదేశ్‌లో పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థ Kwality గ్రామీణ ప్రాంతాలలో గల స్త్రీల మధ్య సాంఘిక చైతన్యం కల్గించడానికై మహిళా సాంఘిక కార్యకర్తలను నియమించదలచుచున్నది ఆసక్తి గలవారు, వివరాలతో వ్రాయండి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కర్ణాటక వెల్‌ఫేర్ సొసైటీ,(KWALITY)బసవేశ్వర్ కాలనీ, చిక్‌బల్లాపూర్-562101

స్టాఫ్ సెలెక్షన్ కమీషన్

సవరణ

రెఫరెన్సు:- 6-7-1985 న ప్రకటించబడిన ప్రకటన నెం. 9/85.

ప్రకటన నెం. 9/85 లో స్కేలుగిరి (ఎస్ ఆర్ - 4) క్రింద "డ్రాఫ్ట్స్ మెన్ కలక్టరేట్ అప్ సెంట్రల్ ఎక్సైజ్ & కస్టమ్సు పరిధిలోని ప్రకటన రద్దు చేయబడినదని గమనింపగలరు.

davp 562(54)85

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. DEN (C) II/W/CONT ROB/SNF/STEEL CRIBS తేది: 12-9-85 నకు

సవరణ నెం. 1

క్రమ సంఖ్య	పని వివరణ	సుమారు విలువ	డిపాజిట్ చేయవల్సిన రరాయత్తు సొమ్ము
1)	Fabriccation and supply of Light steel work as Mild steel christ chursh cribs size 1.8M X0.6M X0.6M in welded and bolted construction using Contractor's tested steel as per drawing No. BE 180 Genl. sheet(2) (a) in connection with construction of Road Over Bridge af Sanatnagar. App. Quantity - 600 Nos.	Rs. 8,00,000	Rs: 16,000

పై టెండర్లు అందుకొనుటకు గడువును తేది: 1-11-85 వరకు పొడిగింపబడింది. టెండరు స్వయంగా తేది: 31-10-85 వరకు మరియు పోస్టు ద్వారా 25-10-85 వరకు జారీ చేయబడును. టెండర్లు తేది: 1-11-85 వ, 3 30 గం.కు తెరువబడును. ఇతర షరతులు మరియు నియమ నిబంధనలలో ఎలాంటి మార్పులు లేవు.

డివిజనల్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) II
PUB/352/85.86 ద. మ. రైల్వే

సాగర గర్భంలో నైలాను వలలు !

రాజోలు, అక్టోబరు 16 : రాజోలు తాలూకా అంతర్వేది శివారు ఎండి గ్రామంలోని కొంతమంది సముద్రంలోనికి చేపలవేటకు వెళ్ళగా, లోతట్టు సముద్రంలో రూ. 86 వేలు కిమ్మత్తుచేయు 86 నైలాన్ వలలు దొరకగా వీటిని సమీపపల్లి మండలాధికారికి అప్పగించారు. వీటిని అంతర్వేదిలో భద్రపరచి యుంచి ప్రభుత్వం వారికి తెలియచేశారు ఈ వలలు తుఫాన్ సమయంలో వేటకు వెళ్ళిన సముద్ర తీర ప్రాంతవాసికి చెందిన తాండలై యుండునని భావిస్తున్నారు.

హరిజనులకు ఇళ్ళపట్టాలు

కావలి ఉపసంచాలకుడు శ్రీ అల్లాడి వెంకటసూర్యనారాయణరావు ఇటీవల పొన్నమండ, పవిసేటిపల్లి గ్రామాలలో నూరు మంది హరిజనులకు ఇళ్ళస్థలాల పట్టాలను పంచిపెట్టారు. అప్పనివాసులు లంక, అంతర్వేది గొందిగ్రామాలకు చెందిన 44 మంది పొన్నమండ, వేగివారి పాలెం గ్రామస్థులు 56 మంది పట్టాలను పొందారు. రాజోలు మండలాధికారి శ్రీ జి వెంకటరత్నం, పవిసేటిపల్లి మండలాధికారి శ్రీ కె. గుడుమూర్తి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉపసంహారతో ఉన్నారు. (క)

చిన్నరైతుల తోడ్పాటుతో పోరాటం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 16 : వ్యవసాయ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి సాగించే పోరాటంలో చిన్న, సన్నకారు రైతుల తోడ్పాటును తీసుకోవాలని అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షుడు శ్రీ జడ్. ఎ. అహ్మద్ పేర్కొన్నారు.

ఇక్కడ జరుగుతున్న అఖిల భారత వ్యవసాయ కార్మిక సదస్సు ఆరవ మహాసభల్లో రెండవరోజు మంగళవారం ప్రసంగిస్తూ, హక్కుల కోసం గ్రామాల్లో ఉద్యమాలు సమిష్టి పోరాటాలు జరిపినప్పుడే విజయం సాధించగలమని అయన అన్నాడు, కొద్దిమంది బడా భూస్వాముల చేతుల్లో వేలాది ఎకరాల భూమి కేంద్రీకరింపబడివున్నంత కాలం చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులకు ప్రయోజనం కలుగదని, పారిశ్రామిక వృద్ధికి కూడా విఘాతం కలుగుతుందని అందువల్లనే భూ సమస్య జాతీయస్థాయిలో ప్రాధాన్యం వహిస్తున్నదని అయన వివరించాడు. ఆర్థికాభివృద్ధికే గాక, ఈ వర్గాలకు ఇది రాజకీయ లక్ష్యం కూడా అని అయన స్పష్టం చేశాడు.

భూ సంస్కరణల విషయంలో విప్లవాత్మకమైన మార్పులతోపాటు అవి అమలు జరిగేందుకు పోరాటాలను సాగించాలని అయన కోరాడు సన్నకారు రైతుల వ్యవసాయ కార్మికుల మధ్య వున్న అభిప్రాయబేధాలు తగ్గి, వారి మధ్య ఇటీవల ఐక్యత పెరుగుతూండటం హర్షదాయకమని అయన అన్నాడు.

ధరల పెరుగుదలపట్ల ఆందోళన

నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతూండటం పట్ల అఖిల భారత వ్యవసాయ కార్మిక సదస్సు ఆందోళన వ్యక్తం చేసింది. మహాసభ చేసిన తీర్మానాలను కార్యదర్శి శ్రీ గోపాల్ బెనర్జీ (పశ్చిమ బెంగాల్) పత్రికలవారికి మంగళవారం సాయంత్రం విడుదల చేశాడు

వ్యవసాయ కార్మికుల వేతనాలు, కేంద్రప్రభుత్వంలో సమగ్ర కానసం భూ పోరాటం, పారిశ్రామిక అణచివేత అంశాలపై తీర్మానాలు ప్రతిపాదించబడి ఉపసంహరణే దర్శించబడుతున్నదని శ్రీ బెనర్జీ చెప్పాడు.

నిరుద్యోగం, దారిద్ర్యం ఉపాధి, తక్కువ వేతనాలతో పనిచేయవలసివున్న వ్యవసాయ కార్మికులు ఈ ధరల పెరుగుదలతో వారి బ్రతుకు మరింత దుర్భరమవుతున్నదని మహాసభ తన తీర్మానంలో పేర్కొన్నది.

ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వపు ప్రజా వ్యతిరేక విధానాలు ముఖ్యంగా ఇటీవలి బడ్జెట్ ధరల పెరుగుదలకు కారణమని. గుత్త పెట్టుబడిదారీ సంస్థలకు పెద్ద కొట్లకు పైగా రాయితీలు ప్రకటించబడ్డాయని. అదే సమయంలో రేండు వేల కోట్ల మేరకు పన్నుల భారాన్ని పెంచారని అ తీర్మానం వివరించింది.

మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ సంస్థల వ్యవస్థలను పటిష్టం చేయాలని నిత్యావసర వస్తువుల బోకు వ్యాపారాన్ని జాతీయం చేయాలని, నిత్యావసర వస్తువులన్నిటికి సబ్సిడీ పై చౌకగా అందించాలని, ప్రజా పంపులకు సంబంధించిన వ్యవస్థపై అజమాయిషీకి పీఠికల్పించాలని మహాసభ కోరింది

పెద్దూర్లు కులాలు, పెద్దూర్లు తాలుకాల వారికి పట్టబద్ధంగా భద్రత కల్పిస్తున్న రిజర్వేషన్లకు విఘాతం కల్పించరాదని మహాసభ స్పష్టం చేసింది. వెనుకబడిన తరగతులవారికి ఉద్యోగ రిజర్వేషన్ల పద్ధతికి మహాసభ మద్దతు ప్రకటించింది.

సుస్థితమైన రిజర్వేషన్ల సమస్యను అన్ని రాజకీయ పక్షాల మధ్య జాతీయ అవగాహనతో పరిష్కరించవచ్చునని సభ అభిప్రాయపడింది.

రిజర్వేషను వ్యతిరేక శక్తులవల్ల అప్రమత్తంగా వుండి, వారి ప్రయత్నాలను సాగనివ్వరాదని మహాసభకు పిలుపు ఇచ్చింది.

దేశ సమైక్యతపై చేసిన తీర్మానంలో రాజీవ్ లోంగోవాల్‌ని ఒప్పందంపట్ల మహాసభ హర్షం ప్రకటించింది.

గ్రామీణాభివృద్ధి పథకాలకు కేంద్రం హెచ్చుగా నిధులు కేటాయించాలని మహాసభ కోరింది. ఈ పథకాలు అందాల్సిన వర్గాలకు సక్రమంగా అందేట్లు పర్యవేక్షణ చూడాలని కూడా సభ కోరింది.

గిరిజన సహకార సంస్థ అధ్యక్షుడిగా నరసింగనాయక్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 16 గిరిజన సహకార సంస్థ అధ్యక్షుడిగా శ్రీ ఎల్. నరసింగనాయక్ నియమించబడ్డాడు శ్రీ నాయక్ బుధవారం పదవీబాధ్యతలు స్వీకరిస్తాడు

నల్గొండజిల్లా సూర్యాపేట తాలూకాలోని రామనాయక్ తండాలో జన్మించిన శ్రీ నాయక్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఎ. పట్టాని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి ఎం.ఫిల్ పట్టాన్ని పొంది నల్గొండ కళాశాలలో లెక్చరర్‌గా పని చేశాడు శ్రీ ఎన్. టి. రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన పిదప శ్రీ నాయక్ ఈ పార్టీలో చేరి కొన్నాళ్ళకు శాసనమండలి సభ్యులయ్యారు.

శ్రీశైలంలో మత్స్యకొలను

మార్కాపురం, అక్టోబరు 16: శ్రీశైల ఆలయాల కార్య నిర్వహణాధికారి శ్రీ పోతిరెడ్డి నాగిరెడ్డి ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. ఇటీవల నిర్మించబడిన కళ్యాణమండపం చుట్టూ పెంచవనగావళ్ళపూలవనంలో ఆకర్షణీయమైన ఒకమత్స్యకొలనును ఏర్పాటుచేశారు. కమల కింపుగా రకరకాల చిన్న రంగు రంగు చేప పిల్లలను వదిలారు, దానికి శ్రీశైల ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ ఆర్. శేఖర్ ప్రారంభోత్సవంచేశారు. వన్య మృగ సంరక్షణ ప్రాంతాధికారి శ్రీ కె. జగన్‌మోహన్‌రావు ముఖ్య అతిథిగా వచ్చారు ఈ నాగవళ్ళ పూలవనంలో వివిధ రకాల అడవి పక్షుల కేంద్రాన్ని ఏర్పాటుచేశారు దీనికి శ్రీ జగన్‌మోహన రావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు ఉన్నతాధికారులు, యాత్రికులు హాజరై శ్రీ రెడ్డి ఏర్పాట్లను ప్రశంసించారు.

అద్దాల భవనం

శ్రీశైలక్షేత్రంలో స్వామి అమ్మవార్ల పవళింపు సేవకు ఒక అద్దాల భవనం కొరవడివుంది కార్యనిర్వహణాధికారి శ్రీ పి. నాగిరెడ్డి పాత కళ్యాణమండపాన్ని అద్దాలభవనంగా మార్చుటకు, ముప్పుండు కళ్యాణాలకు నూతనంగా నిర్మించిన కళ్యాణమండపంలో జడపుటకు నిర్ణయించారు. ఈ పవళింపు సేవ అద్దాల మండపానికి రెండులక్షల యాభయివేల మంజూరు లభించినట్లు. దీనికి పదిలాలు ఇచ్చి దోహదంచేయాలని కోరనున్నట్లు తెలిపాడు, ఈ అద్దాల భవనం దాదాపు ఇరవయి అడుగుల పైగా వుంటుందని ఎక్కువగా ఆకర్షణ గలదని అన్నాడు.

అనకాపల్లి ప్రాంతంలో నీటిఎద్దడి : దాడి వివరణ

అనకాపల్లి, అక్టోబరు 16 : అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన అనకాపల్లి, కశింకోట, మునగపాక మండలాలలో ఈ సంవత్సరం నీటిఎద్దడి కారణంగా కేవలం 30 శాతం వంటభూములుమాత్రమే పరినాటకు నోచుకోగా, ఈ మూడు మండలాలలో కరువు రక్షణ పథకాలు అమలుకాకపోవడం చేసిన కారణంగా. ఆరుకోట్ల రూపాయల మేరకు వంటలకు నష్టం వాటిల్లినట్లు అనకాపల్లి కాసనసభ్యుడు శ్రీ దాడి వీరభద్రరావు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు అందజేసిన ఒక వినతిపత్రంలో పేర్కొన్నాడు.

42 మండలాలలో కూడిన విశాఖపట్నం గిరిజన ప్రాంతాలలో సహితం గతంలో ఎన్నడూ లేనంతగా అనావృష్టి నంబరిందగా ది. 21 కోట్ల విలువైన ధాన్యం నంట, రూ. 10 కోట్ల విలువైన చెఱకు వంట, రూ. 3 కోట్ల విలువైన ఇతర్ పంటలు దెబ్బతినగా మొత్తం రూ. 34 కోట్ల రూపాయల మేరకు విశాఖజిల్లాలో వంటనష్టం వాటిల్లిందని శ్రీ వీరభద్రరావు వివరించాడు.

అనకాపల్లి నియోజకవర్గంలో వ్యవసాయ భూములు వర్షాధారంపై ఆధారపడటం తన్ప శాశ్వత నీటిపారుదల సౌకర్యాలు లేవని, కోనం, రైవాడ రిజర్వాయర్‌లు నిర్మించబడి నప్పటినుండి కాలవనుండి వచ్చే వర్షపునీరు సహితం రిజర్వాయర్‌ల ఆటంకంవలన అనకాపల్లికి చేరకుండా పోతుందని ఈ కారణంగా బావులు గొట్టపుబావులు కలిగిన పెద్ద రైతులు మాత్రమే పంటలు నాటగలిగారు తన్ప చిన్న, మధ్యతరహా రైతుల వంట భూములు మాత్రం పరినాట్లకుకూడా నోచుకోలేదని శ్రీ వీరభద్రరావు పేర్కొన్నాడు.

యిటీవల బంగాళాఖాతంలో సంభవించిన తుఫాను రైతులపాలిట గోరు చుట్టుపై రోకలిపోటులా తయారయిందని 8 నుండి 11వ తేదీవరకు 4 రోజుల్లో 218.6 మిల్లీ మీటర్ల వర్షం కురవగా, అనావృష్టితో అంతంతమాత్రంగా వున్న వాడుపడులు అనావృష్టితో నీటమునిగాయి పరిణామంగా మరో ఎదికాతం వంటలకు నష్టం వాటిల్లగలదని, ఈదురుగాలులవలన పొగాకువంటలకు కూడా 10 శాతంమేరకు నష్టంవాటిల్లగలదని శ్రీ వీరభద్రరావు వివేదికలో పేర్కొనటం జరిగింది.

ఈ ప్రాంతం రైతాంగాన్ని నిర్లక్ష్యం చేయక అనకాపల్లి, కశింకోట మునగపాక మండలాలను, కరువు తుఫానుల జాబితాకి గురైన ప్రాంతాలుగా గుర్తించి ఈ మూడు మండలాలకు కనీసం రెండు కోట్ల రూపాయల గ్రాంటును మంజూరు చేయాల్సిందిగా శ్రీ వీరభద్రరావు తన వినతిపత్రంలో పేర్కొన్నాడు. (క)

అచుచితపురంలో కిరాటే తరగతులకు ప్రారంభం

అనకాపల్లి, అక్టోబరు 16 : యలమంచిలి తాలూకా అచుచితపురం గ్రామం హైస్కూల్ ఆవరణలో "డ్రైనమిక్ మార్షల్ ఆర్ట్స్" శిక్షణా తరగతులకు చీఫ్ కోచ్ శ్రీ జి. వి. హెచ్. శేఖర్ ప్రారంభోత్సవం గావించారు ఈ సందర్భంగా జరిగిన సభకు మాజీ శాసనసభ్యులు శ్రీ కె. కె. వి. యస్. రాజు అధ్యక్షత వహించగా. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ లచ్చిరాజు ఉపన్యసకులుగా. శ్రీ కె శ్రీను వ్యాఖ్యాతగా వ్యవహరించారు. (క)

గిద్దలూరు గ్రంథాలయంలో పుస్తకాలు మాయం !

గిద్దలూరు, అక్టోబరు 16: ఇక్కడి గ్రంథాలయంలో 13 వేల రూపాయల ఖరీదు చేయు 3 500 పుస్తకాలు గల్లంతు అయినట్లుగా ప్రకాశం జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి యిటీవల చేసిన తనిఖీలో తేలింది యీ పుస్తకాల గల్లంతుపై గిద్దలూరు లైబ్రరియన్ శ్రీరాములను ఖరీదీచేసిన పుస్తకాల ఖరీదు 13 వేల అతకమండి రాబట్టడం జరిగింది.

సుబ్బరామయ్య మృతి

చెన్నై, అక్టోబరు 16 : స్వాతంత్ర్య యోధుడు డాక్టర్ కనుమళ్ళ సుబ్బరామయ్య మద్రాసులో కన్నుమూశాడు. అయన వయస్సు 80. అయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

శ్రీ బెజవాడ గోపాలరెడ్డికి అయన సన్నిహితులు.

కాలరీ విద్యోదయ అలుమ్ ఉన్న తపాఠశాల కరస్పాండెంటుగా వున్నాడు.

బుందంద్ వ్యాజ్య చేయలేదు

ఈజిప్టుకు విమానం చెప్పారం జరగదని అయన స్పష్టం చేశాడు

గెరిలాలు ఒక అమెరికన్ పౌరుని హత్య చేయడం అమెరికాకు తీవ్ర ఆగ్రహం కలిగించింది. గెరిల్లాలు ప్రస్తుతం ఇటలీ విడారిస్తున్నది.

రీగన్ క్షమాపణ చెప్పరు

బోయిసె, అక్టోబరు 16 : హైజాకర్లను తీసుకువెడుతున్న ఈజిప్టు విమానాన్ని అమెరికా విమానాలు అడ్డగించినందుకు అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ క్షమాపణ చెప్పాలన్న ఈజిప్టు అధ్యక్షుడు హోస్నీ ముబారక్ విజ్ఞప్తిని రీగన్ తిరస్కరించాడు

ఇటలీ నౌకను నలుగురు గెరిలాలు దారిమళ్లించి, అ తరువాత ఈజిప్టు అధికారులకు లొంగిపోయారు వారిని ఏ ఎల్. ఓ నాయకుడు అరాఫత్‌కు అప్పగించాడానికి తీసుకు వెడుతుండగా, అమెరికా యుద్ధ విమానాలు అటకాయించి. సిసిలీలో దిగేటట్లు చేశాయి. ఈ దర్యాప్తు ఈజిప్టు అధ్యక్షుడు గర్హించాడు.

ఈ పరిణామాలవల్ల అమెరికా, ఈజిప్టు సంబంధాల పరిస్థితిలో మార్పులుంటాయా అని విలేకరులు ప్రశ్నించగా, రీగన్ నిరాకరించాడు

రాజోలు స్టేట్‌బ్యాంకు ఖాతాదారుల సమావేశం

రాజోలు, అక్టోబరు 16: ఇక్కడిస్టేటు బ్యాంకులో ఈవెనింగ్ కౌంటర్ వేళ కొన్నిపుట అత్యంత అవసరమని న్యాయవాదులు, ఉద్యోగుల సౌకర్యానికి ఇది చాలా అవసరమని సర్వశ్రీ పొన్నాడ హనుమంతరావు బ్యాంకులో జరిగిన ఖాతాదారుల సమావేశంలో సూచించారు. విద్యుత్ ప్రసారానికి తరచుగా అంతరాయం కలిగిఇబ్బందికలుగుతున్నందున బ్యాంకులో జనరేటర్ నెలకొల్పుట అవసరమని మిల్లర్ శ్రీ అకుల మహాలక్ష్మి సూచించారు. చదివోయినవారి ఖాతాలోని నిల్వ సొమ్ము బంగారం ఇచ్చుటలో వ్యయ ప్రయాసలు కలుగుతున్నందున సులభపద్ధతులు అమలు జరుపుట అవసరమని న్యాయవాది శ్రీ బాద్రేపు పాపయ్య వంతులు సూచించారు. ఫిక్సెడ్ డిపాజిట్లపై అప్పుకువడ్డీ రేటు తగ్గించుట అవసరమని పలువురు పారిశ్రామిక వేత్తలు సూచించారు. ఈ ఖాతాదారులసమావేశాన్ని బ్యాంకుమేనేజరు శ్రీ సి. యస్. కళ్యాణరావు నిర్వహించారు. యస్ బి. బి. మేనేజరు శ్రీ కె. యస్ యస్ మూర్తి వందనసమర్పణ చేశారు.

కాంగ్రెస్ కమిటీ

రాజోలు పట్టణ కాంగ్రెస్ కమిటికి ఈ దిగువ నూతన కార్యవర్గాల యెన్నికైన జరిపినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీ గుటికంటి రామకృష్ణతెలియజేశారు. శ్రీ కాశే కృష్ణమూర్తి (అప్పారావు) అధ్యక్షులు శ్రీ కంటి వెంకటరత్నం కుక్కల నాగేశ్వరరావు జాన సత్యనారాయణ ఉపాధ్యక్షులు, శ్రీ ఏడిదా దొంతబాబు శ్రీ సత్తిరాజు రామచంద్రుడు కార్యదర్శులు, శ్రీ గుమ్మాపువుల్లి భద్రనరావు శ్రీ పెమ్మాడి మాల స్వామి సంయుక్త కార్యదర్శులు శ్రీ అప్పన సూర్యనారాయణమూర్తి కోశాధికారి, మరి 35 మంది కార్యవర్గసభ్యులు. (క)

పొన్నలూరుగ్రామసమస్యలు

కనిగిరి, అక్టోబరు 16 : కందుకూరు-కనిగిరి రహదారి మార్గంలోగల పొన్నలూరు గ్రామంలో కనీస సౌకర్యాలు కరువైనందున, ప్రజలు పడుతున్నారని పొన్నలూరు మండల ఇందిరా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పాలడుగు అంజయ్య తెలియచేశారు ఈ గ్రామం దాదాపు 12 గ్రామాలకు కూడలి, ప్రయాణీకులు ఎక్కడగ్రామదుమండి నడిచి వచ్చి ఇక్కడ బస్ సౌకర్యం కూడుకొంటారు. అందువలన ఈ గ్రామం మీదుగా కనీసం అన్ని ఎక్స్‌ప్రెస్‌బస్సులు ఇక్కడ ఆగుపుచేయాలని, ఒంగోలు-కందుకూరు నైట్ హాల్ట్ బస్సును పొన్నలూరు వరకు పొడిగించి పొన్నలూరులో నైట్‌హాల్ట్ ఏర్పాటు చేయాలని శ్రీ అంజయ్య ఆర్.టి.సి డివిజనల్ మేనేజరు(ఒంగోలు)వారిని కోరుతున్నారు

మండల కేంద్రం మైనందున ఇక్కడ పోస్టాఫీసులో టెలిగ్రాం, టెలిఫోన్ సౌకర్యం కల్పించాలని. కనీసం 10 ఎకరాలు వుండేవిధంగా అనుమతి నిర్మించాలని శ్రీ అంజయ్య కోరుతున్నారు.

ఎదురుట్టం మండల పాలనలో ప్రకటించిన విధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు జూనియర్ కళాశాల ఇక్కడి ప్రాంతంలో ఏర్పాట్లు చేయాలని, మండల కార్యాలయానికి విద్యుత్, టెలిఫోన్ సౌకర్యం కల్పించాలని శ్రీ అంజయ్య కోరుతున్నారు. (వి)

చైనా క్షిపణి ప్రయోగం

బీజింగ్, అక్టోబరు 16 : సముద్రంలో క్షిపణి ప్రయోగం పూర్తిచేసినట్లు చైనా దీన్ని ప్రకటించింది ప్రయోగం పూర్తి కావడంతో నిషిద్ధ ప్రాంతంలో నౌకలు ఇక తిరగవచ్చునని చైనా వార్తాసంస్థ తెలియజేసింది.

ప్రయోగంగురించి వ్యాఖ్యానించడానికి రక్షణశాఖ తిరస్కరించింది

చైనా ఇంటర్ మీడియట్ బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం జరిపి వుంటుందని పాశ్చాత్య సైనికవర్గాలు భావిస్తున్నాయి

జె జియాంగ్ ప్రాంతానికి 800 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రయోగంజరిగింది. చైనా ఒక సబ్‌మెరైన్ నుండి క్షిపణిని ప్రయోగించినట్లు తెలుస్తోంది.

1982, 84 సంవత్సరాలలో కూడా రెండు క్షిపణులను చైనా పరీక్షించివేసింది. 1982 ప్రయోగం విఫలమైందని చైనా ప్రకటించింది. 84లో జరిగిన ప్రయోగాన్ని టెలివిజన్‌లో చూపించారు.

పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం ప్రాంతాలలో పర్యటిస్తూ పెద్దతిప్ప సముద్రం వద్దనున్నప్పుడు ఎండిపోయిన పేదరైతుల పైరును పరిశీలిస్తున్న విద్యాశాఖ మంత్రి శ్రీ ముద్దుకృష్ణమనాయుడు

గూడూరుప్రాంతంలోబూమిపట్టాలపంపిణీ

గూడూరు, అక్టోబరు 16 : రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి శ్రీ ఎన్ శ్రీనివాసులరెడ్డి నెల్లూరుజిల్లాలో మొన్న 86 98 ఎకరాల మేర విస్తీర్ణంగల భూమికి సంబంధించి 133 మంది లబ్ధిదారులకు భూమి పట్టాలను, 186మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు.

మనుబోలు, మిట్టపల్లికూడు, ఓదూడు ఇనమాల వెంకటరంగిపాలెం గ్రామాలలోని బలహీనవర్గాలకు ఇండ్లస్థలాల పట్టాలను తిక్కవరం, బుచినాం, నాలపాలెం, తోన్నుంబారి కండ్రిగ, కొత్తపాలెం గ్రామాల బలహీనవర్గాలకు భూమిపట్టాలను ఇచ్చారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన సభలు మనుబోలు, ఓలకూడు ఓదూడు ద్రద్దగుంట, చిత్తమూరు గ్రామాలలో జరిగాయి, ఇవి గూడూరు రెవిన్యూ డివిజను గ్రామాలు

ఆ కార్యక్రమాలలో మాటాడుతూ, రెవిన్యూమంత్రి ప్రభుత్వం బలహీనవర్గాల సంక్షేమానికి అంకితం అయివుందన్నారు. జిల్లా కలెక్టరు శ్రీ అన్నమ్మ హుస్సేన్. కలా ఎరిషెట్ చైర్మన్ డాక్టర్ పి. బాలచెన్నయ్య కూడా పాల్గొన్నారు

మంత్రి మిన్న రాయుడు పేట పంచాయితీ సమితిలో పి. జాన్సన్‌పాలెంలో రు 61 వేలతో నిర్మించిన ప్రాథమిక తరగతి ఎలిమెంటరీ పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం కూడా జరిపారు జి ఎ చైర్మన్ డాక్టర్ పి. బాలచెన్నయ్య అధ్యక్షత వహించారు

గృహ వసతి కాలనీలకు ప్రారంభోత్సవం

శ్రీ శ్రీనివాసులు రెడ్డి నాయుడు పేట పంచాయితీ సమితిలోని ద్రద్దగుంటవద్ద రు. 2 87 లక్షలతో నిర్మించిన అయిన 41 ఇందుపున్న పేద కులాల గృహవసతి కాలనికి, చిగుడుపాడులో రు. 2.28 లక్షలతో నిర్మించిన 38 ఇళ్ళుగల పెద్ద కులాల గృహ వసతి కాలనికి రు. 2 28 లక్షలతో నిర్మించిన 38 ఇండ్లుగల వెనుకబడిన తరగతుల గృహవసతి కాలనికి తిమ్మాజి కండ్రిగలో నూ, ఆదివారం 13 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

తిమ్మాజి కండ్రిగలో అయన మాట్లాడుతూ. బలహీనవర్గాలకు ప్రతిపేటా రాష్ట్రంలో లక్ష ఇండ్లు నిర్మించబడుతున్నవని చెప్పారు. త్వరలో పేదలకు ఇండ్లు ఏర్పాటుచేసే పని పూర్తి కాగలదని తెలిపారు. గూడూరు డివిజన్‌లోని ఓబిలి, బళ్ళకూడు చిత్తమూరు, పైదూరు పెద్దకురిమడి లలాలలో పలువురు అసెంబ్లీ సభ్యులు మంజూరు చేయబడినట్లు అయన తెలియచేశారు

గూడూరు సహకార అర్బన్ బ్యాంక్

గూడూరు సహకార అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బోర్డు ఎన్నికలలో అ

పారిపోయివచ్చిన వారిని విచారణకు తిరిగి అప్పగించే వీలు

లండన్, అక్టోబరు 16: బ్రిటన్‌లో ఉండి కార్యకలాపాలు సాగిస్తున్న సిక్కు ఉగ్రవాదులను భారత్‌లో విచారణ సాగించడానికి వీలుగా అదేశంలోనికి అప్పగించేందుకు చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడానికి అలా అప్పగించడానికి సంబంధించిన ఏర్పాటు కుదుర్చుకోవడానికి గల అవకాశాలను భారత్ బ్రిటన్‌లు పరిశీలిస్తున్నాయి.

ఉగ్రవాదం అణచివేయడానికి సంబంధించిన చర్యలపై ఉభయ దేశాల సూత్ర ప్రాయంగా అంగీకారానికి వచ్చాయి. శ్రీ రాజీవ్ గాంధీ, శ్రీమతి థాచర్ తర్వాత సంప్రదింపుగా ఈ మేరకు ఒక ఒప్పందంకు వచ్చారు. ఈ విషయంలో తీసుకోదగిన న్యాయపరమైన చర్యలను వారి నిపుణులు పరిశీలిస్తున్నారు.

దక్షిణాఫ్రికా సమస్యపై చర్చ

నాసో (దిబహామాస్), అక్టోబరు 16: బుధవారంనాడు ఇక్కడ జరిగే వారం రోజుల కామన్వెల్త్ అధినాయక సభలో 49 దేశాలకు చెందిన అధ్యక్షులు, ప్రధానమంత్రులు పాల్గొంటారు.

దక్షిణాఫ్రికాలో దాతిపదక్షిణ విధానాన్ని ఇంకా జాప్యం చేయకుండా అంతంచేయాలని ఈ సభ సందేశం పంపగలదని భావించబడుతున్నది.

దక్షిణాఫ్రికాలో ప్రతిపోరియ్యూపక్షుత్వం గనుపరిష్కరిస్తున్న హింసకర విధానాలను తొలగించేందుకు ఎన్నైనా కామన్వెల్త్ కలయికగా ఈ సభను పేర్కొనవచ్చునని సభ చేసిన సూచనకు బ్రిటిష్ ప్రధాని శ్రీ మార్గరెట్ థాచర్ అనమ్మతిలో అడ్డుపడగలరేమోనని కామన్వెల్త్ నాయకులు, ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీదత్ రాంఫాల్‌లు ఆందోళన చెందుతున్నారు.

దక్షిణాఫ్రికా జాతి విచక్షణా విధానం చివరలో కామన్వెల్త్ నాయకులు సదస్సుగా హామీనకు రాగలదనే ఆశాభావాన్ని శ్రీ రాంఫాల్ వ్యక్తపరిచారు

అధినాయక సభ తీసుకొనే అదనపు చర్యలగురించి న్యూజిలాండ్ కూడా ఉత్సాహంగా పరిశీలిస్తున్నదని కమిటీ గుర్తించింది. ఈ పరిణామాలు సమగ్ర కామన్వెల్త్ వికాసంలో ఎక్కువగా సహాయపడగలవని ఆ కమిటీ పేర్కొన్నది.

సభ ఖచ్చితంగా బ్రిటన్ ప్రతిపాదించిన అమోదం తెలుపవచ్చని కూడా ఈ కమిటీ గుర్తించింది

కాని దక్షిణాఫ్రికాలో పరిస్థితిపై అత్యవసరంగా చర్య తీసుకోవాలని కామన్వెల్త్ దేశాలన్నీ అనుకుంటున్నాయి.

"నమిబియాలో దక్షిణాఫ్రికా కొనసాగిస్తున్న చట్ట విరుద్ధమైన ఆక్రమణలను కూడా ఈ కమిటీ చర్చించింది. ఈ విషయమై తీవ్రంగా యోచించాలని ఈ కమిటీ కామన్వెల్త్ నాయకులకు విజ్ఞప్తి చేసింది

డా॥ చౌహాన్ నిర్బంధం

లండన్, అక్టోబరు 16: భారత్ హైకమిషన్ ప్రదర్శనకు నాయకత్వం వహించ ప్రయత్నించిన ఖలిస్తాన్ నాయకుడుగా చెప్పుకొంటున్న డా. జగజిత్ సింగ్ చౌహాన్ నిన్న అరెస్టు అయ్యాడు

కొద్దిమంది సద్దుగుదారులతో పోలీసు అజ్ఞలను డా॥ చౌహాన్ ధిక్కరించాడు. అంతేకాక ఉన్న ఇద్దరిని పోలీసులు వెనుకకు పంపారు.

శ్రీ రాజీవ్‌గాంధీ రెండవరోజు పర్యటన సందర్భంగా డా॥ చౌహాన్ మరి 400 మంది నిన్న హైడ్‌పార్క్‌వద్ద ప్రదర్శన జరిపారు.

శ్రీ గాంధీకి వ్యతిరేకంగా ప్రదర్శనకు సంబంధించి మరి అదుగురిని అరెస్టు చేశారు.

ఉగ్రవాదుల పోలీసుల మధ్య కాల్పులు

అగర్తలా, అక్టోబరు 16: ఉగ్రవాదులు ఇచ్చిన త్రిపుర బంద్ నిన్న అర్ధరాత్రి దాటిన తరువాత నుంచి ప్రారంభమైంది. ఈ బంద్ సందర్భంగా కిల్లా ఏరియాలో దార్జిలింగ్‌బారి వద్ద. ఉగ్రవాదుల ముఠాకు పోలీసులకు మధ్య కాల్పులు జరిగాయి.

అయితే పోలీసులకు సంబంధించి ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. ఉగ్రవాదులు ఎవరయినా మృతి చెందారా లేదా అన్నది తెలియదని పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ హెచ్. సి. జాకర్ చెప్పారు.

1949లో ఈ రోజున త్రిపురాసంస్థానం భారత్‌లో విలీనం అయింది అందుకు నిరసనగా ఈ బంద్‌కు ఉగ్రవాదులు పిలుపుయిచ్చారు

బంద్ పూర్తిగా విఫలమైందని గిరిజనులు చాలవరకు టి. ఎన్. టి. ఉగ్రవాదులతో చేతులు కలపలేదని చూచిస్తున్నదని శ్రీ జాకర్ అన్నాడు

సమస్యలపై భారత్ బ్రిటన్‌ల సదవగాహన

లండన్, అక్టోబరు 16: ఉభయ దేశాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అన్ని సమస్యలపైన చెప్పుకోతగిన తగినంత అవగాహనకు భారత్ బ్రిటన్‌లు వచ్చాయని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ విన్నిక్కడ పేర్కొన్నారు.

రెండు రోజుల పర్యటన ముగిసిన తర్వాత శ్రీ రాజీవ్‌గాంధీ విన్న పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. ద్వైపాక్షిక సమస్యలపైన అంతర్జాతీయ సమస్యలపైన తాను బ్రిటన్ ప్రధాని శ్రీమతి థాచర్‌తో చర్చించానని చెప్పాడు.

తొలి అంశాలపై తేడాలు ఉన్న ఒకరి అభిప్రాయాన్ని మరొకరు తెలుసుకోవడానికి యత్నించామన్నారు,

పెక్కు వాణిజ్య సమస్యలు మంత్రుల స్థాయిలో చర్చించారు. తగినంత అవగాహన చర్చల సందర్భంగా సాధ్యమైందని ప్రధాని చెప్పాడు.

పెట్టిలాండ్ హెలికాప్టరుల కొనుగోలు విషయం ప్రస్తావిస్తూ దానికికూడా చెప్పుకోతగినంతగా అభివృద్ధి చేయగలమని. అయితే కొన్ని సమస్యలు ఉన్నాయని ఆయన అన్నాడు.

వాటి పరిష్కారం డబ్బుకు సంబంధించిన సమస్యలపై ఏదో కొంత చేయగలుగుతామన్నాడు.

దక్షిణాఫ్రికాలో మైనారిటీ ప్రభుత్వం తగినంత వత్తిడి లేకపోవడం లేదని అనుకొన్నామన్నాడు. కామన్వెల్త్ అధినాయక సభలో ఈ అంశం విపరీతంగా చర్చించగలమన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచాడు.

లండన్‌లో కొన్నిచోట్ల యిటీవల జరిగిన కొట్లాటల విషయం చర్చించారా అని అడుగగా ఈ సమస్య వల్ల బ్రిటన్ ప్రధాని తానాసే చర్చ తీసుకుంటున్నారని శ్రీ రాజీవ్ అన్నాడు.

శ్రీలంక సమస్య విషయం మాట్లాడుతూ కొన్నుల విరమణకు సంబంధించి కొంత ప్రగతి సాధించడం జరిగిందన్నాడు. ఉభయవర్గాలకు సంతృప్తికరంగా ఉండే రీతిలో కాల్పుల విరమణను రూపొందించడమే ఇబ్బందికరమయినదిగా పేర్కొన్నాడు.

శ్రీలంక సమస్య విషయం మాట్లాడుతూ కాల్పుల విరమణకు సంబంధించి కొంత ప్రగతి సాధించడం జరిగిందన్నాడు. ఉభయవర్గాలకు సంతృప్తికరంగా ఉండే రీతిలో కాల్పుల విరమణను రూపొందించడమే ఇబ్బందికరమయినదిగా పేర్కొన్నాడు.

శ్రీలంక సమస్య విషయం కూడా సంబంధించిన సమస్య కాదని అది శ్రీలంకకు శ్రీలంకలోని కొందరు వివాసితులకు సంబంధించినదని శ్రీ రాజీవ్ వివరించాడు.

వాటు ఉభయులు దగ్గరకు వచ్చి మాట్లాడుకోవడానికి తాము ప్రయత్నించామని అందు కొంత ప్రగతి సాధించామని ప్రధాని అన్నాడు.

అఫ్ఘనిస్థాన్‌కు సంబంధించి ప్రశ్నించగా కొన్ని రాజ్యాలు రాజకీయ పరిష్కారాన్ని కోరుకుంటుండగా మిగిలిన వారు వద్దంటున్నారన్నారు.

అఫ్ఘనిస్థాన్ తన పైజరిని మార్చుకుంది. మొదట అది ముజాహిదీన్ వర్గాలు కావాలంది. ఇప్పుడు అది ప్రక్కకు తప్పుకున్నది.

పంజాబ్‌లో ప్రజల హక్కులకు భంగం వాటిల్లలేదని 61 కాలం నుంచికి సైగా ఓటరుల ఇటీవల ఎన్నికలలో పాల్గొన్నారన్నాడు.

ఉగ్రవాదులు,ఎన్నికలను బహిష్కరించమన్నారు ఉత్సాహంగా ముందుకువచ్చి ఓటు చేశారన్నాడు.

పంజాబ్ ప్రజలు ఉగ్రవాదాన్ని పంజాబ్‌నుంచి త్రోసివేస్తున్నారన్నాడు.

ప్రస్తుత పరిస్థితులలో భారత్ అణ్వస్త్రాన్ని తయారుచేస్తుందా అని ప్రశ్నించగా భారత్‌కు పొంచేరిన పరిస్థితులు ఉన్నాయి అంటే ఆయుధాన్ని ఎప్పుడూ రూపొందించలేదన్నాడు.

పాకిస్తాన్ అణుబాంబును సమకూర్చుకోవడంలో మేము మా భద్రత విషయంలో చూసుకోవాలి. మేము ఒక విధంగా ప్రమాదంలో పడ్డామన్నాడు.

పిక్కు ఉగ్రవాదులను విచారణకు భారత్‌కు తిరిగి పంపాలని భారత్ కోరుతున్నదని శ్రీ రాజీవ్‌గాంధీ చెప్పాడు.

ఉగ్రవాదులకు సంబంధించి భారత్ నుంచి వచ్చినవారిని అక్కడకు పంపడానికి సంబంధించిన వక్రబుద్ధితను బ్రిటన్ సంసిద్ధతను వ్యక్తపరచినదన్నాడు.

ఉగ్రవాదాన్ని రూపుమాపడానికి బ్రిటన్ ఎంతో చేయవచ్చు. రాజకీయంగా దానిని అణచివేయడం ఒకటి. ఉగ్రవాద స్థావరాలను రూపుమాపడం మరొకటి.

అయితే ఇది బ్రిటన్‌కు పరిమితంచేసినది. వారి అంతరంగిక వ్యవహారాలలో మేము జోక్యం చేసుకోము.

కాశ్మీర్ విషయమై అడుగగా కాశ్మీర్ వివాదం ఉన్నదా అని శ్రీ రాజీవ్ అడిగాడు.

అక్రమిత కాశ్మీర్ విషయమై ప్రశ్నించగా ఆ ప్రాంతాలకు విముక్తి కల్పించే యోచన భారత్‌కు లేదన్నాడు.

27 హెలికాప్టర్ల కొనుగోలు

లండన్, అక్టోబరు 16: 27 ఫ్రెంచి డాఫిన్ హెలికాప్టర్లను కొనుగోలు చేయాలని భారత్ నిర్ణయించినట్లు ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ నిన్న రాత్రి ఇక్కడ తెలియజేశారు.

వీటి విలువ రు. 40 కోట్ల నుంచి 50 కోట్ల వరకు వుంటుంది. దీనిలో కొంత భాగం ఫ్రెంచి ప్రభుత్వం భరిస్తుందని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఫ్రాన్సు నుండి డాఫిన్ హెలికాప్టర్ల కొనుగోలే కాకుండా అదనంగా భారతదేశం బ్రిటన్ నుంచి వెస్ట్‌లాండ్ హెలికాప్టర్లను కూడా కొనుగోలు చేస్తుందని శ్రీ గాంధీ పేర్కొన్నారు

ఇముడు, సహజవాయువుల సంస్థకు, దేశ వినియోగానికి, భారతదేశానికి 40 హెలికాప్టర్లు అవసరమైనట్నాయని ఆయన తెలిపారు.

ఆ 40 హెలికాప్టర్లలో భారతదేశం యిన్ని కొనుగోలు చేయాలంటే పరిశీలించవలసి వున్నదని భారత జర్నలిస్టుల సంఘ సభ్యులతో మాట్లాడుతూ ఆయన తెలియజేశారు

మరో 11 సీహారియర్స్ జంప్‌జెట్ల కొనుగోలు విషయమై బ్రిటన్‌తో సంప్రదింపులు కొనసాగుతున్నాయని, కొన్ని సమస్యలు ఉన్నా అవి అంత తీవ్రమైనవి కావని ఆయన వివరించాడు.

బ్రిటన్‌నుంచి మరో ఎయిర్ క్రాఫ్ట్ విమానం కొనుగోలు విషయమయి ప్రశ్నించగా అటువంటిదేమీ లేదని శ్రీ గాంధీ సమాధానమిచ్చారు.

చిన్న మొత్తాలలో హెచ్చు రుణాలు ఇవ్వాలి: గోపాలకృష్ణ

కాకినాడ, అక్టోబరు 16: ఒక పెద్ద పారిశ్రామికవేత్తకు ఇచ్చే హెచ్చు రుణానికి బదులు, చిన్నవారికి ఎక్కువ మందికి చిన్న రుణాలు ఇవ్వడం సమంచిత మని కాకినాడ ఎమ్. పి. శ్రీ టి. గోపాలకృష్ణ బ్యాంకులకు సూచించాడు.

ఇటీవల ఇక్కడ జరిగిన బ్యాంకర్ల క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణాలు తీసుకున్నవారు వకాలంలో తిరిగి వలసిన బాధ్యత కూడా కలదని అన్నాడు.

రాజమండ్రి ఎమ్. పి. శ్రీ వి. శ్రీహరిరావు మాట్లాడుతూ. సామాన్య ప్రజల అవసరాలు తీర్చడానికి బ్యాంకులు పాటుపడాలని కోరాడు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. వెంకటాద్రి అధ్యక్షత వహించాడు. తూర్పు గోదావరి జిల్లాలో 256 వాణిజ్య బ్యాంకులు. 41 సహకార బ్యాంకులు వున్నాయి. క్లబ్ కార్యదర్శి శ్రీ వి. పేమ్‌చంద్ వందన సమర్పణ చేశారు. (క)

కప్పుకూలి 50 మంది మృతి

ఢాకా, అక్టోబరు 16: ఢాకా విశ్వవిద్యాలయం హిందూ హాస్టల్ ఆడిటోరియం కప్పు కూలిన ప్రమాదంలో నిన్నరాత్రి యిక్కడ 50 మంది మృతి చెందారు. 200 మంది గాయపడడమో శిధిలాలలో చిక్కుపడడమో జరిగిందని ప్రత్యక్ష సాక్షి తెలియజేశారు.

సహాయ కార్యక్రమాలు సాగుతున్నందున ఎంత మంది మృతి చెందినది విశ్వవిద్యాలయం అధికారులు సరిగా చెప్పలేకపోతున్నారు. మరణించిన వారిలో ఎక్కువమంది విద్యార్థులు.

బాపట్ల అర్బన్ బ్యాంకు నూతన కార్యవర్గం

బాపట్ల అక్టోబరు 16: స్థానిక కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికలలో తీవ్రమైన పోటీని ఎదుర్కొని ఈ క్రింది వారు డైరెక్టర్లుగా ఎన్నికయినారు. శ్రీయుతులు పేర్ల శ్రీరామమూర్తి (అధ్యక్షులు). దేవకి వెంకటసుబ్బయ్య (ఉపాధ్యక్షులు). ఏలేశ్వరపు నరసింహారావు (ట్రెజరర్). బండి పాపారావు ప్రభాకరేశ్వరరావు, వెలగపూడి దక్షిణామూర్తి, వీరయల్లు కోటేశ్వరరావు. యార్లగడ్డ గోపాలకృష్ణారావు, గొర్ల బసవయ్య ఎన్నికయినారు.

మొత్తం 3070 వోట్లలో 1849 పోలు కాగా, 287 చెల్లకుండాపోయాయి. ఈసారి యెన్నికలు పెద్ద సంచలనాన్ని కలుగచేశాయి. యెక్కువ సంఖ్యలో మహిళా సభ్యులు కూడా పాల్గొనడం విశేషం యెన్నికల అధికారి. సహకార విస్తరణాధికారి శ్రీ చింతల దేవయ్య ప్రశాంతంగా యెన్నికలు నిర్వహించారు. (వి)

నరసాపురంలో మరో పురపాలక సంఘ సభ్యుని రాజినామా

నరసాపురం, అక్టోబరు 16: స్థానిక పురపాలక సంఘం మరొక సభ్యుడు శ్రీ కొమన సత్యనారాయణ రాజీనామా చేశాడు.

మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమ పనితనం, అవమర్యాద పరిపాలనే అయన రాజీనామాకు కారణమని పేర్కొన్నాడు.

లోగడ సభ్యుడు శ్రీకానుకొలను శ్రీరామమూర్తి రాజీనామా చేసి నట్టుగా పాఠకులకు విదితమే (క)

గుడిపూడిలో ఘర్షణ: సర్పంచ్‌కి గాయాలు

బాపట్ల, అక్టోబరు 16: ఇరవటికి పమీపంలోని గుడిపూడి గ్రామంలో ఇరు వర్గాల మధ్య గల పాత వైషమ్యాల కారణంగా గ్రామ సర్పంచి గరికపాటి వీరయ్య, అతని బావమరిది దొప్పలపూడి బైరాగి ఈయన రాత్యను అదే గ్రామానికి చెందిన చింతమనేని నాగేశ్వరరావు, మరి 18 మంది మారణాయుధాలతో కొట్టారని పోలీసువర్గాలు తెలిపాయి. గాయపడిన వారిని ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. బైరాగికి బలమైన దెబ్బలు తగలడం వలన అయనను గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వి.ఐ. శ్రీ టి. మోను స్వామి పర్యవేక్షణలో యస్ ఐ. శ్రీ కె. నాగేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (వి)

వెదుళ్లపల్లి మాజీ మునుసబ్‌పై దాడి

వెదుళ్లపల్లి గ్రామ మాజీ మున్సబ్ శ్రీ బి. సుబ్బారావును ఆ గ్రామ శివారు బ్రిడ్జిపైకి రమ్మని చెప్పి తన వల్లగి బాబు, గుర్రంకొండ రాజు అనువారు గొడ్డలితో నూ, ఇతర ఆయుధాలతో నూ కొట్టారని వాని కారణంగా సుబ్బారావు కుడికాలు విరిగిందని, ఎడమ మోకాలుపై బలమైన గాయాలు తగిలాయని పోలీసులు తెలిపారు. వలగి బాబు రెండు మూడు సార్లు చెందిన ఇద్దరు కాపాడేజుళ్ళను కొట్టి గాయపర్చినట్లు వారు తెలిపారు. ఇతడు పేరుబడ్డ అంతర్వాణి దొంగలని పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నట్లు తెలుస్తోంది. శ్రీ సుబ్బారావును చికిత్సకై గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు సుబ్బారావు ఈ దొంగల సమాచారాన్ని పోలీసువారికి తెలుపుతున్నాడనే అను మానంపై అతనిపై కొట్టినట్లు తెలుస్తోంది. (వి)

పోలీస్‌లకు లూనాలు

రాజోలు, అక్టోబరు 16: రాజోలు పోలీసుసర్కిల్ పరిధిలోని 64 మంది పోలీసులకు స్టేటుబ్యాంకువారి బుణసౌకర్యంతో, లూనాజీ ఆటోమొబైల్స్‌వారిద్వారా ప్రసన్నలక్ష్మి కాంప్లెక్స్ అవరణలో 64 లూనా మోపెడ్‌లు పంపిణీ చేశారు సభకు అమలాపురం డివిజనల్ పోలీసు ఆఫీసర్ శ్రీ వి. నారాయణరావు అధ్యక్షత వహించారు. శ్రీమతి అనసూయ నారాయణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్టేటుబ్యాంకు మేనేజరు శ్రీ పి. యస్. మాంగీరరావు, మున్సిపల్ మజిస్ట్రేటు శ్రీ వి. అప్పలనరసింహం, రాజమండ్రి పోలీస్ సర్కిల్ శ్రీ టి. యస్. ఆర్. ప్రసాద్ ప్రభృతులు పాల్గొన్నారు. రాజోలు సర్కిల్ శ్రీ కె. కొండలరావు స్వాగతం పలుకగా ఆటోమొబైల్స్ మేనేజరు శ్రీ కె. ప్రభాకర్ వందన సమర్పణ చేశారు. (క)

ప్రజలకోసం పరిశోధన: ఆరుద్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 16: "నా పాండిత్యం నా పరిశోధన నా కోసం కాదు, నా ప్రజల కోసం-నా దేశం కోసం. నాలో జీర్ణించుకుపోయిన మార్క్సిస్టు దృక్పథంతోనే ప్రజల వద్దకు సాహిత్యాన్ని తీసుకెళతాను" అని ప్రముఖ కవి, పరిశోధకుడు శ్రీ ఆరుద్ర చెప్పారు.

నిన్న సాయంకాలం వంశీ ఆర్ట్స్ సంస్థ ఆరుద్ర షష్టిపూర్తి వేడుకలను రవీంద్రభారతిలో నిర్వహించింది. రాష్ట్ర గవర్నర్ డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మ ఈ సందర్భంగా శ్రీ ఆరుద్ర దంపతులను సత్కరించారు తనకు జరిగిన సత్కారానికి శ్రీ ఆరుద్రసమాధిత రీతినమాదానముస్తామిగిలి పోయిన సమగ్రాంధ్ర సాహిత్యం సంపుటాలను త్వరలోనే పూర్తి చేస్తానని, తర్వాత తెలుగువారి సమగ్ర చరిత్రను వ్రాస్తానని వాగ్దానం చేశారు.

"గతంలో అంతర్జాతీయ తెలుగు సంస్థ ఒక పథకం ప్రకారం సమగ్రాంధ్ర సాహిత్యాన్ని పూర్తి చేయమని కోరినప్పుడు నేను పూర్తి చేయగలనని చెప్పాను. కానీ ఆ పథకం తిరోదకరిస్తుందని కనిపించగానే వాటిపై నాకు విశ్వాసం పుండకుండా స్నేహితుల సహాయంతో వాళ్ళు రామాయణ సహాయంతో మిగిలిపోయిన గ్రంథాలను వెలుగులోకి తెస్తానని" శ్రీ ఆరుద్ర అన్నాడు.

శాతవాహనుల కాలం నుంచి నేటివరకు జరిగిన చరిత్రని పర్యావలోకనం చేయటం నేనుఅవసరం ఎంతైనా వుంటుంది. కాలచక్ర భ్రమణంలో మార్పులకు జేరీజు వేయాల్సిన కవిగా బాధ్యత పరిశోధకుడిదేనని అయన చెప్పాడు.

"షష్టిపూర్తి ఆరుద్రకా, భాగవతుల శంకరశాస్త్రికా" అని పలువురు అనుమానాన్నివ్యక్తం చేస్తున్నారు.

అందరికీ నేను చెప్పవచ్చేదేమిటంటే ఆరుద్ర - భాగవతుల శంకరశాస్త్రి ఒకేపారి ఒకే తల్లి కడుపున పుట్టి పెరిగి పెద్దవారవుతూ వచ్చాడు. తనకు షష్టిపూర్తి ఇద్దరికీనూ అని మనవి చేస్తున్నా అన్నాడు ఆరుద్ర.

"ఏమీ కనిపించ నేను, నీవిమాలో సంపాదించిన డబ్బును నేను ఇప్పుడు కట్టేందుకు దాచుకోలేదు. పుస్తకాలను కొనేందుకు దాచాను. నేనెంత అనిపేదినో చదువరులు పుస్తకాల షాపు వాళ్ళకి తెలుసు" అని అయన చెబుతూ కొన్ని సంఘటనలను వివరించి పలికులను సవ్వించాడు.

"చదువు చెప్పని నా గురువు మల్లాది రామకృష్ణశాస్త్రి" అని అయన ఒక సందర్భంలో పేర్కొంటూ తెలుగులో ఇంత పరకు ఎవరూ ముట్టుకోని ప్రక్రియ రూపవాణి రూపకంలో తొలిసారిగా "శ్రీ కృష్ణదేవరాయ" వాచకాన్ని వ్రాసినట్లు తెలిపాడు.

వెలుగుదారిలో తెలుగు జర్నలిజం

సాహిత్య వ్యాసపోరాటంలో తెలుగు జర్నలిజం ఈనాడు వెలుగుదారిలో పయనిస్తోందని శ్రీ ఆరుద్ర ప్రకటించాడు.

తెలుగు దినపత్రికల జర్నలిస్టులు ఆంగ్ల పత్రికలపై ఆధారపడకుండా జనం వద్దకు వెళ్ళి జనం భాషలో వేదికలను అందించడం విప్లవాత్మకమైన మార్పు అని, గుహలయాలపై, కుడ్యాలయాలపై లేఖనాలను మొదలైన వారని తెలుగు జర్నలిస్టులే ఎప్పటికప్పుడు జనానికి తెలియజేస్తున్నారని అయన అన్నాడు.

తెలుగుసాహితీ పరిస్థితికి అవధాన ప్రక్రియ పరుగుదైనప్పుడు ఆరుద్ర అని గవర్నర్ శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ పేర్కొన్నాడు.

కవులను ప్రజలు పట్టించుకోవడం ముదావహమని గవర్నర్ పేర్కొంటూ ఆరుద్ర అంటే రసపూర్ణత అనే అర్థం అని ఇంద్రజాలాన్ని ప్రదర్శించాడు.

కారంచేడు బాధితులకు మద్దతు: మండలి

చీరాల అక్టోబరు 16: "కారంచేడు హరిజన బాధితులకు కాంగ్రెస్ వారి సానుభూతి ఎప్పుడూ ఉంటుంది. వారు పోరాటాన్ని కొనసాగించుకొంటూనే ఇతరులచ్చిన సహాయం అంగీకరించి నిర్మాణాత్మకంగా తమ కార్యక్రమాన్ని కొనసాగించాలని. రాజీవ్‌గాంధీ పార్టీ అధ్యక్షులు హోదాలో బాధితులకు లక్ష రూపాయల పరిహారాన్ని ప్రకటించడమే గాకుండా మరో 75 వేలు పార్టీ నిధులనుంచి వ్యాపారులు దీపావళి చెసేందుకు పార్టీ కార్యకర్తలు, 50 వేల రూపాయలు ఇచ్చే ఏర్పాటు చేయబడిందని చెబుతూ ఇవిగాక ఉదారంగా అవసర సందర్భాలు నుండి పరిశీలనకు పోగుచేసేందుకు సిద్ధంగా పార్టీ ఉన్నదిగా అని ఇప్పుడు జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పి.సి.సి. కార్యదర్శి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అన్నారు.

స్థానిక టౌన్‌హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి మునిసిపల్ వైస్ - చైర్మన్ శ్రీ అందె సరళీహారావు అధ్యక్షత వహించాడు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ సంగల జె. జేమన్ స్వాగతం చెప్పారు. శ్రీ మండలి తన ప్రసంగంలో కారంచేడు బాధితులు కొడుతున్న కోర్కెలకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుంది. పద్మారావు, రాజశేఖర్‌లను అరెస్ట్ చేయడం దారుణం. వారు దేశద్రోహులు కారన్నాడు కాంగ్రెస్ పార్టీ కర్మాణాలను గురించి శ్రీ మండలి తెలిపాడు.

ప్రస్తుతం గ్రామ స్థాయికి కూడా కార్యాలయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వాన్ని గురించి విమర్శిస్తూ కాంగ్రెస్‌కు అధికారం లేకపోయినప్పటికీ ఆ పార్టీ తిరిగి అధికారానికి రావడానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అవకాశం కల్పిస్తున్నదని అయన అన్నాడు.

అంతకుముందు జెడ్పిటిసి కౌన్సిల్ మాజీఉపాధ్యక్షులు శ్రీ ఎర్రపాటి మాట్లాడుతూ, తె. దే. పార్టీ ప్రభుత్వం నుంచి కోర్టులను మన ఉద్యోగులకు జీతాలిచ్చే విషయంపై దివాళా పిటిషన్ దాఖలు చేసిందంటూ ఆ విధంగా తె. దే. ప్రభుత్వము ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని ఢిల్లీ పదిలకాడులపాలు చేసిందని విమర్శించాడు.

గుంటూరు జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ శ్రీ రవీంద్ర యాదవ్, రేపల్లె మాజీ ఎం. ఎల్. ఎ., శ్రీ యడం దేవయ్య కూడా ప్రసంగించారు. శ్రీ యం దిన రోశయ్య వందన సమర్పణ చేశారు. (క)

చిత్తూరు జిల్లాలో కరువుస్థితి

తిరుపతి, అక్టోబరు 16: చిత్తూరు జిల్లాలో 37 మండలాలు ప్రస్తుతం నెలకొని ఉన్న కరువు తీవ్రతవల్ల నష్టమయిన పంటల కలుపు 50 కోట్లదాకా పుంటవి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు అన్నాడు.

శ్రీ నాయుడు కరువు తీవ్రతను పరిచేసి వేయుటకు జిల్లా అధికారులతోపాటు 35 మండలాలలో విస్తృతంగా పర్యటించారు సిమ్మజ మదనపల్లెలో జరిగిన జిల్లా ప్రజాశాఖాధ్యక్ష మీటింగులో పాల్గొన్నారు.

రెండురోజుల జిల్లా పర్యటనను ముగించుకొని వెళ్ళేముందు తిరుపతిలో విలేకరులతో మాటాడుతూ జిల్లా ప్రజాశాఖాధ్యక్ష సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు సమర్పించిన వివరాల ఆధారంగా ఇంతకు క్రితం ప్రకటించిన 17 మండలాలతో పాటు మరో 20 మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించి అవసమయిన సహాయ మందిచ్చిందిగా ప్రభుత్వానికి నివేదించాడని మంత్రి వివరించారు.

1985-86 సం॥ జిల్లాలో కరువు నివారణ పథకాలకు కేటాయించిన రు. 172 లక్షలలో 153 లక్షలు ఇదివరకే ఖర్చు చేశాం. ఇటీవల ప్రభుత్వం కేటాయించిన 31 లక్షలలో గ్రామీణ మంచినీటి పథకానికి 24 లక్షలు. పట్టణప్రాంత మంచినీటి పథకానికి 6 లక్షలు లక్షరూపాయలు పనుగాన నిర్వహణకు వెచ్చించినట్లు వారు తెలిపారు.

కరువుపీడిత ప్రాంతాలలో వికాలువల్ల రైతుల విద్యుచ్ఛక్తి సరఫరాను ఆపవద్దని సంబంధిత అధికారులకు సూచించామని మంత్రి తెలిపారు.

కడలిలో సేవాపథకం

రాజోలు, అక్టోబరు 16: స్థానిక ప్రభుత్వకళాశాల జాతీయసేవా పథకం వాలంటీర్లు 50 మంది కరలి గ్రామంలో ఈనెల 4వ పదిరోజులు కొనసాగించే ప్రత్యేకశిబిరాన్ని ప్రారంభించారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. కృష్ణకుమార్ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు వి. డి. ఓ. శ్రీ యమ్ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ వింజమూరి వరకుమార్ పథకం ప్రారంభించారు. కార్యక్రమ నిర్వహణాధికారి డాక్టర్ శివలింగప్రకాశరావు కార్యక్రమాన్ని వివరించారు. వి.పి.పి. శ్రీ యమ్ శేషగిరిరావు యన్. వి. వి. అపీసర్ శ్రీ టి. వి రాధాకృష్ణ. పయోజన విద్యా నిర్వాణాధికారి శ్రీ టి. నాగేశ్వరరావు జాతీయసేవాపథకం అధికారి శ్రీ పై. కృష్ణమూర్తి ప్రసంగించారు. వింజమూరి మల్లికార్జునరావు ప్రార్థన, కరమేష్ స్వాగతము, వి హెచ్. రాయి వారా వందన సమర్పణ చేశారు. (క)



బరంపురం యూనివర్సిటీ క్లబ్బు అధ్యక్షురాలు శ్రీమతి యిమ్మిడిశెట్టి పద్మావతి రోటరీ డిస్ట్రిక్టు గవర్నరు డా॥ ఎ.ఎన్. సరంగినుండి చార్టరు స్వీకరిస్తున్నదృశ్యం.

కలువపూలు
నవనవనితా పక్షపత్రిక
అక్టోబరు 16-31 సంచిక
దసరా సంచిక వెలువడింది!
ముఖచిత్రం:
బెజవాడ కనకదుర్గ;
సుమలత
కథలు:
సంసార సుప్రభాతం
ప్రయాణంలో ప్రమాదం
దారి
సీరియల్‌లు:
స్వర్గం చేజారిందా?
ఈ జీవితాలకు ముగింపు ఏమిటి?
★ నుదిటిపై నాలెం (బొట్టుకి బదులు)
★ దుర్గామాత అవతారమా సరస్వతీదేవి
దసరాపండుగ ప్రత్యేక వ్యాసం
★ అమెరికాలో మనడాక్టర్ల అవసరం (యింటర్‌వ్యూ)
★ అరబ్‌దేశాలో పెళ్ళిళ్లకు ఋణాలు
వివాహ సమస్య: వింతలు విశేషాలు.
★ గ్రేడాలయితే చంపాలా?(మహిళావికాసాన్ని సవాలుచేస్తున్న ప్రశ్న)
★ ప్రేమికులారా చావండి!(ఎందుకు? ఎక్కడ?)
ఇంకా రసానుభూతి, ఫిలింతార ఛాయ, బొమ్మలకథ, పాకశాస్త్రం, చేతిపనులు, రాశిఫలం, మొదలయిన ఎన్నో ఆకర

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1968 - 1972.

గంటల పంచాంగం

శ్రీ క్రోధనామ సం. భాద్రపద శు. తిథి : గురువారం

1985వ సం, అక్టోబరు 17 : గురువారం శు. తిథి రా: 8-24. అనూరాధ : 5-22 వర్జ్యం : రా. 10-31 మొదలు 11-59 వరకు.

1985వ సం, అక్టోబరు 18 : శుక్రవారం శు. పంచమి : సా. 5.46. జ్యేష్ఠ : నక్షత్రం, వర్జ్యం : రా. 10.56 మొదలు 12-26 వరకు.

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి పేయుటనికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మ హా భా ర త ము]

శ్రీ క్రోధనామ సం. భాద్రపద శు. తిథి : గురువారం

దేవస్థలి నిర్ణయాలు

జనతాపార్టీ సాంవత్సరిక సమావేశం ఉత్తరప్రదేశ్‌లోని దేవస్థలిలో ఇటీవలే జరిగింది. భారతదేశంలో తీవ్రంగా ఉంటున్న ఆర్థిక సమస్యలపట్ల అందులోనూ నిరుద్యోగ సమస్యపట్ల తమ పార్టీ జాతీయస్థాయి ఉద్యమం లేవదియ్యాలని జనతా నాయకులు నిర్ణయించారు. దేవస్థలి సమావేశం తీర్మానంలో ఎనిమిది అంశాలు ముఖ్యమయినవిగా పేర్కొనబడ్డాయి. వీటిలో నిరుద్యోగ సమస్య పరిష్కారం, గ్రామ ప్రాంతాల అభివృద్ధికోసం ఎక్కువ కేటాయింపు, మండల్ సంఘం సిఫారసుల అమలు, వ్యావసాయోత్పత్తులకు గిట్టుబాటుధరలు ఉన్నాయి. జనతాఉద్యమం చివరికినహాయ నిరాకరణ ఉద్యమంగా రూపొందాలని శ్రీ జార్జి ఫెర్నాండెస్, తదితరులు అన్నారు. ఉద్యమాన్ని తగిన సమయంలో మార్చే అధికారం పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌కి ఇవ్వటానికి జనతా జాతీయ మండలి తీర్మానించింది. అణ్వస్త్రాల తయారీ విషయంలో పార్టీ నాయకుల మధ్య కొంత అభిప్రాయభేదం కలిగినట్లు తోస్తుంది. అధికార యుతంగా మొదటతయారయిన తీర్మానంలో అణ్వస్త్రాలతో బాటు తక్కిన పెద్ద అస్త్రాల ఉత్పత్తి మాత్రం చాలదన్న అభిప్రాయం వ్యక్తం అయింది. శ్రీయుతులు గోరే, వర్మ, కృష్ణకాంత్‌లు తీర్మానాన్ని కొంచెం మార్పించి సార్వభౌమాధికార రాజ్యాలలో ఒకటయిన భారతదేశానికి అవసరమయితే అణ్వస్త్రాలని తయారుచేసే హక్కు ఉందని అనిపించారు.

జనతాపార్టీ నిజానికి కాంగ్రెసు చీలిక పార్టీలలో ఒకటి. కీ:శే. పండిత మోతీలాల్ నెహ్రూ కాలంలోనే కాంగ్రెసు చీలిందన వచ్చు. ఆయన కుమారుడు పండిత జవహర్‌లాల్‌నెహ్రూ కాలంలో కొందరు ప్రముఖ కాంగ్రెసు నాయకులు ఆయనకి దూరంఅయ్యారు. కొత్త రాజకీయపక్షాలని స్థాపించుకున్నారు కూడా. కాని, కాంగ్రెసు పార్టీలో అతి ముఖ్యమయిన చీలిక వచ్చినది శ్రీమతి ఇందిరాగాంధీ కాలంలోనే. 1969 ఆధునిక భారతదేశం చరిత్రలోనే ఒక ముఖ్యమయిన సంవత్సరం అనే వారుకూడా ఉన్నారు. శ్రీమతి ఇందిరాగాంధీ అప్పటిలో కొన్ని వర్గాలకి చెందినవారి సహాయంతో తమ తోటి కాంగ్రెసు నాయకులకి వ్యతిరేకంగా మంచి ప్రచారం చెయ్యగలిగారు. ఆమె వర్గానికి తోడ్పడినవారిలో నేటి జనతా అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ ఒకరు. "యువ తురుష్కులు"లో ఒకరుగా వర్ణింపబడిన ఈయన క్రమంగా శ్రీమతి ఇందిరాగాంధీకి దూరంఅయ్యారు. (టర్కీ దేశంలో కొంతకాలం కింద ఒక సుల్తాను చెడు పరిపాలనని ఎదిరించిన యువతురుష్కులు ముందు చాలామంది ప్రశంసలనే అందుకున్నప్పటికీ అధికారంలోకి వచ్చిన తరువాత క్రూరంగా ప్రవర్తించి తమ మంచి పేరు పోగొట్టుకున్నారు.) శ్రీ చంద్రశేఖర్ కూడా ఉత్తరప్రదేశ్‌కి చెందినవారే. ఆయన మొత్తంమీద నిష్కళంకమయిన చరిత్ర కలవారుగానే పేరుపొందారు. ప్రధానమంత్రికూడా కావచ్చునని కొందరు అన్నారు కాని తమ పార్టీ తోబాటు శ్రీ చంద్రశేఖర్ పయితం వెనక్కి తగ్గుతున్నట్లే అంగీకరించాలి. ఇది ఒక శోచనీయమయిన పరిణామం.

భారతదేశంలోని వైవిధ్యానికి ప్రతినిధిగా నిలువగలిగిన రాజకీయ పక్షం ఒక్క కాంగ్రెసు మాత్రమే. తక్కినవి ఎన్నో ఒక మతానికీ, ఒక ప్రాంతానికీ, ఒక భాషకీ ప్రాధాన్యం ఇస్తున్నాయి. కాంగ్రెసు(ఆర్), కాంగ్రెసు(ఐ) కేవలం శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంమీద ఆధారపడిన రాజకీయ పక్షాలు. (కాంగ్రెసు(ఐ) ఇప్పుడు శ్రీ రాజీవ్‌గాంధీ పార్టీ అనవచ్చు.) 1977లో జనతా కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు కాంగ్రెసు(ఐ)కి బదులు ఇంకొక కాంగ్రెసు రకం రాజకీయ పక్షం అభివృద్ధి చెందగలదని ఆశించినవారికి 1979లో జరిగినదంతా పెద్ద ఆశాభంగాన్నే కలిగించింది. శ్రీ చంద్రశేఖర్ ఆయన తోటివారూ ఎన్ని మాటలయినా చెప్పవచ్చు కాని జనతాపార్టీ కాంగ్రెసు(ఐ) పార్టీకి ప్రత్యామ్నాయపు రాజకీయ పక్షంగా పేరుపొందగలదని నమ్మేవారు ఎక్కువ మంది ఉండరు శ్రీ రామకృష్ణ హెగ్డె విజయం ఎంత సంతోషం కలిగించే విషయం అయినాసరే జనతాపార్టీ కర్ణాటకనుంచి భారతదేశం అంతా విస్తరించగలదని అనిపించదు. మతం, ప్రాంతం, భాష వీటిమీద ఆధారపడే రాజకీయపక్షాలతో పొత్తు కుదుర్చుకుని జనతాపార్టీ అవకాశవాదపు విధానాలని అనుసరిస్తోందన్న ఆరోపణలకి గురి అయింది. రాజకీయాలలో సర్దుబాటులు తప్పవని అనుకుంటే సర్దుబాటులు చేసుకునే స్వాతంత్ర్యం అన్ని రాజకీయ పక్షాలకీ ఉంటుందని గుర్తించాలి.

హేతు వైఖరి అంటే ఏమిటి?

హేతువాద వైఖరి- నెల రు 10: నాస్తికులు న్నారు జాగ్రత్త. నెల-రు 6 ఈ రెండూ శ్రీ రావి పూడి వెంకటాద్రి రచనలు ప్రచురణ: కవిరాజాశ్రమం, వాగంల్లి, ప్రకాశం జిల్లా.

"హేతుత్వానికి మూలాన్ని మనం మనిషిలో చూచినపుడు" "మానవుడు వస్తువు హేతువాది అయినపుడు" మానవుడు సహజంగా హేతువాది అయినపుడు మనిషిలో అ హేతుకత ద్యోతకం కావడం ఎలా జరుగుతున్నది? ప్రకృతికనుగుణంగా మనస్పందన వుంటుంది(?) అయినప్పుడు హేతువాద వైఖరి గురించిన ప్రత్యేక వివరణ విశ్లేషణ ఎందుకవసరమవుతున్నాయి? ప్రకృతిలో భాగమయిన మనిషికి ప్రకృతి రహస్యాలు పూర్తిగా ఎందుకని అవగాహన కావడంలేదు? హేతువాదం అనేది ఒక ఆలోచనా విధానమని ఒక చెంప అంటూ మరొక చెంప హేతువాద వైఖరి అని ప్రయోగించడం సబబా? "హేతు వైఖరి" అని ప్రయోగించితే సరిపోదా? కేవలం తర్కం హేతువాదమవుతుందా? తనలో వుండే హేతుబద్ధ వైఖరిని వివేచన చేయగల శక్తిగా మానవుడు ఎందుకని క్రియారూపంలో పెట్టలేక పోతున్నాడు. ఇటువంటి కొన్ని చిన్న అంశాలు తప్పితే మొదటి పుస్తకంలో శ్రీ వెంకటాద్రి తన అభిప్రాయంలో హేతువైఖరిఅంటే ఏమిటో లేత తెల్లంగా వివరించాడు. ఈ పుస్తకంలోని ప్రవేశిక భాగం బహుదా ప్రశంసనీయం. అది మానవుడికి హేతువైఖరిలేదని అనలేము గదా? అదే విధంగా ఈశ్వరవాదుల సమస్యను కూడా సమన్వయదృష్టితో పరిశీలించితే వారిలోకూడా హేతుదృష్టి వ్యక్తంకాదా? అక్రాశ్రయ వైఖరినవలంబించడానికి కారణ మేమిటో శ్రీ వెంకటాద్రి పలు సందర్భాలలో విశ్లేషించాడు. ఆ విశ్లేషణ ప్రాతిపదికగానే "నాస్తికవాదం" పుస్తకంలోని వ్యాసాలను వ్రాశారాయన. పునరుద్ధరణ-పునర్వికాసం అనే మాటలు రెండూ సరయినవి కావు ఇంగ్లీషులోని రినెశాన్స్ అనే మాటకు "పునరుద్ధీపనం" అని కొందరు అనువాదం చేస్తున్నారు. అందరిదీ ఒక దోవ-హేతు వాదులదొక దోవగా వుండడం ఎంతవరకూ కార్యాచరణ సబబం దృష్ట్యా సమంజసం, మతాలు ఒక దశలో సమాజానికి మేలుచేయలేదనగలమా? నాస్తికత్వం, భౌతికవాదం శాస్త్రీయ సత్యాలయినప్పుడు వాటిని గురించి విశేష ప్రచారం అవసరమా? యీవాదు జరుగుతున్న మతప్రచారం హేతువాదుల దృష్టిలో తప్పయితే హేతువాదుల ప్రచారం మతావలంబకుల దృష్టిలో ప్రమాదకరం. క్రమ పరిణామంలో ఇదొక దశ అనడద అహేతుకమవుతుందా? హేతుదృష్టి సంకుచితమయినది కాదు. నాస్తికత్వం కూడా విశాలమయినది- విస్తృతమయినది. "హేతువాద వైఖరి" అనే పుస్తకంలో 41వ పుటమంచి 84వ పుటవరకూ పొందుపరచిన అంశాలలో అడుగుజాడలకు పేచీ వుండనక్కర లేదు. "మనిషిలో సహజంగా వున్న హేతుత్వాన్ని" ఎలా మేల్కొల్పాలి?

హేతువంటే ఏమిటో కిజ్జుమన్న ఈ రచయిత, మరికొంత వివరించితే యీ పుస్తకం సమగ్రంగా వుండేది.

హేతువాద దృష్టితో వ్రాసిన "నాస్తికులున్నారు జాగ్రత్త" పుస్తకంలోని అంశాలు పెక్కుమందికి పరిచయమైనవే. శ్రీవెంకటాద్రి స్పష్టంగా మంచితెలుగులో తర్క పరిభాషలో వ్రాయగలడు. ఉదాహరణకు 14వపుటలో ఎదుటివారిదృష్టిలో ఈ ప్రశ్నల వెనుక రాజకీయ యోచన వున్నది. కాని, ఆ ప్రశ్నలలో నాకు అలాంటిదేమీ గోచరించడం లేదు ఎందుకంటే వాడు రాజకీయమనుకునేది అసలు రాజకీయమే కాదు.....

"మనం తెలుసుకునే ప్రతి విషయానికి ప్రయోజనం వుండాలనుకోవడమే విపరీతమయిన అలోచన" అందరూ అంగీకరించే అంశాలేకదా యివి.

"మరొక చెంపఅడేవుటలో విజ్ఞానికి సత్యాన్వేషణలో లభించిన ప్రశ్నాన్వేషణకి ప్రయోజనం ఉంటుంది" అంటున్నాడు ఎండిరుడు. 16వ పుటలో "స్వప్రయోజన నిర్వాసన అత్మహత్యే" అన్నాడు ఈ రచయిత. మానవుడి ప్రతి ఎరిగోదన అన్వేషణ అంతా స్వప్రయోజనం కోసం జరిగలేదనుకోవాలా? మాటలను ఉపయోగించేప్పుడు యీ కిజ్జుడు మరింత జాగ్రత్త వహించడమవసరం కాదా? 21వ పుటలో "అది అన్ని వాటకాలలోనూ, అన్ని దేశాలలోనూ, అన్ని దశలలోనూ, అన్ని వర్గాల్లోనూ వున్న మనిషికి సంబంధించిన సత్యసరమయిన శాస్త్రీయ సిద్ధాంతం" ఈవాక్యాన్ని వివరించడం అవసరంకాదా? నాస్తికుడు కావడం ఎంత సహజమో కాకపోవడం కూడా అంత సహజమే గదా?

"సహజాతాల సంపుటి అయిన మానవుడు పరిసరాల ప్రభావం వలన భౌతికంగా పెక్కుమార్పులకు లోనైనా కొన్ని ప్రాయికలక్షణాలు భౌతికంగా అదేరూపములోవున్నాయి. అందువల్ల శరీర శాస్త్రాలు అభివృద్ధి చెందితే తప్ప ప్రకృతికి అతీతమయిన శక్తియేదో కలదన్న భావం అంతరంగంలో సడలి పోదు. శాస్త్ర విజ్ఞానం పాదించిన అభివృద్ధిదైనందిన జీవితంలో వచ్చే చిక్కుల పరిష్కారానికి వస్తే తప్ప మానవుడు ఈశ్వర వాది కాకూడదు" అన్నాడొక శాస్త్రవేత్త. పొట్ట నిండిన తర్వాతజీవిత సమస్యలు బాధ బోయిన తర్వాత ఈశ్వరవాది కావడం సులభమేమో?

ఈ రచయిత ఇంతా బయటా ఒకే విధంగా ప్రవర్తించగలిగితే హర్షణీయమే...నిజమే శాస్త్రీయ నాస్తికత్వం యీనాడు కనుమరుగై పోతున్నది. దానికి బాధ్యతనైన్నది శాస్త్రజ్ఞులదీను. ఏ మతమూ ఏవారూ మనుషుల్ని మనుషులుగా పరిగణించలేదనడం సబబు కాదు. విచక్షణలో నీతి, దానికి మూలం కలవని ఎవరూ వాదించడం లేదు. ప్రమాదాన్ని కొనివచ్చేది మతమే కాదు, నిజమైన హిందూమతంవల్ల ప్రమాదం అసలు రాదు, నాస్తికానికి సాధారణంగా హిందూమతం అని మనం పిలుస్తున్న హిందూమతమంటూ ఈ దేశంలో లేనేలేదు వైదికమతం వున్నది.

అదొక్క హిందువుల సొత్తు మాత్రమే కాదు. ఈ విధంగా వ్రాయాలంటే ఈ పుస్తకానికి సమాధానంగా కాకపోయినా పీలయినంత ఎక్కువమంది ఆమోదించేట్లు ఉండాలి. ఇంతకూ పని కట్టుకుని ఏకాంతంగా వ్రాసిన పుస్తకం కాదుగదా ఇది? కొన్ని వ్యాసాల సంకలనం వ్యాసాలు విడివిడిగా చదివితే బాగుంటాయి, కాని కాత్యికాంశాలు దర్శనీయాంశాలే? కాదనగలమా? హేతువాదం ఏల ముడికానవ్వదు, ఒక వస్తువుకూ, మరొక వస్తువుకూ ఒక భావానికి మరొక భావానికీ మధ్య ఉండే సంబంధాన్ని తెలియజేసేది హేతువాదమనువ్వుడు- ఈ జ్ఞానాన్వేషణా ఇలా జరుగుతూండాల్సిందే కదా?

-వి.ఎస్. అవధాని

అంతా వాడిదయ!

వ్యూహ కుటుంబ నివాస సముదాయం లో (అపార్ట్‌మెంట్స్) గణపతి పేరు తెలియని వాడుండడు. "బహుకుటుంబ నివాస సముదాయాల"లో ప్రక్క వాటా వారిని నోరారా పలకరించేవాడు చాలా తక్కువ మంది గణపతికి ఇలాంటి పట్టింపులు లేవు ఉదయమేలేస్తాడు. దారిలో పాలప్యాకెట్లు తీసుకొంటాడు, అలా అలా వాకింగ్ చేసి తిరిగి వస్తూ ఒకటి, రెండు వాటాల ముందు ఆగి తలుపుతట్టి మరీ పిలిచి క్షేమ సమాచారాలు అడుగుతాడు. గణపతికి ఓ ఉత్తర వదం అలవాటుంది. ఎదుటి వాడు ఏమి చెప్పినా, తాను ఏమి చెప్పినా "అంతా వాడి దయ" అన్న మాటతో సంభాషణ ముగుస్తుంది.

"గణపతీ! నీ పెళ్ళెప్పుడయ్యా?" అంటే "అంతా వాడిదయ సార్" అంటాడు."వాడిదయ వల్లగా గణపతికి అనుకూలవతి అయిన భార్య దొరికింది. ఒక రోజు గణపతి చాలా ఉత్సాహంగా కనిపించాడు. ఏమిటి గణపతీ సంగతీ అంటే మీ ఇంట్లో జనాభా సంఖ్య పెరగబోతోంది సార్ అని చెప్పాడు అనందంగా! అప్పటినుంచి గణపతి కనిపించిన వారినల్లా కడుపులోవున్న సమయంలో అడవాడు ఏయే జాగ్రత్తలు తీసుకోవాలో అడుగుతూ వుండేవాడు. అందరూ చెప్పింది జాగ్రత్తగా వినేవాడు. గణపతి ఆ సలహాలను ఆచరణలో ఎంతవరకు పెడుతున్నాడన్న సంగతి నాకు సందేహమే. భార్యకు నెలలు దగ్గర పడుతున్న కొద్దీ గణపతి పడుతున్న సంతోషం చూసి తీరవలసిందే. మొదటి కాపురపు కావడంతో గణపతి భార్యను ఆమె తల్లిదండ్రులు తీసుకొని వెళ్ళారు.

గణపతికి మగ బిడ్డ కావాలని వుంది. పైకి అంటే ఎవరయినా ఏమయినా అంటారేమోనని ఏ బిడ్డ అయితే మంచిది అడపిల్లయితే తక్కువగా ఇంటి ఎసి, వంట నిచూసుకుంటుంది. బాళ్ళ మ్మకు తోడుగా వుంటుంది. ఈ "మగ పెదవలు" వున్నాడు చూడండి ఒక్క పనికీ పాయంరాడు" అని అంటుంటేరాడు. మిగిలిన కుటుంబాల అమ్మలక్కలు గణపతిని రోజూ అడుగుతూ వుండేవాడు "అమ్మాయా? అమ్మాయా" అని "ఇంకా లేదండి రెండు రోజుల్లో తెలిసిపోతుంది" అని సమాధానమిచ్చేవాడు. ఈలోగా ఎవరో ఏపారమ్ చేసిన జ్యోతిష శాస్త్రవేత్తను సంప్రతించాడు. జాతకం రాయించాలి కదా మరి!

సంధ్యా కాలం తదవసరాలించాడు. అందమయిన పేరు కోసం రైల్వే లైబ్రరీలోని పుస్తకాలన్నీటిని తిరగవేయసాగాడు. బిడ్డకు రెండేళ్ళ వచ్చే వరకు ఏయే ఆట బొమ్మలు కావాలో, దుస్తులు కావాలో అన్ని తెప్పించి యింట్లో నింపివేశాడు ఒక రోజున తంతి వొచ్చింది. అందులో ఏమయిందో ఎవరికీ తెలియదు...కాని గణపతి ఆ క్షణం నుంచి కనిపించడం మానివేశాడు ఇదుగు పొదుగు వారికి ఆందోళన వేసింది.

పాపం బిడ్డపుట్టి పోయిందేమో! లేదా అంతకన్నా "ఘోరం" ఏమయినా జరిగిందేమో అని అందరూ తర్కించుకోసాగారు. గణపతి మెట్లమీద కనిపించినప్పుడు ఎవరయిన అడిగితే వడి వడిగా తన వాటాలోకి వెళ్ళి తలుపు వేసుకునేవాడు.

ఒక రోజున అందరూ విలేదీని అడిగేసరికి దిక్కుమొఖంతో వున్న గణపతి తంతి తెచ్చి యిచ్చాడు "అడపిల్ల పుట్టిందండి!" అని అగాడు. అడపిల్ల పుడితే అలా దిగాలుదాన్నావేమిటని అడిగితే "అడపిల్ల పుట్టగానే సరిపోయిందా! ఒంటి చేత్తో అది ఎలా బ్రతుకుతుంది" అని కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు. తంతి చూశాడు. అందులో "బేబీగరల్ (అడపిల్ల)... సాటర్‌డే (శనివారం)... వన్ అర్మ (ఒక చేయి) అని వుంది. అందరికీ ఎంతో జాలివేసింది. నాకు కించిత్ అనుమానం వేసింది. బయటకు వెళ్ళి తదుగు సమాధానం వచ్చే తంతి యిచ్చాము గణపతి మామగారికి గణపతికి ఎంపిన తంతి వివరాలు తెలియజేయమన కోరుతూ...

తిరుగు తంతి వచ్చింది అందులో యిలా వుంది - బ్యూటిఫుల్ బేబీగరల్ బోర్న్ ఆన్ సాటర్‌డే (శనివారం నాడు మద్దు లొలికే అడపిల్ల పుట్టింది) ... ఎటి వన్ ఎ ఎమ్. (తెల్లవారుదూమున ఒంటి గంటకు) తంతి శాఖ వారి పుణ్యమా అని "ఎ. ఎమ్." అక్షరాల మధ్య "ఆర్" అక్షరం జారడం ఇంత చేటు తెచ్చింది ... ఇది తెలిసిన గణపతి తన్నందంగా అన్నాడు "అంతా వాడి దయ సార్."

- ఆర్వి

వ్యాఖ్యలు

లేఖలు

అయ్యా. "క్రికెట్‌లో రాజకీయాలు" అనే శీర్షికతో 9-10-85న మన ఆంధ్ర పత్రిక "లేఖలు" కాలంలో పెమ్మరాజు శ్రీనివాస్ అత్తిలి నుండి వ్రాసిన లేఖ చదివాను.

ఆటలలో గెలిచిన వారిని సమర్థులుగా ఓడిరోయిన వారిని అసమర్థులుగా వర్ణించడం సరైన పద్ధతి కాదు. గెలుపు ఓటమి రెండూ ఆటలలో తప్పని సరియైనవి. క్రికెట్ రంగంలో జగజ్జేత అనిపించుకొన్న "వెస్ట్‌ఇండీస్"ను భారత జట్టు మట్టికరిపింది "ప్రూడెన్షియల్ కప్" ఆ తర్వాత బెస్సన్‌అండ్ హెడ్జెస్‌కప్ సాధించింది. అందువల్ల "వెస్ట్‌ఇండీస్"ను అసమర్థులుగా వర్ణించగలమా?

మన క్రికెట్ జట్టు ఎంపికలో రాజకీయాల ప్రభావం ఎంతైనా ఉన్నదనేది జగద్విదితమే. మన జట్టు ముందు ముందు ప్రతిష్ఠ నిలబెట్టుకోవాలంటే, కపిల్‌దేవ్ గవాస్కర్‌లను జట్టు నుండి పూర్తిగా తొలగించాలని అనడం సబబు కాదు వీరిని తొలగించి మరొకరిని చేర్చుకొంటే వారి సమర్థతా మాత్రం విభేదాలుపొదుపూవనవనిమన్న కమిటీకి, ప్రపంచ క్రికెట్ చరిత్రలోనె ఒక ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా గవాస్కర్. ఉత్తమ బౌలర్లలో ఒకరుగా క్లయివ్‌లైడ్ తర్వాత ఉత్తమ ఆల్‌రౌండర్‌గా ఎన్నిక అయినకపిల్ దేవ్‌లు భారత జట్టుకు ఎంతైనా అవసరం. భారీద్దరూ లేని జట్టును ఊహించడం కష్టం, వారిద్దరి మధ్య ఉన్న విభేదాలు తొలగించడానికి ప్రయత్నించాలి తప్ప వారిని జట్టునుండి తొలగిస్తే క్రికెట్ పరిణామాలు ఎదురౌతాయి మన జట్టు పరిస్థితి బలహీనపడుతుంది. ఆ పని మనకున్న ఫాస్ట్ బౌండ్లు చాలా తక్కువ అందులో అత్యంత సమర్థుడైన కపిల్ దేవ్‌ను జట్టు నుండి తొలగిస్తే ఇక పరిస్థితి చెప్పనలవి కాదు.

కపిల్ దేవ్, గవాస్కర్‌లు చేత వేర్వేరుగా కీలక పాత్రలు నిర్వహించాలని శ్రీనివాస్ అభిప్రాయపడ్డాడు వీరిద్దరిని జట్టు నుండి తొలగించి కీలక పాత్రలు నిర్వహించమంటే ఫలితం పూర్తి వ్యతిరేకంగా ఉంటుందని ఘంటాపథంగా చెప్పవచ్చు ఒక వేళ వాడు ఆ పాత్రలను నిర్వహించి పెట్టులోనికి క్రీడాకారుల్ని ఎంపిక చేస్తే అవుతు మాత్రం కపిల్ గ్రూప్, గవాస్కర్ గ్రూప్‌లు ఏర్పడవని నమ్మకమేమిటి?

ప్రస్తుతం అజారుద్దీన్ బ్యాటింగ్ దీనాదీనస్థితిలో ఉన్నదన్న శ్రీనివాస్ అభిప్రాయం కూడా సమర్థనీయం కాదు. ఒక సిరీస్‌లో విజయవంతమై మరొక సిరీస్‌లో విఫలమవ్వడం ప్రతి బ్యాట్స్‌మన్‌కు సాధారణ విషయం. అజార్ శ్రీలంకలో బెదురుకూ ఆడిన మాట వాస్తవం. అయితే కేవలం ఒక సిరీస్‌లో విఫలమయినంత మాత్రాన అజార్‌ను జట్టు నుండి తొలగించాలని అనడం ప్రతిభను అణచివేయడం తప్ప మరొకటి కాదు.

ప్రతిభను ప్రోత్సహించేయడానికి ఒక పరికొత్త జాతీయం మన హాకీజట్టునుండి కావర్ ఇర్పాల్. మిర్విన్ ఫెర్నాండెజ్‌లను తొలగించడమే అది పిరంగా అజార్‌ను కూడా క్రికెట్ జట్టు నుండి తొలగిస్తే, ప్రపంచంలో మన హాకీ జట్టు స్థానం ఎంత దిగజారిందో క్రికెట్ స్థాయి కూడా అంతే కాగలదు

కపిల్ దేవ్ గవాస్కర్, అజారుద్దీన్ మొదలైన వారినందరిని జట్టు నుండి తొలగిస్తే మన క్రికెట్ జట్టు అపహాస్యం పాలౌతుంది.

అజార్‌ను శ్రీనివాస్ అసమర్థుడుగా వర్ణించడం కేవలం వ్యక్తిగత దూషణ తప్ప అజార్ సమర్థత, నైపుణ్యం ఏమిటో తెలిసిన తర్వాత ఆంధ్రులెవరూ శ్రీనివాస్‌తో ఏకీభవించరు ప్రముఖ క్రీడా పత్రికలలో "అజార్‌లో గవాస్కర్, విశ్వనాథ్‌ల మిశ్రమమైన బ్యాటింగ్ ప్రతిభ ఉన్నది" అని ఎన్నోసార్లు చెప్పారు.

ప్రపంచ క్రికెట్‌లో ఒక బలహీనమైన శ్రీలంక జట్టు. సిరీస్‌ను తమ దేశంలో నిర్వహించి శ్రీలంక అంపెర్లనే ఉపయోగిస్తే మాత్రం శ్రీనివాస్ అన్నట్టు వాడు విజయంగానే ప్రపంచ విజేతలై తీరతాడు

తదువుల దయాకర్, పెంట్రప్రగడ 521268

తీవ్రవాదులకు చావుదెబ్బ

అయ్యా. పంజాబు రాష్ట్రమునందు జరిగిన ఎన్నికలలో, పంజాబు రాష్ట్రమున హిందూ సిక్కు మతస్థుల ఐక్యతకు మరియు ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడిన ధైర్యశాలి బ్యాగబీలి. అయిన కీ శే. "సంత్ హరీచంద్‌సింగ్ లోంగోవాల్"గారి పార్టీ అయినటువంటి అకాలీదళ్ (ఎల్) గెలుచుట మా కుటుంబంలోని సభ్యులందరికీ ఎంతో ఆనందం కలిగించింది. ఈ విజయమునకు కారకులయినటువంటి శ్రీ సూర్జీత్ సింగ్ బర్నాలాగారికి, తదితర రాజకీయవాదులకు మా హృదయపూర్వక అభినందనములు తెల్పుచున్నాము ఈ విజయము తీవ్రవాద కార్యకలాపములు చేయువారికి ఒక గుణపాఠము అంతేకాక ఎంతటి తీవ్రవాదులకు ఒక దావుదెబ్బ తగిలినట్లుగా అయింది యికపై తీవ్రవాదము పెచ్చు పెరగకుండా పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ "సూర్జీత్‌సింగ్ బర్నాలా" ఆ తన ప్రజాస్వామ్య పరిధిని ఏర్పాటు చేయుగలరని ఆశించుచున్నాము

కె సత్యనారాయణ 23 7/28/సి. సత్యనారాయణపురం గిరిపీది. విజయవాడ

ఫోటో అందింది

అయ్యా, హీరో కోదండరాము సమాధానాలలో నా ప్రశ్న ఉత్తమమయినదిగా ఎంపిక చేసి (19-9-85) మీరు ఎంపిన కోదండరాము ఫోటో కలరిది అందినది. కృతజ్ఞతలు (దక్కని ప్యాకింగుతో) ఫోటో చాలా అందంగా ఎంతో ముచ్చటగా వుంది ఎంతోమందిని అలరించింది.

పాఠకులలో ఎన్నెన్నో రకాలంటి అనేకవిధాయకమైన కృతులు - ఆకర్షణలు పెట్టి పత్రికలపట్ల ఎన్నో కొత్త పత్రికలు ఉద్భవిస్తున్న వారే ఆంధ్రపత్రికనుకొత్త ఆకర్షణ పెరగటానికి దోహదం చేస్తున్న మీకు యీ శీర్షిక నిర్వహించిన కోదండరాముగారికి కృతజ్ఞతాభావాలు పత్రికా ముఖంగా తెలుపగోరుచున్నాము

మంకర ఇందిరాదేవి దాసరి - బైరాగి వీధి. వీరవరపు పేట. తుని.

డెయిలీ సీరియల్
జీవనసమరంలో... కరుణ

(గత సంచిక తరువాయి)

25 రోహిత్ శంకర్‌ను ఇబ్బందిగా చూసాడు కాని శంకర్ అదేమీ గమనించనట్టే నిర్లక్ష్యంగా అక్కడనుంచీ కదలలేదు.

స్నేహితులిద్దరూ ఆఫీసు విషయాలు, రాజకీయ చర్చలో మునిగి పొయ్యారు.

"ఉన్నూ, ఇలావచ్చి, ఈ కాఫీ తీసుకెళ్ళు..." లోపల నుంచీ కరుణ గట్టిగా పిలిచింది.

ఇక తప్పనిసరిగా లేచి లోపలకు వెళ్ళాడు శంకర్.

మరో క్షణాన కాఫీ తప్పలాంచిన ట్రేతో తిరిగొచ్చాడు చిన్నూ.

కాఫీ తప్పను పళ్ళెంలో తీసుకుంటూ, శంకర్ విషయం తెలియని అతని కొలీగ్ యదాలాపంగా ప్రశ్నించాడు "రోహిత్‌గారూ, ఎవరితను? మీ అబ్బాయా?"

ఆ ప్రశ్నకు కలవరపడ్డాడు రోహిత్.

ఆ ప్రశ్న అతని మనస్సును కల్లోలపరచి, మానుతున్న గాయాన్ని తెరిచినట్లయింది.

ఓ క్షణంపాటు శంకర్‌పై చూపు నిలిపాడు.

తిల్రత్నపుటంటూ జారిగా నవికాదు. "మేరమకుంటున్నట్లు ఇతను నా కొడుకు కాదండి. అసలు తండ్రిలేని అభాగ్యుడు. ఉదువులేని తల్లి అతడిని పోషించలేని స్థితిలో వుంటే, జాలి కలిగి మా ఇంట్లో తెచ్చిపెట్టుకున్నాను. ఇంట్లో పనులన్నిటికీ ఆసరాగా ఉంటాడు. అయితే వాడిని నౌకరులాగా కాకుండా నా బిడ్డలాగానే చూసుకుంటాను."

ఆ మాటలు విన్న శంకర్ పిడికిళ్ళు బిగుసుకున్నాయి.

క్రోధంతో అతని మనస్సు భగ్గుమనుండింది

బాధతో క్రింద పెదవిని పంటితో నొక్కి పెట్టాడు.

పంటి నొక్కుటకు పెదవి చిట్లింది.

అవమానంతో ప్రతీకార జ్వాలరేగింది.

రోహిత్ స్నేహితుడు శంకర్‌వంక దృష్టి నిలిపి పొసగుగాలిగా పలికాడు రోహిత్‌గారూ! మీదెంత ఉన్నత హృదయమండీ! ఈ అబ్బాయిని తీసుకువచ్చి, మంచి జీవితాన్ని అతనికి అందిచ్చి. మీ పిల్లలతో సమానంగా చూడబడుతున్నది అతని అదృష్టం మీకు కొడుకు లేని లోటు..."

అతని వాక్యం పూర్తికాకుండానే, పీసా ఒకటి ఎగిరొచ్చి క్రిందపడి భళ్ళున పగిలిన శబ్దమయింది.

అతను మాటలు అవేవీ పటుక్కున తలతిప్పాడు ఉలికిపాటుతో.

ప్రళయతాండవమాడుతున్న రుద్రుడిలా. భీకరత్వంగా కనిపించాడా వాడు.

రోహిత్ త్రాగి బాకీ చేసిన డ్రింక్ బాటిల్సని. విసిరిగిరాపేస్తున్నాడు శంకర్. పట్టలేని ఆగ్రహం. అక్కను ఏం చెయ్యలేని నిస్సహాయతతో శంకర్ ఊగిపోతున్నాడు,

ఆ శబ్దానికి పరుగెత్తుకొచ్చిన కరుణ. అక్కడి దృశ్యం చూసి, స్తంభించిపోయింది వెంటనే తేరుకుని చిన్నూ! ఏమిటి నీ ఈ అరాచకం? ఎందుకంత ఉద్రేకం? ఇదేం పనిరా?" అంటూ కొడుకు చేతిలోంచి పీసా లాగేసుకున్నది.

గదినిండా చెల్లాచెదరయిన గాజు పెంకు అమె పాదంలో కమక్కున దిగబడి, రక్తం ధారగా ప్రవహించసాగింది.

"కరుణా..." అదుర్దాగా అరిచాడు రోహిత్.

"అగండక్కడే. దయచేసి, ఒక్క అడుగు కూడా ముందుకు వేయవద్దు." కటువుగా అరిచింది కరుణ.

ఉన్నట్టుండి భీభత్సంగా, రణరంగంలా మారిన ఆ వాతావరణాన్ని ఎల్లా అర్థం చేసుకోవాలో తెలియని రోహిత్ మిత్రుడు, స్నేహితుడి మంచి పెంపు తీసుకుని వెళ్ళిపోయాడు.

"చిన్నూ! చేటంత నీ లేత మనస్సును వేధించలేనురా. నీ జీవితానికి అన్యాయం జరుగనివ్వను. నువ్వెల్లాగే ప్రవర్తిస్తూ, పెరిగి పెద్ద వాడవవుతే నీ భవిష్యత్తు ఏమౌతుంది? నిన్నిక ఈ వ్యక్తిత్వంతో పెరగనివ్వను. నువ్వు అందరి లాగానే ... కాదు ... కాదు ... అందరికి మించిన శేషమ్మతో ప్రకాశించాలి తండ్రీ. నువ్వు ఉన్నతుడిగా, ఉత్తమంగా పెరగాలన్నదే

అభివృద్ధి పథంలో సైదాపురం మండలం

తెలుగుదేశం ప్రభుత్వం రెవెన్యూ సంస్కరణలు, తాలూకాలను రద్దుచేసి నూతన మండల వ్యవస్థను రూపొందించటంతో నెల్లూరు జిల్లాలో అనేక రెవెన్యూ మండలాలు ఏర్పాటయినాయి. ఆ కార్యక్రమములో భాగంగానే గూడూరు డివిజనులోని సైదాపురం మండలం ప్రారంభమయింది. ఈ మండలంలోని గ్రామాలసంఖ్య 37. విస్తీర్ణం 340.9 చదరపు కిలోమీటరు జనాభా 38 742, వీరిలో పురుషులు19 362 స్త్రీలు: 19380. షెడ్యూలు జాతులు: 6802 షెడ్యూలు తెగలు: 4363.

సైదాపురం మండలంలోని గ్రామాలన్నియూ మెట్టప్రాంతాలు, వర్షాధారపు చెరువులక్రింద మాగాణి పైర్లు పండుతుంటాయి. వర్షం లేకపోతే అనావృష్టి. అప్పుడప్పుడు తుఫాన్ల కాలికి పైర్లు, నిమ్మ తోటలు ధ్వంసమవుతుంటాయి. ఇక్కడి రైతులకిది కొనసాగా పరిణమిస్తున్నది. ఇది ఇటూఉంటే ఇక్కడి సైదాపురం, అనంతమడుగు, ఊటుకూడు, దాగణం, తుమ్మలదిబ్బపూడు, కలిచేడు, తురిమెర్ల గ్రామాలలో భూగర్భ జలాలు సంపదవిరివిగా లభ్యమయ్యే అవకాశములు ఉన్నాయి. అనేక అర్జీలపు గనులకి మండలం నిలయం. ఇప్పుడిప్పుడే ఇతర ఖనిజముల తాలూకు గనులు తయారవుతున్నాయి.

గూడూరుకు 16 కిలోమీటర్లలోయున్న ఈ మండల కేంద్రంలో ఇప్పటికేమండల కార్యాలయం, సెంట్రల్ బ్యాంకు పోలీస్ స్టేషన్, జిల్లా పరిషత్ హైస్కూలు, పెక్కు కార్మిక సంక్షేమపథకాల వారి కేంద్రప్రభుత్వ అనుమతి, ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సిబ్బంది నివసిస్తున్నారు. కలిచేడు మీదుగా నెల్లూరు నుండి రావూరు మీదుగా కడప జిల్లాలోని రాజంపేట – కోదూరు ప్రాంతాలు, ఇటు గూడూరు, వెంకటగిరుల నుండి వచ్చే పోయే బస్సులకు కూడలి గ్రామం. సినిమాహాలున్నది. జూనియర్ కాలేజి ఏర్పాటుకు ఆలోచనలున్నవి.

ఈ మండల రెవెన్యూ అధికారి శ్రీ పి. జె. నెహ్రూ కృషి సహితంగా మండల ప్రాంతం అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తుయున్నది. ఇప్పటికేవీరవాలుగ్రామం హరిజనులు 10 మందికి 10 ఎకరములు. గిరిజనులు 4 గురికి 6 ఎకరములు పోతేగుంట గ్రామంలో హరిజనులు 9 మందికి యు 7.77బ్లు 20 మంది గిరిజనులకు యు 32.49బ్లు కలిపి మొత్తం 43 మందికి యు 66 26బ్లు భూమిపట్టాలు పంపకం జరిగింది. 22 మంది బలహీన వర్గాలవారికి ఇండ్లస్థలం పట్టాలు ఇచ్చారు. అనేక గ్రామాలలో 6 వేలు రూపాయలు వెచ్చించి చేయగల వక్కా గృహాల నిర్మాణం పూర్తి అయింది. కొన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం ప్రారంభించవలసి వివిధ దశలలో సాగిపోతూయున్నది. 20 వేల రూపాయల అంచనాతో 2 కమ్యూనిటీభవనాలు అనంతమడుగు గ్రామంలో త్రవ్వకంపని ప్రారంభించడం జరిగింది. గ్రామీణ కార్మికులకు ఉపాధి హామీ పథకం క్రింద 14 దావుల త్రవ్వకానికి విధులు మంజూరు కాండి పని వివిధ దశలలో సాగిపోతూయున్నది. ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన జరుగుతున్నది. దీనికి లక్షల 60 వేల రూపాయలు ఇచ్చుతో నూతన మండల కార్యాలయభవన నిర్మాణానికి మంజూరు లభించింది.

తరతరాలుగా సమస్యగా మిగిలిపోయి బస్సు ప్రమాదంలో వందమంది ప్రయాణీకులు ఎటి పీటి ప్రవాహంలో పడిపోయి మృతి చెందటానికి కారణమయిన సైదాపురం ఏరిపై వంతెన పని త్వరితగతి ప్రయత్నంగా పూర్తిఅయి రాకపోకలు సాగిపోతున్నాయి.

కాగా ఈ గ్రామాల్లో దాలావరకు ఇంటి వరలో కొన్ని రావూరు తాలూకాలో, కొన్ని గూడూరు తాలూకాలో చేరి యుండినవి. బియోజకవర్గం రావూరు వెంకటగిరి, ప్రధాన మార్కెటింగు ఎదేశము గూడూరు. సమితి రావూరు పట్టణ రిజిష్ట్రారు ఆఫీసు కొన్ని రావూర్లో కొన్ని గూడూరు పరిధిల్లో ఈ గ్రామాలు చేరి ఉన్నాయి. పార్లమెంటరీ బియోజకవర్గం తడుపతి పొంతనలేని ఈ విచిత్ర విధానం వలన ప్రజలు దాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిసింది. దీన్ని పునఃపరిశీలించి తగిన మార్పులు చేయటం అవసరం.

– వేపకొమ్మ గోపాలరావు

జ్యోతిశ్శాస్త్ర సలహాలు!

- అన్నా వగడ శివానంద – ముప్పాళ్ళ.
  1985 ఏప్రియల్ 3 నుండి 1987 అక్టోబరు 15 వరకు జరుగు గురు మహాదశా శేషాంతరంలో ఉద్యోగప్రాప్తి.
- రేపల్లె కాశీవిశ్వనాథశాస్త్రి – పాతపట్నం.
  ఇంతవరకు కాకపోతే 1985 సెప్టెంబరు 4 నుండి 1986 జూలై 10 వరకుగల రవి మహాదశా బుధాంతరంలో గృహ నిర్మాణ ప్రయత్నం చేయవచ్చును.
- షేక్ మీరాఖాన్ – జేగురుపాడు.
  ఏలినాటి శనిదోషం ఇంకా రెండున్నర సంవత్సరాలుంటుంది. అంతవరకు ఏమి చేసినా లాభించదు.
- ఎం.ఎల్. దర్ – జగన్నాథపేట
  1981 అక్టోబరు 22 నుండి కుజమహాదశా బుధాంతరం ప్రారంభం. ఈ కాలంలో ఎదైనా వ్యాపారం ప్రారంభించవచ్చును.
- పి.ఎ. నాగరాజు – రాయదుర్గం.
  దశాశేషం వ్రాయలేదు. ప్రస్తుతం చంద్రదశ మహాదశలు జరుగుతుండవచ్చును. ఈ దశలో ప్రయాణాలలో జాగ్రత్త చూపడం (అంటే వాహనాలలో తిరగడం) మంచిది దశ బాగులేదు.
- ముక్తా వెంకట సుబ్బయ్య – ఉన్నవ.
  పూర్ణాయుర్దాయ శతకం మీది, గురుమహాదశ వివరివరకు జీవించవచ్చు.
- జి.ఎస్. నాగరాజు – అనంతపురం.
  దశాశేషం వ్రాయలేదు. 1981 సెప్టెంబరు 19 నుండి మరుసు 1986 అక్టోబరు వరకు కుజమహాదశా శేషాంతరం వుంటే ఉద్యోగప్రాప్తి. వ్యాపారం కలసిరాదు.
- పోతుకూడి నాంచెర్రీ – ఉయ్యూరు.
  ఇంతవరకు కాకపోతే 1986 అక్టోబరు వరికలకుగాని, 1986 మార్చి పరీక్షలకుగాని వెళ్ళవచ్చును. జయంసంభవం.
- టి. హనుమంతరావు – మద్రాసు.
  ఇంతవరకు కాకపోతే 1986 మార్చి 5 – 1987 జనవరి మధ్య సమయంలో వివాహ సూచనలున్నాయి.
- జవ్వాదన్ బాకర్ – శ్రీకాకుళం.
  వ్యాపారం కలసిరాదు. ఏదైనా ఉద్యోగంలో చేరడం మంచిది. ఏలినాటి శనిదోషానికి తగిన శాంతి చేయడం మంచిది.
- గుండు శంకర్ జైనాగ్ – విజయవాడ.
  వివరాలు గ్రహాలు వ్రాయలేదు. శతభిషం నక్షత్రానుసారం 1986–87 సంవత్సరాలు బాగుంటాయి.
- గోపాలుని వెంకట సుబ్రహ్మణ్యం – శ్రీశైలం.
  దశాశేషం వ్రాయలేదు. ప్రస్తుతం రవి మహాదశ నడుస్తూంటే పాదారణంగా వుంటుంది. చంద్రకుజదశలు బాగుంటాయి

– తొయ్యేటి భానుమూర్తి.

గమనిక :– తమకు తెలిసిన జాతక చక్రాలు తెల్ల కాగితం పై వెసి జనన కాల వివరాలు, గ్రహాలు, దశాశేషం, నక్షత్రం మొదలయినవి వ్రాసి పంపితే జాతక ఫలితం 65 పైసల తపలాలో పంపాలి. సమాధానాలు పదునక్షత్రమంలో ప్రచురింపబడును.

ఆంధ్రపత్రిక పాఠకులకి చక్కటి అవకాశం!

కళ్యాణవేదిక

ఉచిత సమాచారం

వధూవరుల సమాచారము వుచితంగా
ప్రతి బుధవారం ప్రకటిస్తాము.
సమాచారం పంపేవారు
ఈ దిగువ నిబంధనలు పాటించాలి.

★ వధువు / వరునికి సంబంధించిన వివరాలు సమగ్రంగా, అచ్చులో 150 అక్షరాలకు మించనట్లుగా తెలుగులోనే స్పష్టంగా వ్రాసి పంపాలి.
★ వధువు / వరుడు తల్లిదండ్రులు, సంరక్షకులు తాము యిచ్చే సమాచారము వాస్తవమని, ఎవరికి కించపర్చే విషయము అందులో లేదని హామీ ఇవ్వాలి.
★ సమాచారం పంపేవారి పేర్లు పత్రికా రహస్యంగానే వుంచబడతాయి. ప్రతి ప్రకటనకు ఒక బాక్సు నెంబరు కేటాయించి, వచ్చిన జవాబులు వుచితంగానే వాటికి సంబంధించినవారికి నెంబర్ అడ్రస్సులోపు పంపడం జరుగుతుంది.
★ ఈ శీర్షిక కను కుల మత వర్గ భేదాలు లేకుండా అందరూ వుపయోగించుకోవచ్చును.
★ అందిన సమాచారము ప్రతి బుధవారం అని అందిన వరుస క్రమంలో ప్రకటించబడుతుంది. వీటికి త్రిప్పి పంపే ప్రసక్తి లేదు. కావున స్వంత అడ్రసు గల కవరు, లేదా స్టాంపులు జతపర్చకూడదు.
★ ప్రకటనకు ఏదైన అనర్హమైనదిగా తోచినపుడు వాటిని నిరాకరించి అవుచేసే హక్కు పత్రికకు వుంటుంది.
★ ఇతర కేసులైన వుత్తరప్రత్యుత్తరములకు అవకాశం లేదు. పోటోలు పంపకూడదు.
★ సమాచారము పంపేవారు ఈదిగువ కూపను పూర్తి చేసి, స్థానిక ఏజెంటు వద్ద సంతకం చేయించి పంపాలి. కూపను అనర్హమైనదిగా పరిశీలించబడును.
★ కళ్యాణవేదిక శీర్షికద్వారా సంబంధం కుదిరి వివాహం జరిగిన వధూవరుల ఫోటోలు ఉచితంగా ఆంధ్రపత్రికలో ప్రకటించగలము. ఏ శీర్షికన ప్రకటన వచ్చినది తెలియజేస్తూ ఫోటోలు జతపర్చి "కళ్యాణ వేదిక ఫోటో ప్రచురణార్థం" అని వ్రాసి పంపవలెను.

కళ్యాణవేదిక ఉచిత సమాచార కూపను

పేరు... ... ...
చిరునామా ... ...
... ...పిన్‌కోడ్... ... ...
స్థానిక ఆంధ్రపత్రిక ఏజెంటుసంతకం.....

దినఫలం

17-10-1985 – గురువారం శకః సం॥ 1907 ఆశ్వయుజం 25

* మేషం : ఎవరెన్ని విధాల మిమ్ము అతిక్రమించాలని యత్నించినా ప్రయోజనం లేదు. దైవబలయుతులు. వ్యాపారమందు చక్కని లాభార్జనకు అవకాశం.
* వృషభం : దినమంతా హడావుడిగా ఉంటారు. చేపిన పనినే మరలా చేయవలసిన అగత్యముంటుంది. ఉద్యోగరీత్యా రావలసిన డబ్బు అందే అశలేదు.
* మిథునం : ఆదాయమున్నది. అశించినరీతిగా అన్ని పనులు నెరవేరకపోయి మాటకు విలువ పెరుగుతున్నది. ఇత్తరుల సాంగత్యానికి అవకాశంగల దినం.
* కర్కాటకం : జరిగిపోయిన వ్యవహారాన్ని గూర్చి, నష్టపడిన వ్యవహారాన్ని గూర్చి చింతించి ప్రయోజనం లేదు. మీకు అపకారం చేయాలని నిర్ణయించుకొన్న వారున్నారు జాగ్రత్త.
* సింహం : వృత్తి ఉద్యోగాలందు పదవకాశాలు రావలసిన డబ్బు అందటం. ఆరోగ్యరీత్యా వికాసం. నూతన వ్యక్తుల పరిచయానికి అవకాశంగల దినం.
* కన్య : ఎవరితో ఎలా మాట్లాడవలెనో, ఏ వ్యవహారం ముందు ముగించవలెనో, తెలియక తికమక పడుతారు నిదానం ప్రధానం.
* తుల : అన్ని రంగాలలో మీదు గావించిన కృషి రాణించగలదు. సాహితీ మార్గాన మీకవకాశం కలిపించగలదు స్వల్పధనాయానికి లోటురాదు.
* వృశ్చికం : ఎవరినో నమ్మి ఏదో చేసి వృతిరీత్యా యిబ్బంది పడుతారు మీ మాటకు ఎదురు చెప్పి వాదించటం కుటుంబ విషయాలలో కూడా జాగ్రత్త అవసరం.
* ధనుస్సు : అవమానదాయి, అపఖ్యాతిగాని రాగల సన్నివేశం జరుగవచ్చు. జాగ్రత్త అవసరమేగా! ప్రయాణం అవసరమయితేనేగాని సాగించకండి
* మకరం : మీ సాహితీ ప్రతిభ రాణించేవుపనకు రాగలదు మిత్రులకో బందువులకో సాయపడి వారి ప్రీతిని పొందనున్నారు ఆదాయంగల దినమే
* కుంభం : వృత్తియందు వికాసం నూతన విషయాలు గ్రహించటం. కొద్ది వ్యవహారాలందు చుంచివార్త వినవలసిరావటం జరుగవచ్చు. జాగ్రత్త అవసరం
* మీనం : వ్యాపారం బాగా సాగిపోతుంది అధికాపేక్ష తగదు. సమయానికి డబ్బు అందుతుంది. అవసరాలు తీరుతాయి గ్రహించండి.

— విద్వాన్ కొంట సత్యరంగయ్యశాస్త్రి

చలపతి-గణపతి — కళాచారి



పొదిలిపట్ట బాంబుతో దాడిలో ఒక వ్యక్తికి గాయాలు

పొదిలి, అక్టోబరు 16 : పొదిలి పెద్ద చెరువు గట్టుపై మాదాలవారిపాలెంకు చెందిన గుంటూరు బంగారురెడ్డి (45) పై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బాంబుతో దాడి చేశారు. బంగారురెడ్డి స్వల్పంగా గాయపడినట్లు పొదిలి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చి చికిత్స చేయించినట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పొదిలి పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. మోహనగురవయ్య తెలియజేశారు. యీ దాడికి కారణము పాతకక్షలేనని భావిస్తున్నారు. (క)

పాల ఉత్పత్తిదార్ల బతుకేంకావాలి?

ప్రొద్దుటూరు, అక్టోబరు 16. రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులవల్ల నాలుగు లక్షల మంది పాల ఉత్పత్తిదారులు కుటుంబాలు దుస్థితికి లోనైనాయని, ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలు చేపట్టకపోతే పాడి పరిశ్రమకు తీవ్ర విఘాతం కలుగగలదని రాష్ట్ర పాల ఉత్పత్తిదార్ల మండలసమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సుబ్బరామిరెడ్డి తెలిపారు.

ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రికి, పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్యకు విజ్ఞప్తి చేస్తూ కడుపు పరిస్థితులవల్ల పాల ఉత్పత్తిదార్లు కృంగిపోయే ప్రమాదమున్నదని అన్నారు. రాష్ట్రంలో వర్షాభావం కారణంగా పశువులు మేత కరువైపోయిందని, ఎండుగడ్డి ధర ఆకాశాన్నంటటంతో పశువులకు తీవ్ర పోషణ, పశువైద్యం కష్టతరమవుతున్నాయని ఆయన తన విజ్ఞప్తిలో తెలిపారు.

పాల ఉత్పత్తిదారులు పశువులను అమ్ముకుంటున్నారని, అందువల్ల ఇతర రాష్ట్రాలకు పశువులు విపరీతంగా తరలిపోతున్నాయని, ఆ కారణంగా పరిశ్రమ దెబ్బతినే ప్రమాదమున్నదని శ్రీ రెడ్డి హెచ్చరించారు.

ఈ పరిస్థితులలో పరిశ్రమకు సహాయపడేందుకుగాను శీతాకాలంలో కూడా ప్రస్తుత పాలసేకరణ ధరనే కొనసాగించాలని, మిశ్రమ దాణాను కడుపు విధుల ద్వారా ఉత్పత్తిదార్లకు 25 శాతం, హరిజన, గిరిజన వ్యవసాయ కూలీలకు 50 శాతం సబ్సిడీతోను పరపరా చేయాలని, మిగులు ప్రాంతాలనుండి ఎండుగడ్డిని తెప్పించి ఉచిత పరపరా చేయాలని అయన విజ్ఞప్తిచేశారు.

ఉపాధి కల్పనా కార్యక్రమం క్రింద పాల సేకరణ కేంద్ర భవనాలకు 50శాతం నిధులు మంజూరు చేసి భవన నిర్మాణం ద్వారా ఉపాధి కల్పించాలని, పశువులకు అంటువ్యాధులు రాకుండా ఉచితంగా వ్యాధి నిరోధక మందులు అందించాలని అయన సూచించారు.

దుర్భర దుర్భిక్షం

ప్రొద్దుటూరు, కమలాపురం తాలూకాలలో కనీ వినీ యెరుగని కడుపుపరిస్థితులు ఏర్పడ్డాయి. వర్షాలు లేక మందిమీటి పశుగ్రాసం వివరీతంగా వుంది రైతులు అప్పోలిలం కొండకుపోయి "బోదగడ్డి" కోసమని వారం రోజులకు యిల్లు చేరుతున్నారు.

వేపకనగ, కొర్ర, జొన్నపైర్లు పూర్తిగా యెండిపోయాయి. బోరింగులు కూడా పూర్తిగా ఎండిపోయాయి. అనేకమంది వ్యవసాయ కూలీలు వలసపోవడానికి సన్నద్ధులవుతున్నారు. కొందరు పట్టణ ప్రాంతాలకుపోయి రిక్షాలు తొక్కుతూంటారు బతుకుతున్నారు.

రైతులు కె.సి. కాలువకింద మామిడిలో పరిసాలు వేసుకున్నారు. కాని ఇప్పుడు కాలువ నుండి నీరు రావడంలేదు. కాయి గుండం వల్ల ఏర్పడిన అల్పపీడనం కారణంగా కోస్తా జిల్లాలలో వర్షం కురిసి, ఈ ప్రాంతంలో నాలుగు చుక్కలు పడ్డాయి, కాని వాటివల్ల ప్రయోజనం కలిగించటం లేదు.

ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టి పశువుల మేత, నీటి కొరత తీర్చి, తమకు ఉపాధి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. (క)

"ఒకరాధ – ఇద్దరు కృష్ణులు" షూటింగ్ ప్రారంభంలో కె. లింగమూర్తి, చిరంజీవి, కమల్, శ్రీదేవి, కోదండరామిరెడ్డి.

కమల్–శ్రీదేవిలతో ఒకరాధఇద్దరుకృష్ణులు

"భాగవతం"లో కృష్ణుడు ఒక్కడే ... రాధ ఒక్కరే! గోపికలు మాత్రం వేయిమంది సంకలనాత్మక రచయిత యండమూరి మాత్రం రాధను ఒక్కత్తినే వుంచి కృష్ణుడును ఇద్దరుగా చేసి "ఒక రాధ–ఇద్దరు కృష్ణులు" పేరుతో నవలవ్రాశారు. యీ నవల "విజయ" మాసపత్రికలో ధారావాహికంగా వచ్చింది. సినిమా రూపొందిస్తూ దీనికి ఇదే నవలను యిదే పేరుతో కమల్–శ్రీదేవి జంటగా ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నిర్మిస్తున్నారు

సినిమా వార్తలు

అక్టోబర్ 15 ప్రసాద్ స్టుడియోస్‌లో సరసా మూవీస్ బ్యానర్ "ఒకరాధ, ఇద్దరు కృష్ణులు" చిత్రం ప్రారంభమయింది లాంఛనాన్ని కమల్–శ్రీదేవిల పైన ఫస్ట్ సైట్‌లో దంపతులు యిరువురు ఒకరి నొకరు చేరుకుని పరిసాలాడుకుంటూ.

"నీ అంత చదువుపున్న అర్ధాంగిలభించడం నా అదృష్టం" అని కమల్‌హాసన్ శ్రీదేవితో అనడాన్ని చిత్రీకరించారు. దర్శకులు ఎ. కోదండరామిరెడ్డి, హీరో చిరంజీవి తొలిక్లాప్ యిచ్చారు. లక్ష్మీఫిలింస్ అధినేత కె. లింగమూర్తి స్విచ్ ఆన్ చేశారు

"నవరసాల కలయికతో కూడుకున్న పూర్తి వినోద భరిత చిత్రమిది. కమల్ హాసన్‌తో నేను కలసి చేస్తున్న తొలి చిత్రం కూడా యిదే. అక్టోబరు నుంచి డిశంబర్ వరకూ ప్రతినెలా 1 నుంచి 10 వరకూ జరిగే షెడ్యూల్స్‌లో చిత్రం దాదాపు పూర్తి అవుతుంది. యీ చిత్రంలో మొత్తం 7 పాటలుంటాయి" అన్నారు దర్శకులు ఎ. కోదండరామిరెడ్డి.

కమలహాసన్–శ్రీదేవిలతోబాటు రావు గోపాలరావు సత్యనారాయణ నూతన్ ప్రసాద్ రాజేంద్రప్రసాద్. రంగనాథ్ రమణమూర్తి నిర్మల, అన్నపూర్ణ యీ చిత్రంలోని తారాగణం యండమూరి వీరేంద్రనాథ్ సంగీతం: వేటూరి, ఇళయరాజా లైకింగ్. డి వెంకటరత్నం శ్రీనివాసరాజు శరత్ శివప్రసాద్, రాజు వెంకటేశ్వరరావు సాంకేతికవర్గం.

గుంటూరురెడ్డి కళాశాల అధ్యాపక సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 16: శ్రీ గోర్ల హనిమిరెడ్డి మెట్టచిన మల్లారెడ్డి జూనియర్ కళాశాల అధ్యాపక సంఘానికి జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ ఎం. సంపూర్ణరావు, కార్యదర్శిగా శ్రీ కె రామకృష్ణారెడ్డి కోశాధికారిగా శ్రీ ఎం. వెంకటేశ్వరరెడ్డిని ఎన్నుకున్నారు. కళాశాలిక అధ్యక్షులు జి సత్యనారాయణరెడ్డి ఎన్నికను కర్వహించారు.

కళాశాల ఉద్యోగుల సహకార భవన నిర్మాణ సొసైటీకి జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ కె. పీతాంబరరెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ వి. కృష్ణారెడ్డి కార్యదర్శిగా శ్రీ బి సుబ్బారెడ్డి, కోశాధికారిగా శ్రీ వి. మహేశ్వరరెడ్డి ఎన్నికయ్యారు. డైరెక్టరుగా శ్రీ కె చెంచిరెడ్డి పరలక్ష్మిని కో-ఆప్ట్ చేసుకొన్నారు.

జగన్

భారతీయ శాస్త్రీయ నృత్య సంగీత ఉత్సవాలు సెప్టెంబర్ 17 నుంచి ఫ్రెంచి రాజధాని నగరమయిన పారిసులో జరుగుతున్నాయి. ఇవి అక్టోబర్ 19వరకూ జరుగుతాయి ఈ ఉత్సవాలు నిర్వహించబడుతున్న "థియేటర్ డ్యూరోండ్ పాయింట్"ను ఈ ఫొటోలో చూడవచ్చు ప్రఖ్యాత కూచిపూడి నాట్యాచార్యుడు శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ అక్టోబర్ 5, 6 తేదీలలో ఈ థియేటర్‌లోనే తమ అపూర్వ కళా కౌశలాన్ని ప్రదర్శించారు.

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

129 వ సర్గ

హనుమాన్ తే హనేన ఖరే వానరర్షభః
ఇదానీం యుగపేన శ్వేతేన యథాబలః 83

ఆ ముత్యాల హారంలో హనుమంతుడు పిన్నాల పిలుగులా తెల్లనై మబ్బులో వర్షిత లాగా తోలి వచ్చాడు

సర్వే వానర సంఘాస్తే సర్వే వానరోత్తమాః
వానరీభ్యాం వధే శ్వేత యథార్హం ప్రతిపూజితాః 84

ఆ వడిసనే వయసు చేతనూ గుణగణాల చేతనూ సిద్ధులైన వానరులందరూ అమూల్య బహుమతులతో యథోచితమైన సత్కారం పొందారు.

—: భోజన వర్ణనము :—

కపీనజోజిత సుగ్రీవో హనుమాన్ జాంబవాన్ తథా
సర్వే వానర ముఖ్యాస్తు గాఢేన ప్రీతికర్షణా 85

యథార్హం పూజితా స్సర్వే కామైరన్నైశ్చ పుష్కలైః
ప్రహృష్ట మనసస్సర్వే జగ్మురేవ యథాగతమ్ 86

కపీనజుడు సుగ్రీవుడు హనుమంతుడు. జాంబవంతుడు అలాగే వానరులందరూ రామునిచే కృతజ్ఞతా కరస్పర్శ పొందారు. కాలాలు పొంది సంతుష్టాంతరులై ప్రేమతో పోయి వస్తాము అని వెనుతిరిగి వెళ్ళారు.

(సశేషం)

క్లియరింగ్ అమ్మకం-ధరలు తగ్గింపు

నేషనల్ టు-ఇన్-వన్ అన్నిపనులుచేసే ఫ్యాక్టరీ నుండి నకాసరి అమ్మకం ధర రు. 240/- అటో స్టాప్ మరియు ఏ.సి. బ్యాటరీ సిస్టంతో అందమైన కళ్యాణినెట్‌లో నేషనల్ ఆటో మోడల్ టు-ఇన్-ఒన్ విక్రయింపబడింది. మొదటి 100 ఆర్డర్లకు ఒక్కొక్కదానికి ఒకరిస్టువాచీఉచితం నేడేమీ ఆర్డర్లను బుక్ చేయడానికి త్వరపడండి. వి.పి. పార్సిల్ సర్వీసులకు వ్రాయండి.

GOOD LUCK Co (B)
136, New Layalpur, Delhi-110051

HINDUSTAN ZINC LIMITED
(A Govt of India Enterprise)

No. REFT/247 (70)/VZS/85.86 Dt 9.10.85.

టెండరు ప్రకటన

ఈ దిగువ తెలియచర్చిన పనులకు ప్రభుత్వరంగ సంస్థలలో అంటి కొరెషన్ ఎడ్డ్సులో (Anti Corrosives) గుర్తింపుపొందిన అనుభవంగల కంట్రాక్టర్ల నుండి వీలు వేసిన బిడ్డరు రేటు కొండర్లను కోరబడుచున్నది.

పని పేరు	అంచనా విలువ మహాడుగా రు.	దరావతు రు.	టెండరు పారం వెల రు.	పనిపూర్తి చేయు వలసిన కాలము	టెండరు తెరచు తేది
ప్లాంటు ఏరియాలో అంటి కొరెషన్ మెయింటెనెన్సుకు ఎడ్డు కాంట్రాక్టు.	50,000/-	1000	15	మామూలు 2.11 85	

టెండరు షెడ్యూళ్ళు 28.10.1985 నుండి 1-11 1985 వరకు విక్రయింపబడును. టెండర్లను 2.11-1985 మ. 3 గంటలవరకు స్వీకరించి అదే రోజు సా. 3-15 గం.కు తెరవబడును.

హిందుస్తాన్ జింక్ లిమిటెడ్ వద్ద నమోదు చేసుకొని యుండిన కంట్రాక్టర్లు. తాము నమోదు చేసుకొని యున్న యితర ప్రభుత్వ ఏజెన్సీల/ ప్రభుత్వరంగ సంస్థల నుండి ఎన్‌లిస్టుమెంటు సర్టిఫికెట్‌ను జాబితాను సమర్పించవలెను. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్‌ను మరియు గత రెండు యేండ్లలో నిర్వహించిన పనుల వివరములు. ఆ పనులకు ఇన్‌చార్జి ఇంజినీర్ల అడ్రసులు యివ్వవలెను.

ధరావతును టీవీ మేనేజర్ (ఫైనాన్స్) హిందుస్తాన్ జింక్ లిమిటెడ్ విశాఖపట్నం వారి పేర్న డిమాండు డ్రాఫ్టు రూపంలో టెండరు జతచేయబడి ఇతనర్సి పంపవలెను. టెండరు షెడ్యూళ్ళను నగదు రూపంలో ఖర్చుపెట్టి పొందిన వారి లేదా అర్హతపై పోస్టు ద్వారాగాని అకౌంట్స్ డిపార్టుమెంటు హిందుస్థాన్ జింక్ లిమిటెడ్, విశాఖపట్నం వారి నుండి పొందవలెను. టెండరు షెడ్యూళ్ళను ఏ పనిదినమునందైనను ఉ. 10 నుండి మ 12 గం వరకు తిరిగి మ. 1 గం. నుండి సా. 3 గం. లోపు కొనుగోలు చేయవచ్చును.

ఏ కారణము చూపకుండా వచ్చిన కొటేషన్లలో దేనినైనను లేదా అన్నింటిని నిరాకరించేందుకు లేదా కాంట్రాక్టును విభజించి పనులను టెండరర్లకు అప్పజెప్పుటకు హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ హక్కు కలిగియున్నది.

సీనియర్ రిఫ్రాక్టరీ ఇంజనీర్.

దక్షిణ మధ్య రైల్వే

వేలం ప్రకటన

No. B/C 596 / S/50/ 18/85

విజయవాడ కాకాపేటగూడ్సు షెడ్ యొక్క 1 నుండి 9 కవర్డ్ గూడ్సు షెడ్లలో బస్తాల నుండి కారిపోయిన (Spillages) నిరర్థకంవంటివి మిగిలినవర్గీకరించి అమ్మివేయడమైనది. ఈ వస్తువులను ఆదివారం 3-11-1985 ఉ 11 గంటలకు బహిరంగ వేలము వేయబడును.

పాటదారులు రు. 500 లను ధరావతుగా వేలంలో పాల్గొనుటకు ముందు చెల్లించవలెను. ఈ మొత్తంను వేలం పూర్తయిన వెంటనే. విజయములించిన పాటదారులకు వాపసు యివ్వబడును. విజయములించిన పాటదారుడు చెల్లించవలసిన పాట మొత్తమునకు వాడు చెల్లించిన పాటమొత్తం తగ్గించుకోబడును. మిగతాపాటమొత్తంనుకూడా వాడు వేలముమొత్తంపూర్తి అయినవెంటనే చెల్లించవలెను. లేకపోతే వారి ధరావతును జప్తుచేసుకొని, తిరిగి వేలమును నిర్వహించుటకు రైల్వే అడ్మినిస్ట్రేషను హక్కు కలిగి యుండుంది

పై తెలిపిన స్పెసిఫికేషన్ పూర్తిగా తొలగించుటకు 1 రోజులు గడువు యివ్వబడును. విజయము లభించిన పాటదారుడు నిర్ణీతసమయంలోగా పూర్తి చేయుటకు తగినంత లేబరును నియమించుకొనవలెను. ఎట్టిపరిస్థితిలోనూ గడువు పొడిగింపబడదు. ఒకసారి తర్వాత మరియొక షెడ్‌లోని స్పెసిఫికేషన్ తొలగించుటకు వారికి అనుమతి యివ్వబడును. ఒకసారి తొలగించిన షెడ్‌లోనికి మరల, అనుమతించబడదు జరుగదు, నిర్ణీత సమయంలోగా స్పెసిఫికేషన్ తొలగించుటకు పాటదారుడు విఫలమైనపుడు, వదలివేయబడిన స్పెసిఫికేషన్ తిరిగి వేలం షేడుకొనుటకు రైల్వే అడ్మినిస్ట్రేషన్ హక్కు కలిగి యుండుంది. స్పెసిఫికేషన్ తొలగించు కార్యక్రమం 9వ షెడ్ నుండి ప్రారంభించవలెను.

పాట అంగీకరించే అధికారము వేలం నిర్వహించే అధికారిదై యుండుంది. వీరి నిర్ణయమే తుదినిర్ణయము అందుకు పాటదారులు బద్ధులై యుండవలెను. హెచ్చుపాటను కూడా ఎట్టికారణము లేకుండా త్రోసివేయుటకు మరియొక పాటను అంగీకరించుటకు కూడా వీరికి అధికారము గలదు.

అవసరం అంగీకరించినప్పటికిని, వసతు భద్రత విషయము కొనుగోలుదారునిదై వుండుంది. వాటిని పూర్తిగా తొలగించేవరకు వాటి రక్షణ విషయంలోగాని, నిల్వచేసియుంచే విషయంలోగాని రైల్వే ఎంత మాత్రము బాధ్యత వహించదు.

విజయము లభించిన పాటదారుడు పాట మొత్తమును నిర్ణీతసమయంలోగా పాట మొత్తం చెల్లించి గడువులోగా వదుకును పూర్తిగా తొలగించవలెను లేకయెడల, వదలివేయబడిన వదుకుపై సహేతుకమైన గడువునకు ఈ స్టేషనుకు అన్వయించే వాల్యేజి ఛార్జి పాటదారుల నుండి వసూలుచేయబడును. అటుతర్వాత వదిలివేయబడిన వదుకును తిరిగి వేలం వేసుకొనేహక్కు రైల్వే అడ్మినిస్ట్రేషను కలిగియుంటుంది

వివరములను చీఫ్ గూడ్సు సూపర్‌వైజర్, జారాపేట, విజయవాడవారి నుండి తెలుసుకోనవచ్చును.

పాటదారులు చీఫ్‌గూడ్సు సూపర్‌వైజర్, జారాపేట, విజయవాడవారిని, స్పెసిఫికేషన్ జారాపేట షెడ్‌లో, వేలంకు రెండురోజులుముందు, వు. 9 గం. నుండి మ. 1-00 గం. వరకు తిరిగి మ. 3 గం. నుండి సా. 6 గం. వరకు సంప్రదించి తనిఖీ చేసుకొనవచ్చును.

డివిజనల్ రైల్వే మేనేజరు,
కమర్షియల్, విజయవాడ.

సునక యాగం

టెహరాన్, అక్టోబరు 16. తన తండ్రిని తక్షకుడు కాటువేసి చంపాడని ఆగ్రహించిన ఇరాన్ యువకుడు సర్వాలన్నింటినీ హతమార్చడానికై సర్పయాగం చేశాడు అయినా పాములన్నీ చావలేదన్నది వేరేకథ.

ఇరాన్‌లో సర్పయాగం కాదుగాని అటువంటిదే ఒకటి జరిగింది.

టెహరాన్ నగరంలో కుక్కలు రోడ మీద విచ్చల విడిగా సంచరించడంతో చాల ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఆరోగ్య సమస్య కూడా తలఎత్తింది "శునక యాగం" చేయడం తప్ప గత్యంతరం లేదని అధికారులు భావించారు.

శునకాల వేట ప్రారంభించింది 48 వేల కుక్కలను పట్టుకున్నారు. వాటిని నగరానికి దూరంగా తీసుకు వెళ్ళి గోతులలో పూడ్చి పెట్టారు.

ఈ శునక యాగంలో ఎవరూ ఏమీ పోతత్తు ఒక గొర్రెలకాపరి ప్రాణాలు పోగొట్టుకున్నాడు. అతడు ఒక పాడు బడ్డ బ్లాక్కులో పడుకొని వుండగా పొరపాటున అతడిని కాల్చాడు.



పెరవలి జూనియర్ కాలేజీ స్థాపించాలని విశాఖరదీక్ష చేస్తున్న పురప్రముఖులు. విద్యార్థులు.

పల్లపట్లు తాలూకా రోడ్ల దుస్థితి

నరసరావుపేట, అక్టోబరు 16: పల్లపట్లు తాలూకా, గుంటూరుజిల్లాలో కోస్తాతీరంలో వెనుకబడిన ప్రాంతం మగుట వలన, ఈ తాలూకా అన్ని రంగాలలోను వెనుకబడి వుంది. అభివృద్ధి కార్యక్రమాలకు ఈ తాలూకా నోచుకోలేని స్థితిలో వుంది. మరి ముఖ్యంగా ఈ తాలూకాలోని రోడ్ల స్థితి "దుస్థితి" అనక తప్పదు.

ఈ తాలూకాలోని పట్టణాలైన పెదపాలెం నుండి కొత్తపాలెం వరకు గల గుడుపల రోడ్డుపై రేవల్లి ఆర్. టి. సి. వారు బస్సులు నడుపుతున్నారు. కంకర దుమ్ములో. అతుకుల బుడుపులతో ఆ ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణీకుల పాట్లు చూస్తేనే తప్ప తెలియదు. పెదాంపట్నం రోజురోజుకు చెప్పలేనంగా అభివృద్ధి చెందుతున్నప్పటికి "రేవల్లె - పెదాంపట్నం" రోడ్డు రద్దీ పెరిగినా, అది పెడబ్బతక నోచుకోలేదు. అలాగే పెదాంపట్నం నుండి చందోలు రోడ్డువరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. జిల్లా ఎరిపర్సన్‌వారు "అర్ అండ్ బి"కి యివ్వటానికి సుముఖంగా వున్నప్పటికి ఆ రోడును ఆ రోడ్డు భవనాల శాఖవారు తీసుకోలేకపోయారనిపించారట!

రాష్ట్రపు చెందిన ఒక అధికారి చెప్పాడు.

ఇకపోతే నగరంమండి రాజోలు మీదుగా గుడవల్లరోడ్డు, కమ్మవారి పాలెం నుండి పూడివాడమీదుగా చదుకువల్లిరోడ్డ స్థితి వేరే చెప్పనక్కరలేదు కమ్మవారి పాలెం నుండి చెరుకుపల్లి రోడ్డులో ఆరేవల్లి వద్దవున్న ఒక వంతెన ఇలాగే రేరోడ్ అటున్నది. ఈ వంతెన బస్సు ప్రయాణీకుల గుండెల్లో దడపుట్టిస్తుంది. పి. డబ్ల్యు. డి. నిర్మించాల్సిన ఈ వంతెన ఎందుకో అలక్ష్యానికి గురి అయిందో తెలియదు. మంతెన వారిపాలెం నుండి గొంపాలెం మీదుగా పిడాంపట్నం రోడ్డుఅధ్వాన్నంగా వున్నప్పటికి ఆ రోడ్డు గొల్లపాలెం వరకు మాత్రమే సరిగా వుందని పిడాంపట్నం వెళ్ళాలంటే ఒక వంతెన నిర్మాణంపూర్తి కావలసివుందని ఆ గ్రామ ప్రజలు చెబుతున్నారు. చెరుకుపల్లి మండి, అడుందాక మీదుగా "బలుసుపాలెం" వెళ్ళేరోడ్డు పై రోడ్ల పరిస్థితినే పోలివుంది.

ఏది ఏమయినప్పటికి ఈ తాలూకాలోని అన్నిరూట్లు దాదాపు అధ్వాన్న స్థితిలోనే వున్నాయి. "బాయకుల మారినా, పాలకులు మారినా, ప్రజాశాపకులు పెరిగినా ఈ తాలూకా అభివృద్ధికి నోచుకో లేకపోయిందని" పల్లపట్లు, రేవల్లె తాలూకాల దళిత వర్గాల సమాజ్య కార్యదర్శి "లోకం మూసీ" అన్నాడు. తాలూకా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న ఈ తాలూకాలోని వివిధ రోడ్ల సౌకర్యాలను పెంచి. తద్వారా "సగరంకు" బస్సుసౌకర్యాలను పెంచాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు. (క)

చిలకలూరిపేట మునిసిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసు

చిలకలూరిపేట, అక్టోబరు 16: చిలకలూరిపేట మునిసిపల్ చైర్మన్ శ్రీ బి.సి.హెచ్. స్వామినాయక్ పై 10 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం ప్రకటించారు. ఈ మేరకు వారు ఒక నోటీసును సదరు రావు పేర్ల ఆర్. డి. ఓ. కు సమర్పించి కౌన్సిలర్లు శ్రీ బిగిరాల పాండిరెడ్డి శ్రీ తూదాటి లక్ష్మీనారాయణల నాయకత్వంలో సమర్పించిన ఈ నోటీసు ఆధారంగా ఆర్.డి.ఓ. ఈనెల 31న మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసినదిగా ఒక ఉత్తర్వు జారీచేశారు. ఇది ఇలా ఉండగా 15వ వార్డు కౌన్సిలర్ శ్రీ కొత్తూరి ఆదియ్య. 9వ వార్డు కౌన్సిలర్ శ్రీ అత్తులూరి భాస్కం తమ యొక్క కౌన్సిలర్ పదవులకు రాజీనామాలను సమర్పించినట్లు శ్రీ బి.సి.హెచ్. స్వామినాయక్ తెలిపారు.

చిలకలూరిపేట బజారులో నకిలీ మందుల వేట

చిలకలూరిపేట అక్టోబరు 16: పేషెంట్ కాంపిల్స్ పేరుతో ఉన్న అనేక కంపెనీల పాడాణ మందులు. ప్రభుత్వ ఆసుపత్రులకు సరఫరా చేసిన కొన్ని మందులు స్థానిక మార్కెట్‌లో వినియోగం అయినట్లు అమ్మబడుతున్నాయి.

అయా కంపెనీల "సేల్స్ రిప్రజెంటేటివ్"లు కొన్ని దుకాణాలవారికి పేషెంట్ కాంపిల్స్‌ను అతక్కువ ధరలకు సరఫరా చేస్తున్నారు. ఈ మందులను కొందరు వ్యక్తులు కొనుగోలు చేసి పట్టణంలోను చుట్టుప్రక్కల గ్రామాలలోను అమ్మకం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి పోలీసులు పట్టణంలో అడ ప్రదేశాలలో దాడులు జరిపి సుమారు రు 30 వేల విలువగల మందులను స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసులో ముగ్గురిని అరెస్టు చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు.

ఒక రకమైన ఇంజక్షన్ బాటిల్స్ నకిలీవి నూతలపాటి సాంబశివరావు అను వకడు అమ్ముతుండగా వ్యక్తులు అనుమానించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు దుకాణాలపై దాడులు జరిపి దర్యాప్తు చేశారు.

ఇదేవిధంగా పట్టణంలో మరి కొన్ని రు. 2 లక్షల వరకు విలువగల ఈ విధమైన మందులు. ప్రభుత్వం సరఫరాచేసిన కొన్ని టానిక్‌లు ఉన్నవని పట్టణంలో ప్రముఖ వ్యక్తులు చెబుతున్నారు పాపులపై దాడులు జరిపి ప్రజా ఉపయోగమైన మందులను ప్రజలకు ఉచితంగా లభించే విధంగా చూడగలందులకు పట్టణ ప్రముఖులు కోరుతున్నారు. (క)

సత్తెనపల్లి సినీ కార్మికుల ప్రదర్శన

సత్తెనపల్లి, అక్టోబరు 16: స్థానిక సినిమాహాళ్లలో పనిచేస్తున్న సినీ కార్మికులు తమ అధ్యర్యాన ఈ రోజు నిరసన ప్రదర్శన జరిపి మండలాధికారికి కోర్కెలపత్రం అందజేశారు. తమ వేతనాలు నిర్ణయించాలని, కార్మికుల సంక్షేమ నిధి ఏర్పాటుచేయాలని, కడుపు భత్యం నిర్ణయించాలని, చట్టాన్ని వెంటనే అమలుచేయాలని వీరి కోర్కెల పత్రంలో పేర్కొన్నారు.

అధ్యక్షులు శ్రీ బాబు జమాల్, ఉపాధ్యక్షులు శ్రీ పీర్ పెద్ద సైదులు, కార్యదర్శి శ్రీ పీర్ ఖాని అధ్యర్యం వహించారు. (క)

సారాధర తగ్గించండి!

ఏలూరు, అక్టోబరు 16: పండ్ల ఎం.ఎల్. సారాను రెండున్నరరూపాయలు అమ్ముతున్నారు అంత జరిమానా పెట్టి కొని త్రాగితే కిక్కు రావటంలేదు. అందువల్ల సారాధరను తగ్గించి, ఒక రూపాయికో లేక రూపాయిన్నరకో అమ్మించండి మహాప్రభో" అని కొయ్యాడి గ్రామస్థులు ఎక్సైజ్ శాఖమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం గ్రామాన్ని సందర్శించి నప్పుడు మొర పెట్టుకున్నారు.

అంతేగాక తమ గ్రామంలో చాకడిపోలుదనీ, ఒకదానిని వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరారు.

గ్రామస్థులు చెప్పిన ఆ రెండు కోర్కెలను పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. (ప)

పోడూరు సమితిలో అభివృద్ధి

పాలకొల్లు, అక్టోబరు 16: పోడూరు సమితిలోని 69 గ్రామాలలో 1980-86 గ్రామీణాభివృద్ధి పథకం క్రింద పాలమూరు, తిల్లపూడి, అరటకర్ల, తూర్పు పాలెం, గొరింతాడ, దిగమర్రు వగైరా చెరువు, మట్టసర్రు, కవర్కాయలంక గ్రామాలను ఎంపిక చేసినట్టు, లబ్ధిదారులకు సబ్సిడీ మార్జిన్ మనీ సౌకర్యాలు కలుగచేస్తున్నట్లున్నూ పోడూరు సమితి బి.డి.ఓ శ్రీ పి. బి. ఎ. కృష్ణరావు తెలియజేశారు.

ఇదిగాక కేవలం షెడ్యూలు కులాల వారికోసం మరికొన్ని గ్రామాలు, అంటుములపల్లి, పలూరు, కొడమంచిలి, భీమలాపురం, పెనుమదం, ఎంపిక చేయడం జరిగింది. 20 శాతం మార్జిన్ మనీ సౌకర్యం వీరికి కలుగజేస్తామని అన్నారు.

బుందులో వ్యవసాయంకోసం 14 మందికి 86 వేల రూపాయలు. పశుపోషణకు 72 మందికి లక్ష యాభైవేలు, చేపల పెంపకానికి 22 మందికి 80 వేలు పాంద్ర వ్యవసాయదారులకు 22 మందికి 48 వేల 500 రూపాయలు ఇతర వృత్తులవారికి 80 మందికి లక్ష 16 వేలు రూపాయలు కేటాయించినట్లు అయన తెలియజేశారు. (క)

పాలకొల్లులో పోస్టల్ ఏజన్సీ ప్రారంభం

పాలకొల్లు అక్టోబరు 16: స్థానిక రామగుండం వద్ద పాలకొల్లు మహిళా మండలి భవనంలో నూతనంగా ప్రవేశపెట్టిన పోస్టల్ ఏజన్సీ పథకాన్ని భీమవరం పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీ సుబ్బారావు ప్రారంభించారు. ఇటీవల పాలకొలు పెద్ద పోస్టాఫీసు నూతనభవనం ప్రారంభోత్సవం సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ సైదులు మహిళా మండలివారికి ఈ ఏజన్సీవసతికాన్ని అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకం ప్రారంభించిన పట్టణాలలో "పాలకొల్లు" రెండవ పట్టణం. ఈ పథకంలో స్టాంపుల అమ్మకంతోపాటు మనియార్డర్లు, రిజిష్టర్డ్ లెటర్లు కూడా తీసుకొంటారు. (క)

పొదిలి విద్యార్థులలో తగాదా : కళాశాల మూత

పొదిలి, అక్టోబరు 16: స్థానిక యస్. డి. కే. పి. డిగ్రీకళాశాలలో విద్యార్థి మధ్యలోపల్య పర్యవసించి ఈనెల 8 నుండి కళాశాల నిరవధికంగా మూసివేశారు.

డిగ్రీకళాశాలలో ఈ ఏడాది విద్యార్థి యూనియన్‌కు జరిగిన ఎన్నికలలో బలమైన రెండువర్గాలవారు ప్రత్యర్థులై ఎన్నికల రంగంలో నిలిచారు. కాని కేవలం 7 ఓట్ల శేషాతో మెజారిటీ స్థానాలు గెలుచుకున్నారు. అప్పటినుండి ఎన్నికలలో గెలిచినవర్గానికి ఓడిన వర్గానికి మనస్పర్థలుతావడం, రెండు బలమైన ముఠాలుగా కళాశాలలో ఏర్పడడం జరిగింది.

తదుపరి ఒకరోజు విద్యార్థులు అటలాడే సమయంలో ప్రత్యర్థివర్గానికి చెందిన ఒక విద్యార్థిపై ఎన్నికలలో గెలుపొందిన వర్గానికి చెందిన కొందరు దాడిచేసి కొట్టడం, వారు ప్రిన్సిపాల్‌కు రిపోర్టు ఇవ్వడం వెంటనే స్టాఫ్‌మీటింగ్ ఏర్పాటు చేసి ప్రిన్సిపాల్ సలహాపై విద్యార్థులకు టి. సీలు ఇవ్వాలని బయటపడు విద్యార్థులను సస్పెండు చేయాలని స్టాఫ్ మీటింగులో నిర్ణయం గైకొనడం జరిగింది. ఈప్రమాదకర శిక్షణ తర్వాత గురియైనవారిలో కళాశాల విద్యార్థి సంఘ ప్రెసిడెంటు, సెక్రటరీలు కూడా ఉండటం గమనార్హం.

క్రమశిక్షణా చర్యకు గురియైన విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు క్షమాపణ చెప్పకొన్న మీదట స్టాఫ్ తాత్కాలికంగా మూడుకొని వారికి క్షమాభిక్ష పెట్టారు. కాని ప్రత్యర్థి వర్గంవారు మాకు న్యాయం జరగలేదు. స్టాఫ్ మీటింగ్‌లో తీసుకొన్న నిర్ణయాన్ని అమలు జరిపాలంటూ కళాశాలలో పికెటింగ్ కార్యక్రమం జరపటల పెట్టగా. కళాశాలను నిరవధికంగా ఈనెల 30వరకూ మూసివేశారు. (క)

దేవ గ్రామంలో పాఠశాల భవనం

నరసాపురం, అక్టోబరు 16: పోడూరు సమితిలోని దేవగ్రామంలో శ్రీమన్నెజుర్తి తిరుపతిరాయుడు పల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనానికి పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపిరాజు ప్రారంభోత్సవం చేశారు.

పెనుగొండ సర్పంచి శ్రీ అల్వాది శ్రీరంగనాయకులు పాఠశాల నిర్మాణ చేశారు.

పోడూరు సమితిఅధ్యక్షులు శ్రీపెన్మెత్స రాజారాజు అధ్యక్షత వహించారు. భవన నిర్మాణ కమిటీ తరపున మాజీ సర్పంచి మాట్లాడుతూ కీ. శే. మన్నెజుర్తి తిరుపతి రాయుడు స్మారకార్థంగా వారి బంధువులు పాఠశాల స్థలము విరాళంగా యిచ్చారని పల్లా పరిషత్ డి.ఓ లక్షల ఆర్థిక సహాయం చేయగా దేవగ్రామస్థులు సరిపడ గ్రామాల ప్రజలు రు 1 లక్ష విరాళంగా యిచ్చారని అన్నారు.

అనంట కాసనపల్లుల శ్రీ అలుగు విశ్వరంజన్ మొత్తం ఆర్థికగా పాల్గొన్నారు. (క)

విదేశీ వైద్య నిపుణులచే రాష్ట్ర వైద్యులకు శిక్షణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 16: విదేశాలలోని కొంతమంది వైద్య నిపుణులని మన రాష్ట్రం రప్పించి, వారిచే, మన వైద్యులకి శిక్షణ ఇప్పించే కార్యక్రమం ఒకటి చేపట్టనున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డా॥ ఎమ్ ఎస్ ఎస్. కోటేశ్వరరావు వెల్లడించారు. "మన డాక్టర్ల ప్రావీణ్యాన్ని తక్కువ అంచనా వేయడం కాదు కోయినా. కొన్ని కాలాలలో నిష్ణాత ప్రతిభ కలిగిన వైద్యులు విదేశాలలో వున్నారు. అటువంటి వారివద్ద ఆయా విషయాలలో శిక్షణ పొందడంలో తప్పులేదు" అని ఆయన అన్నారు. విశాఖపట్నం దిగి గోపాలపట్నంలో ఏర్పాటుచేసిన ఒక సభలో ప్రసంగిస్తూ మంత్రిపై వివరాలు వెల్లడించారు.

ఆయన ఇంకా మాట్లాడుతూ, "వైద్య రంగంలో 34 మాస్టర్ స్పెషాలిటీలు ఎన్నికచేయడం జరిగింది. వాటిలో కొన్ని మాస్టర్ స్పెషాలిటీస్ విశాఖ కే.జి. ఆసుపత్రిలో ప్రవేశ పెట్టడానికి నిర్ణయించబడింది". అని ఆయన తెలియచేశారు. విశాఖ కె. జి. ఆసుపత్రిలో పడకలసంఖ్య పెంచడం అనేది అధునిక దృక్పథం కాదని, మంత్రి అన్నారు. అధునిక వైద్యంలో అనుసత్రిలో వారాల తరబడి వుండవలసిన అవసరం లేకుండా, సత్వరం రోగాన్ని నయంచేసి వంపటం నాగరిక దేశాలలో ప్రారంభం అయిందని, అన్నారు విశాఖ కె. జి. ఆసుపత్రిలో అధునిక పద్ధతి పాయాలు కలుగజేయడానికి కావలసిన నిధులు అందేటట్లు చేయగలం అని మంత్రి హామీ ఇచ్చారు.

కుష్ఠు నివారణకి మల్టీ డ్రగ్ తెరపీ

కుష్ఠు నివారణకి "మల్టీడ్రగ్ తెరపీ" (బహుళౌషధ వైద్యవిధానం) కి సంబంధించి జరిగిన ఒక ప్రత్యేక సమావేశంలో ఆరోగ్యశాఖ మంత్రి డా॥ కోటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ వైద్య విధానానికి రాష్ట్రంలో విశాఖజిల్లాని ఎన్నిక చేశారు ఈ కొత్త విధానంవలన తక్కువ కాలంలో కుష్ఠు నివారణకి అవకాశం ఉంటుంది ఈ పథకానికి "యూనిసెఫ్" వారు ఆర్థిక సహాయం చేస్తున్నారు.

ఈ సందర్భంగా మంత్రి డా॥ కోటేశ్వరరావు ప్రసంగిస్తూ, కొన్ని యుగాల నుండి మనదేశంలో కుష్ఠువ్యాధి ఉన్నట్లు మన పురాణాలద్వారా తెలుస్తోంది. అయినా ఈ రోగాన్ని మనం అరికట్టలేకపోయాం. ప్రాథమిక దశలో కనిపెడితే. రోగాన్ని పూర్తిగా నివారించే ఔషధాలు నేడు కనిపెట్టాం" అని ఆయన అన్నారు.

కలెక్టర్ శ్రీ కె. వి. రావు ప్రసంగిస్తూ, జిల్లాలోని గరిజన ప్రాంతంలో కుష్ఠువారికి ఒక కాలనీ ఏర్పాటుచేసి, అందులో కొన్ని కుటీర పరిశ్రమలు ఏర్పాటుచేసి. వారికి వృత్తులు కల్పిస్తాం అని. అటు వైద్యం, ఇటు జీవనోపాధికూడా వారికి ఈ కాలనీలో అందుతుందని అన్నాడు. ఆరోగ్య, కుటుంబనియంత్రణశాఖ డైరెక్టర్ డా॥ సుందరరావు స్వాగతం పలుకుతూ, గ్రామీణ ప్రజలలో ఆరోగ్య విద్యనట్ల పరిధిగా ప్రచారం సాగించాలని అన్నారు.

యునిసెఫ్ "ప్రతినిధి శ్రీ అయ్యర్ ప్రసంగిస్తూ," మల్టీడ్రగ్ తెరపీ" పథకం మూడుకేంద్రాలలో అమలు పడుతున్నాం అని, అందులో విశాఖజిల్లా ప్రథమంఅని అన్నారు. ఈ మూడు పథకాలకే మొత్తం వైద్యానికి రూ. 80 లక్షలు, వైద్య పరికరాలకి రూ. 40 లక్షలు "యునిసెఫ్" వహించేస్తుందని కూడా శ్రీ అయ్యర్ తెలియచేశారు. పాంతేశ్వర విద్యాశాఖమంత్రి శ్రీ పి. హెచ్. అయ్యన్న పాత్రుడుకూడా ప్రసంగించారు. వైద్య. ఆరోగ్యశాఖ రీజినల్ డైరెక్టర్ శ్రీ మహీపతి స్వాగతం పలికారు. డా॥ జి. రామకృష్ణరాజు వందన సమర్పణ గావించారు.

చిన్న వెంకటంపల్లిలో జలాశయ నిర్మాణం

శ్రీకాళహస్తి, అక్టోబరు 16: చిత్తూరు జిల్లా బరాల మండలంలోని గంగాలుపల్లి కుకు అడ్డంగా చిన్న వెంకటపల్లి చెరువు నిర్మాణానికి విద్యాశాఖామంత్రి శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు శంకుస్థాపన చేశారు.

చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీయుత యస్ పి. రూపిలక్ష్మి రాయి అధ్యక్షత వహించారు

మంత్రి మార్గంలో ఒక మంచిపని పథకానికి శంకుస్థాపనచేసి పైపల్లె గ్రామమూరో పాఠశాల భవనాన్ని ప్రారంభించారు.

శ్రీ కృష్ణమనాయుడు మాట్లాడుతూ విద్యారంగం గతంకంటే నేడు ఎంతో పురోభివృద్ధి గాంచినదని పాఠశాలలేనప్పుడు వుండకూడదని చెప్పారు.

పై జలాశయ పథకం గురించి ఇరిగేషన్ శాఖ సూపరింటెండింగు యింజనీరు శ్రీ పి. హెచ్చేస్ సలాద్, వివరాలు తెలుపుతూ. ఈ పథకం ఖర్చు రు 17 లక్షలు 89 వేలు అని, అయకట్టు 240 ఎకరాలు అని, దీనివి ఒక్క సంవత్సర కాలంలో పూర్తి చేయగలమని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం వెనకబడిన ప్రాంతాలు, కడుపు కాటకాలలో వున్న ప్రాంతాలు, వ్యవసాయాభివృద్ధికొరకు రు 11 కొట్లు కేటాయించినదని తెలిపారు. దీనితో కొత్త జలాశయాలు, తూట చెరువులు, చెక్ డాములు, నిర్మించుటయే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ 11కొట్లలో చిత్తూరు జిల్లాకు రు 202 లక్షలు 69 వేలు. కడప జిల్లాకు రు 131 లక్షలు 33 వేలు కేటాయించారన్నారు.

పై పథకంలో చేరినదే చిన్న వెంకటాపల్లె చెరువు నిర్మాణమని. శ్రీ హెచ్చేస్ వివరించారు.

శ్రీమతి జాన్సీ లక్ష్మీబాయి ప్రభుత్వ ప్రణాళిక వివరిస్తూ యీ పథకం ఎలా వుపయోగ పోవునోటని మళ్ళించి. చెరువులు నిర్మించి వ్యవసాయాభివృద్ధిగావించుటయే లక్ష్యమన్నారు.

సర్పంచ్ వందన సమర్పణ చేశారు. (క)

పెదబాదాంలో మహిళలకు ఋణాలు

కోటబొమ్మాళి, అక్టోబరు 16: కోటబొమ్మాళి పంచాయితీ సమితిలో పెదబాదాం గ్రామములో 15 మంది మహిళలకు "డ్రోక్రా" పథకం క్రింద ఒక్కొక్కరికి 8 వందల రూపాయల చొప్పున ఋణాలు అందచేసినట్లు "డ్రోక్రా" గ్రామ సేవిక శ్రీమతి పి. రత్న కుమారి చెప్పారు గ్రామీణ మహిళాభ్యుదయం కోసం ఈ ఋణాలు వడ్డీలేకుండా ఇవ్వడం జరిగిందని బి.డి.ఓ శ్రీ టి. ధర్మారావు చెప్పారు. (క)

పర్లాకిమిడిలో మార్కెట్ స్థల సమస్య

పర్లాకిమిడి, అక్టోబరు 16: ఇక్కడ ప్రతిరోజు జరిగే మార్కెట్ ప్రాంతం ప్రజలకు చాలా యిబ్బందిగా ఉన్నది. కొట్లు పెట్టుకున్నవాడు వారిలోనే దుకాణాలు పెట్టినందున నడవటకు చాలా యిబ్బంది కలుగుతోంది. రోజు రోజుకు ఈ మార్కెట్టు కొనుగోలుదారులతోను, దుకాణాలతోను పెరిగిపోతోంది. స్థలం మాత్రం పెరగలేదు. అంతేకాక సాయంకాలంలో ఈ మార్కెట్‌లో వ్యాపారం దుకాణాలు దగ్గరే మాంసము, చేపలు దుకాణాలు పెడుతున్నారు దీనివలన పూలు కొనుటకు వచ్చినవారు అది మాది కొనకుండా పోతున్నారని పూలు అమ్మేవారు చెబుతున్నారు. వెంటనే దీని విషయమై పురపాలక సంఘం వారు తగిన తర్వాత తీసుకోవాలని ప్రజలు కోరుత

విశాఖలో జాతీయ సేవాపథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, అక్టోబరు 16: ఇక్కడ జాతీయసేవా పథకం విద్యార్థులు 13 మురికి వాడల్ని దత్తత చేసుకొని, వాటి అభివృద్ధికి పాటుపడడానికి నిర్ణయించినట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం కోఆర్డినేటర్ ప్రొఫె. టి. ఆర్. కె. రాజు తెలియచేశారు. యూనివర్సిటీపరిధిలోని వివిధ పట్టణాలలోవున్న మురికి వాడలలో వాటి అభివృద్ధికి పనిచేయడానికి జాతీయ సేవాపథకం ఒక బృహత్ పథకం తలపెట్టింది. ఈ పథకం అమలు చేయడంలో వివిధ జిల్లాలలోని అధికారులు ఎటువంటి సహకారం అందించగల తెలుసుకొనే నిమిత్తం విశ్వవిద్యాలయంలో వారితో సంప్రదింపులు జరుపుతూ వున్నామని ప్రొఫె. రాజు తెలియచేశారు.

జిల్లాలో వివిధ కాలేజీలలోని ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ల సభ ఇక్కడ జరిగింది. ప్రొ॥ టి. ఆర్. కె. రాజు సభకి అధ్యక్షత వహించారు జిలాకలెక్టరు శ్రీ కె. వి.రావు సభకి ప్రారంభోత్సవంగా గావించారు.

చేపట్టిన కార్యక్రమాలు అన్నీ ప్రణాళికా బద్ధంగా నడిపి, లక్ష్యాలు సాధించవలసినదిగా ప్రోగ్రాం ఆఫీసర్లకి కలెక్టరు శ్రీ రావు సలహా ఇచ్చారు.

ఈ క్రింద వివరించిన మురికివాడల్ని దత్తతచేసుకొని, వాటి అభివృద్ధికి కృషి చేయడానికి సభలో తీర్మానంచేశారు. కళాపాకలు ప్రాంగం డా॥ వి. ఎస్ కృష్ణా కాలేజీ విద్యార్థులు, విజయపేట. కోటవారి ఎ. వి. ఎన్. కాలేజీ విద్యార్థులు. రెల్లివీధి ఆంధ్రమెడికల్ కాలేజీవిద్యార్థులు. పెద బజారి పేట ముప్పలవారి పాలెం న్యాయ విద్యాపీఠం (లా కాలేజీ) విద్యార్థుల సహాయంలో వింతచేశ్వర మహిళా విద్యాపీఠం విద్యార్థులు. శాంతినగర్ వి. వి. కె.కాలేజీ విద్యార్థులు. విద్యానగర్ ఇంజనీరింగ్ కాలేజ విద్యార్థులు, ఆదర్శనగర్ ఆర్ట్స్ కాలేజీ విద్యార్థులు, రిజర్వ వీధి, ఎ యు. సైన్సు కాలేజీ విద్యార్థులు దత్తత తీసుకుంటారు.

జలగంపై తె.దే. శాసన సభ్యుల సవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 16: రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం కారణంగానే రాష్ట్రం ఆర్థికపరిస్థితి కుంటుపడిందని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు చేసిన వ్యాఖ్యనుతెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) శ్రీ ఎన్. చంద్రమౌళి (చీరాల) ఖండించారు.

కాంగ్రెస్ నాయకత్వం వచ్చి తమ ప్రభుత్వం చేయడంతో అసూయ చెందిన కాంగ్రెస్‌వాళ్ళు ఈవిధంగా విమర్శించడం సబబుకాదని శాసన సభ్యులిద్దరు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

దమ్ముంటే మా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం సహృదయంతో స్వీకరించి అన్ని రాష్ట్రాలలో కూడా అమలు పరచాలని శ్రీ చంద్రమౌళి, శ్రీ ఆదెన్న సవాలు చేశారు.

తపాలా ఉద్యోగులకు అవార్డులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 16: తపాలా శాఖలో విశిష్టమైన సేవలు చేసిన పద హారుగురు వ్యక్తులకు గవర్నర్ డా. శంకర్‌దయాళ్‌శర్మ "దాక్సేవా అవార్డ్", "సైనెన్స్ సేవాఅవార్డు"ను అందజేశారు.

సర్వశ్రీ ఎం. వెంకటరామారావు, రామమోహనరావు, లక్ష్మీనారాయణ, షేక్ బంగెల్లా సాహెబ్, ఎన్. సుబ్బరత్నం, ఎన్. ప్రకాశరావు, అశోక్, షేక్ మహబూబ్, వి. మువికృష్ణ, ప్రేమదాస్, కె. చంద్రశేఖర్, డి. సుబ్రహ్మణ్యం, వి.వి.ఎస్. దాస్యలు, శ్రీమతి నాగరత్నంలు దాక్సేవా అవార్డులు అందుకున్నారు.

సైనెన్స్ సేవామెడల్‌ను శ్రీ ఎం. వి. రమణప్పకు గవర్నర్ బహూకరించారు.

అనంతరం పోస్టుమాస్టర్ జనరల్ శ్రీసైదులు గవర్నర్‌కు, రాష్ట్ర పెరికల జనరల్ మేనేజరుకు, హైదరాబాద్ పెరికల జనరల్ మేనేజరుకు ప్రత్యేక తపాలా ఆల్బమ్ బహూకరించారు.

గృహనిర్మాణ మండలికి ముఖ్యమంత్రి ఆదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 16: జేపట్టబోయే పథకాలను వివరిస్తూ నెలరోజులలో ఒక కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని మాతవరం పున్నర్వ్యవస్థీకరించిన రాష్ట్ర గృహనిర్మాణ మండలిని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నేడు ఆదేశించారు.

గతబోర్డు పనితీరులో అనేక అవకతవకలు జరిగాయని, ఇప్పటిబోర్డు పద్ధతులు దాటిని సరిదిద్దాలని, బోర్డుకు ప్రారంభోత్సవంచేస్తూ ఆయన కోరారు.

మార్కాపురంలో వన్యప్రాణి సప్తాహం

మార్కాపురం అక్టోబరు 16: వన్యమృగరక్షణ సప్తాహం ప్రకాశం జిల్లా అటవీశాఖవారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ ఉత్సవానికి ప్రకాశంజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ వస్సిడి పెంగయ్య అధ్యక్షతవహించారు. మార్కాపురం డివిజనల్ అటవీశాఖాధికారి శ్రీ ఎ. ఉపేంద్రరావు స్వాగతమిస్తూ, వాల్మీకి, పోతన వారి కవితలలో ఒక్కొక్క చెట్టుకు ఏలాటి ప్రాధాన్యత నిచ్చినదీ, అలానే అడవి పక్షులు, మృగాలు అయిన నెమలి, కోకిల, పిచ్చుక నెంది, పులి, ఏనుగు మొదలగు వన్యమృగాలకు వారి రచనలలో దైవత్వం కలిగించి దేవతల దేవుళ్ళ విహారాలుగా ప్రాధాన్యతనిచ్చినది వివరించి అట్టివన్యమృగాలను దీపింపులలో ప్రతి పౌడుయొక్క కార్యక్రమగుర్తించి తద్వారా అడవుల పెంపుకు, అడవి మృగాల పెంపుదలకు తోడ్పడవలెనని కోరారు.

ఈ సభలకు ముఖ్యఅతిథిగా జిల్లాకలెక్టరు శ్రీ వి. యస్. సంబిరీ హాజరయ్యారు.

రామాలిక అడవుల శాఖాధికారి శ్రీ శంకరయ్య, కలెక్టర్ శ్రీ సంబిరీ శ్రీ వస్సిడి పెంగయ్యల వన్యప్రాణులు, అటవీ సంపదగూర్చి వివరించారు.

ప్రకాశం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ యం. కృష్ణయ్య, పర్యావరణ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల నందజేశారు ఈ పోటీలో కళాశాల ఉన్నత పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు విద్యార్థి కృష్ణమసుందర్ కూడా ఉపన్యసించారు. శ్రీ పద్మశాలి (గిద్దలూరు అటవీశాఖాధికారి) వందన సమర్పణ చేశారు. (క)

'మేరా సాథీ' లో రాజీవ్ కపూర్, మందాకిని, (ఇన్‌సెట్) జితేంద్రా, జయప్రద.

పరిశ్రమయజమానులకు నిర్వహణ స్వేచ్ఛ

అహమ్మదాబాద్, అక్టోబరు 16: వ్యాధిగ్రస్త పరిశ్రమలను మూసివేయాలని పరిశ్రమల ఉత్పత్తి పెంచటానికి, పరిశ్రమల్లో కుదుపుశిక్షలుగా సమస్యలు పెరగటం తొలగించటానికి, కార్మికులలో క్రమశిక్షణ అవసరం కూడా తక్కువ కాదని అఖిలభారత యజమానుల సంస్థ (ఏ. ఐ. ఓ. ఇ.) కోరింది.

ఏ.ఐ.ఓ.ఇ. అధ్యక్షులు పారిశ్రామిక వేత్త శ్రీ పై. కె మోడి విలేకరులతో మాట్లాడుతూ పోటీ పెరగటంద్వారా విని యోగదారులకి ఎక్కువ సౌలభ్యం చేకూర్చే వీలు కల్పించాలని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని అన్నారు.

తమ పరిశ్రమల నిర్వహణలోనూ, పారిశ్రామిక సంబంధ కమిటీలలో సహా యితర విషయాలలోనూ సిబ్బంది మహిళా కమిటీ సిఫార్సులను అమలు చేయటంలోనూ యజమానుల స్వేచ్ఛ ఉండాలని తమ సంస్థ న్యూఢిల్లీలో జరుగబోయే అఖిలభారత కార్మిక మహాసభలో వాదించనుందని ఆయన అన్నారు.

అర్చకుల గృహాల దీనస్థితి

శ్రీకాకుళం, అక్టోబరు 16: శ్రీకాకుళం జిల్లాలోని దేవాలయాలు, అర్చకుల పరిస్థితి కడు దీనస్థితిలో ఉన్నట్లు ఇటీవల స్థానిక దాసాజీ కళామందిర్‌లో జరిగిన జిలా అర్చకుల సర్వసభ్య సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పెంటలక్ష్మణశర్మ తమ ఆవేదనను వ్యక్తంచేశారు. జిల్లాలో ఎన్నో దేవాలయాల అర్చకులకు కనీసపు అవసరాలు కూడా తీరక అనేక ఇబ్బందులు గురిఅవుతున్నట్లు. అత్యావశ్యకమైన గృహసదుపాయం కూడా కరువైనట్లు ఆయన అన్నారు

ఎందరో మేనేజింగ్‌బోర్డు వారు కంట్రిబ్యూషన్ వసూలు చేయడంలో చేపేశక్తి అన్ని జిల్లా గృహనిర్మాణాలలో చూపడంలేదని, సుమారు 150 దేవాలయాల అర్చకుల ఇళ్లకు పెంకులు, గోడలు సరానికి సరమే ఉండి, ఎండ, వాన తదితర జీవరాశులు అన్నీ ఇళ్లలోనే కాపురముంటున్నాయని ఆయన అన్నారు.

ఈ విషయమై పంపు అర్చకులు శ్రీ ఇప్పలి జోగారావు, సంయుక్త కార్యదర్శి, తదితర సభ్యులూ మాట్లాడుతూ, అధికారులూ ఈ విషయమై తగు శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు ఇకనైనా తమ సమస్యలను అధికారులు అర్థంచేసుకొని తగు చర్యలు తీసుకోవాలన్న ఆశాభావాన్ని వారు వ్యక్తంచేశారు

ఈ జిల్లాలో ఉద్యోగిలోనున్న అనేక అర్చకుల ఇళ్లలో మచ్చుకు బూర్జమండలంలో, తోటవాడ గ్రామంలో ఉండే శ్రీ కేశవస్వామివారి అర్చకుల గృహాన్ని పై ఫొటోలో చూడవచ్చు

పంజాబ్‌లో దేవాలయాల ప్రేల్చివేతకు తీవ్రవాదుల కుట్ర

చండీఘర్, అక్టోబరు 16: పంజాబ్‌లో ఎన్నికలను భగ్నం చేసేందుకు గడచిన వెస్టెంబరు 26 లోగా జమ్మూ-కాశ్మీర్, పంజాబ్‌లలోని దార్శనిక దేవాలయాలను ప్రేల్చివేయాలని తీవ్రవాదులు పథకం వేశారు

అయినప్పటికీ జమ్మూలో వెస్టెంబరు 18న ఇద్దరు తీవ్రవాద నాయకులను అరెస్టు చేయడంతో వారి పథకం పారకుండాపోయింది. వెస్టెంబరు 24న ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానాన్ని హైజాక్ చేయాలని కూడా వారు పథకం వేసుకున్నారని ఉన్నత వర్గాలు తెలియజేశాయి.

అఖిలభారత సిక్కు విద్యార్థి సమాఖ్య జమ్మూ-కాశ్మీర్ విభాగం ప్రధాన కార్యదర్శి పర్‌బ్జిత్‌సింగ్ కాంగ్రెస్ (ఐ) నాయకుడు కుమారుడు మీతు బయాన్‌సింగ్ లను తీవ్రంగా ప్రశ్నించినమీదట ఈ పథకం వేసిన మూలాలని మరో అరుగురు కుట్రదారులు అరెస్టు చేయబడినట్లు, వారు "ఖలిస్థాన్ తీవ్రవాదవర్గంగా" చెప్పుకొంటున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి.

త్రికూట హిల్స్‌లోని వైష్ణవిదేవి ఆలయం, జమ్మూలోని రఘునాథ దేవాలయము శ్రీనగర్‌లోని శంకరాచార్య ఆలయం, అమృత్‌సర్‌లోని దుర్గయాన దేవాలయాలను ప్రేల్చివేయాలని వారు లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ వర్గాలు వివరించాయి.

పోతురాజు పెంటవద్ద లారీ ప్రయాణికుల దోపిడి

గిద్దలూరు అక్టోబరు 16: నలమల అడవులు ప్రాంతంలోని దిగువమెట్టకు ఒక కిలోమీటరు దూరంలోని పోతురాజు పెంటవద్ద 12 వ తేదీ అర్ధరాత్రివేళ నందాయలనుండి మార్కాపురం అరటి కాయలు లోడుతో వస్తున్న లారీని రోడ్డుకు అడ్డంగా రాళ్ళు పెట్టి నిలిపివేశారు. లారీ రెండు టైర్లు పగిలిపోయాయి. లారీలో ఉన్న ఆడుగురినుండి నాలుగు వాచీలు, నాలుగు ఉంగరాలు, అయిదువందల రూపాయలు నగదు అదే లారీలో వున్న ఒక స్త్రీ నుండి తాళిబొట్టు, ముక్కుపుడక, 6 తులం దుస్తులు దోచుకున్నట్లు తెలిసింది.

యీలోగా అనంతపురం, విజయవాడ ఎక్స్‌ప్రెస్ బస్సు రావటంతో దుండగులు బస్సుపైకూడా రాళ్ళు విసిరారు. బస్సులోని పోలీసులు అయిదాల్లు కాల్పులు జరిపారు.

జిలా పోలీసు అడిషనల్ యస్ పి శ్రీ గోపాలకృష్ణ గిద్దలూరు వచ్చి నేరం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. వారి ఆధ్వర్యంలో గిద్దలూరు సర్కిల్ యస్ ఐ శ్రీ దేవదానం దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడారంగం:

గులాం ట్రోఫి డ్రా: తమిళనాడు గెలుపు

మద్రాసు, అక్టోబరు 16: 19 ఏండ లోపువారి గులాం మహమ్మద్ ట్రోఫీ 3 రోజుల దక్షిణమండల క్రికెట్ పోటీలో తమిళనాడు హైదరాబాద్‌ల మధ్య నేడు ఇక్కడ డ్రాగా ముగిసింది. కాని తమిళనాడు మొదటి ఇన్నింగ్స్‌లో ఆదిక్యత సంపాదించడంవల్ల ఆ జట్టు గెలుపొందినట్లు ప్రకటించారు.

వరుసగా 6 వ సారి తమిళనాడు ఈ ట్రోఫీ గెల్చుకున్నది.

తమిళనాడు 4 వికెట్లకు 423 పరుగులు చేసి డిక్లేర్ చేయగా హైదరాబాద్ నిన్న ఆట ముగిసేవేళకు మూడు వికెట్లకు 117 చేసి నేడు 91 నిమిషాలలోనే 62 పరుగులు మాత్రమే చేసి అంతా అవుటయ్యారు. ఫాలో ఆన్ అయి రెండవ ఇన్నింగ్స్‌లో వారు 69 ఓవర్లలో 18 వ మాండెంటరీఓవర్ దివరికి ఆట నిలుపుచేసే సమయానికి 9 వికెట్లకు 258 పరుగులు చేశారు.

స్థిరంగా బ్యాట్ చేసి మహమ్మద్ అస్పాన్ చేసిన యువరాజ్ సింగ్‌తో 2 వ వికెట్‌కి 65 పరుగులు, విజయకుమార్‌తో 8 వ వికెట్‌లో 62, నివరి పారిగా 18 పరుగులు వెంకటపతిరాజుతో చేశారు.

కూచ్‌బిహార్ టోర్నమెంటు పశ్చిమమండల జట్టుకు సుధీర్‌తానా కెప్టెన్

రాజ్‌కోట్, అక్టోబరు 16: ఢిల్లీలో అక్టోబరు 29 నుండి 31 వరకు జరిగే కూచ్‌బిహార్ క్రికెట్ టోర్నమెంటు 3 రోజుల సెమీఫైనల్స్ పోటీలో దక్షిణ మండలంజట్టుతో ఆడే పశ్చిమ మండలం 15 మంది సభ్యులజట్టుకు సౌరాష్ట్రకు చెందిన సుధీర్‌తానా నాయకత్వం వహిస్తాడు. జట్టులో సుధీర్‌తానా(కెప్టెన్), వీరభద్రసింగ్‌గోహిల్, యమేష్‌పోపట్, హాకిష్ మక్వానా (బిడ్‌దిత్రాయ్ (అందరూసౌరాష్ట్రవాడు) బు సూ వయోవియా, ప్రసాద్ దేశాయ్ పంజిన్‌కాపన్(అందరు బొంబాయి వాడు) రోహన్‌సాల్వీ, ఎస్ రంజన్ అభిజిత్ దేవుపాండే (మహారాష్ట్ర) సంతోష్ కాహర్ పరేష్‌మోడియా (ఇరోడ) శరణ్‌కిరాలా ముకుల్ పర్మార్ (గుజరాత్)లు ఉన్నారు.

అంతర్విశ్వవిద్యాలయ దక్షిణమండల ఫుట్‌బాల్ పోటీలో మద్రాసు గెలుపు

తిరుచూర్, అక్టోబరు 16: అంబర్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ దక్షిణమండల పోటీలో నిన్న ఇక్కడ మద్రాసు, భారతీదాసన్ జట్టుని 5-0 స్కోరుతో చిత్తుచేసింది. లెఫ్టిఇన్‌సైడ్ తమ రైతన్నన్ రెండు గోలుల. సుబ్రమణియన్, పెట్రిసెల్, పాతీలాఒక్క గోలు చేశారు.

మరో పోటీలో తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయ జట్టు వెంకటేశ్వర విశ్వవిద్యాలయ జట్టును 6-5 స్కోరుతో ఓడించింది

న్యూఢిల్లీ, అక్టోబరు 16: మొన్న ఉదయం తీవ్ర గుండెపోటుకు గురైన ప్రముఖ క్రికెట్ ఆటగాడు శ్రీ లాలా అమరనాథ్ పరిస్థితి నిన్న కొంత మెరుగైనా అందోళనకరంగానే ఉందని రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భార్గవ నిన్నరాత్రి ప్రకటించారు.

గోవా, మణిపూర్ జట్లుమధ్య ఫుట్‌బాల్ ఫైనల్స్ నేడే

తన్‌మకియా, అక్టోబరు 16: 7వ ఫ్రీడం ఫెడరేషన్ కప్పు ఫుట్‌బాల్ టోర్నమెంటులో పశ్చిమబెంగాల్‌ని 2-0 స్కోరుతో నిన్నజరిగిన సెమీఫైనల్స్‌లో ఓడించి మణిపూర్ ఫైనల్స్‌కి చేరుకుంది. నేడు గోవాతో ఫైనల్స్ ఆడాలి.

పాస్పీడ్ ప్లేయర్స్ 3వ రౌండులో ప్రవేశం

పూనా, అక్టోబరు 16: నిన్న ఇక్కడ ప్రారంభమయిన 32వ జాతీయ స్క్వాష్ రాకెట్ పోటీలో పాస్పీడ్ ప్లేయర్స్ శేఖరగా 3వ రౌండులో ప్రవేశించారు.

నిన్న ఉదయం ఉత్సుకతగా జరిగిన పోటీలో వడేమ్ హైదర్ (స్టీఫెన్ కళాశాల ఢిల్లీ) సునిల్ గోపాల్‌ని 6-9, 9-5, 9-6, 9-2 స్కోరుతో ఓడించింది.

హాంకాంగ్‌లో జరిగిన ఆసియా జూనియర్ ఛాంపియన్ పోటీలో విజయంపొందిన 4 జూనియర్ ప్లేయర్స్‌లో అర్జున్‌సింగ్, సైన్ప్రవ్ మెహతా, సునిల్‌గోపాల్, శివన్ భాగ్‌చులు ఈ టోర్నమెంట్‌లో అందరికి భారతీయ దుస్తుల్లో అకర్షవంతంగా కన్పడుతున్నారు.

శ్రీ కాళహస్తికి స్వామీజి త్రయంరాక

శ్రీకాళహస్తి, అక్టోబరు 16: బెంగాలు రాష్ట్రంలోని బేలూరు శ్రీ రామకృష్ణమఠం అధిపతి శ్రీ వందనానందస్వామి హైదరాబాదు శాఖ అధిపతులు శ్రీ శ్రీ అదిముక్తానందస్వామిజీ, శ్రీ శ్రీ రంగనానంద స్వామిజీలవారు తిరుపతినుండి శ్రీకాళహస్తీశ్వరాలయ దర్శనార్థం వచ్చారు. వారికి ఆలయకార్య నిర్వాహణాధికారి బసవపున్నారావు, ట్రస్టుబోర్డు సభ్యులు శ్రీ పి. అతో మోహన్ జే. దర్శయ్య శెట్టి పూర్ణకుంభంతో స్వాగతమిచ్చారు.

అనంతరం వారికి శ్రీ కుక్కజమ్మా క్రమం పీఠాధిపతి శ్రీ విద్యాప్రకాశానంద స్వాములు పాదరజంతో స్వాగతం పలికారు.

తిరుపతి టి. టి. డి. హిందూధర్మరక్షణ సంస్థ కార్యదర్శి శ్రీ లక్ష్మణయ్యనాయుడు శ్రీ స్వాములవారిని భక్తులకు పరిచయం చేశారు.

శ్రీ స్వాముల త్రయం అశ్రమ శాఖా పరిణామాన్ని కొనియాడి, సందేశములు అందజేశారు.

ఆశ్రమం మేనేజరు శ్రీ బి. ఈశ్వర వందనసమర్పణ చేశారు. (క)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

బీమా వైద్యసేవల శాఖ - ఉద్యోగ ప్రకటన

ప్రకాశంజిల్లాలోని అభ్యర్థుల నుండి క్రింద పేర్కొన్న ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుతున్నవి.

2. ఉద్యోగం పేరు :—(ఎ) లాబ్ టెక్నిషియన్-ఒ.సి.1. (బి)రికార్డు అసిస్టెంట్-ఒ. సి-1 (సి) స్వీపర్-ఒ. సి-1.

3. విద్య. ఇతర అర్హతలు : (ఎ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య శిక్షణ సంస్థనుండి కాని లేదా ప్రభుత్వ గుర్తింపుపొందిన సంస్థనుండి కాని మెడికల్ లేబొరేటరీ టెక్నిషియన్ కోర్సు ప్యాసై ఉండాలి. (బి) 10వ తరగతి పాసై ఉండాలి. (సి) ప్రాంతీయభాషలో చదువుట, వ్రాయుట వచ్చి ఉండాలి.

3. జీతం స్కేలు :— (ఎ) రు. 450-700 (బి) రు. 350-560 (సి) రు. 290-425

4. అనుభవము :— పూర్వానుభవమున్న వారు పేర్కొనండి.

5. వయస్సు :— 18 సం॥ నిండి 34 సం॥లోపు యస్సి యస్టి, బి సి లకు ప్రభుత్వ రూల్సు ప్రకారం రాయితీ కలదు.

6. దరఖాస్తులు క్రింది అడ్రసుకు పంపుటకు.

చివరి తేది :— ప్రకటన వెలువడిన 15 రోజుల లోపు.

అభ్యర్థులు తెల్లకాగితముపై (లేదా పైపు చేయింది) తమ పూర్తి పేరు తండ్రిపేరు ప్రస్తుత, శాశ్వత చిరునామా వయస్సు పుట్టిన తేది. యస్సి / యస్టీ / బిసి / అయినచో అ వివరాలు. విద్య ఇతర అర్హతలు. నేటివిటి అనుభవము, ఉపాధికల్పనాకేంద్రంలో రిజిస్టరయిన నెంబరు, తేదీ. సంవత్సరము పేర్కొంటు తమ అన్నిసర్టిఫికేట్ల అటెస్టెడ్ నకళ్లను దరఖాస్తుకు జతపర్చి పై వివరాలు నింపినవని హామీయిస్తూ సంతకంచేసి పంపాలి. ఏ ఉద్యోగానికి దరఖాస్తు చేయుచున్నది పేర్కొనవలెను.

(సం.) కె. వి. యస్. మూర్తి,

వరిష్ఠ యాజమాన్యాధికారి

బీమా వైద్య సేవల శాఖ

సత్యనారాయణపురం

అదికేశవయ్య వీధి. విజయవాడ-620011

DIPR No. 2985/C2/Advt.I /85

చిత్రసమీక్ష

సూర్య చంద్ర

పంకమ్మలు - పెట్టబడిదారులు - స్వార్థంకోసం కుతంత్రాలతో కట్టుకథలతో పేదలు నిరపరాధులే భూమిని అక్రమించుకొనే ఆ ఎత్తుగడను అరికట్టి పెట్టుబడిదారులకి సూర్యుడులా మండే మనిషిగా పేదలకు చల్లని చంద్రునిలా కన్పడే యువకుడు "సూర్యచంద్ర".

కడుపేదల గ్రామికత కిరి పెట్టుబడిదారు ఫ్యాక్టరీ యజమాని దోచుకుంటున్నాడని గ్రామికులకు సరయిన ఫలితం అందించి వారి జీవితాలలో వెన్నెల కురిపించడానికి కర్మాగారం నెలకొల్పిన ఆదర్శ కార్యాచరణతో "సూర్యచంద్ర"

అదర్శాల-ఆశయాల సాధనకు అనుగుణమైన భాగస్వామిని స్వీకరించాలి. తన కార్యక్రమాల సాధనలో తనకు చేదోడు వాదోడుగా ఉండగా మందిని - మమతను పెంచుకుంటూ ఉండే నిర్మలమైన వ్యక్తిని స్వీకరించాలనే ఎట్టుదలతో ఎంతోమంది సుందరాంగులు తనను చేరవచ్చినా తమ హోయలు ప్రదర్శించినా కఠిన మైన ఉద్రేకాలకు లోనుగాక తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరిస్తూ ఎదురయ్యే చిక్కులను అధిగమిస్తూ సాగిపోయే "సూర్యచంద్ర".

తన ఎత్తుగడలకు ప్యూహాలకు అడుగడుగునా అడ్డం వస్తూ చివరకు తన వ్యాపారానికి పోటీగా ఎడమవుల కర్మాగారాన్ని నెలకొల్పిన సాహసవంతుడయిన "సూర్యచంద్ర"ను ఎన్ని విధాల ప్రయత్నించినా సాధించలేక చివరకు తన్ను కూతురినే అతనికి యిచ్చి వివాహం చేయుంచిపెట్టిన పెట్టుబడిదారు. కూతురి వివాహ ప్రయత్నంలో కూడా పెట్టుబడిదారు ఎత్తుగడిల మనస్తత్వాన్నే ప్రదర్శిస్తూ ఉంటాడు.

ఆస్తి, అంతస్తు-రూపం ఉన్న అమ్మాయికి పిల్ల నివ్వడానికి ముందుకువచ్చే తలిదండ్రులు అబ్బాయి తనకు అందదని అదార్పానికి అనుగుణంగా సామాన్యురాలని వివాహం చేసుకుంటాడని తెలిసినపుడు వారి మనః ప్రవృత్తి-ఎంతటిస్థాయికి దిగజారిపోయింది.

డాల్యాంలోనే తలిదండ్రులను పోగొట్టుకుని పరాయిపందను పెరుగుతూ తన అందచందాలకు ఒడుపొడుపులకు అమాయికతను మేళవించుగుగా వేసే కాపాడుకొంటూ సూర్యుడిలా మండివేడే మనిషిలో మనసు చంద్రునిలా చల్లని వెన్నెల గ్రహించి పద్దుకు రోతూ తన కలల సౌధాలు కట్టుకోవాలనే కోరే ఆశల పూవు.

చిట్టాల్లో సూర్యకుమారినివలపుఆధారంగా విజయకృష్ణ మూవీస్ శ్రీమతి విజయనిర్మల స్క్రీన్‌ప్లే-దర్శకత్వంలో రూపొందించిన కృష్ణ సమర్పించు "సూర్యచంద్ర" ఇలాంటి సన్నివేశాలతో సాగిపోతుంది.

సూర్యుడులా మండివేడే మనిషిలాకనను సంధ్యని, చల్లని మనసుతో అందరిని ఆదరించి అలిమానించే "సూర్యచంద్ర" పాత్రకు కృష్ణ జీవంపోశాడు. తానే ఆ పాత్రగా ఆ పాత్రకోసమే పోషించుకున్నాడు.

అందచందాలకు అమాయికతను మేళవించుగుగా ఉంచి "పూజ" పాత్రను విజయశాంతిలో నిర్వహించి పాత్రకి ప్రాణంపోసింది జయప్రద.

వాయికా నాయికలుగా కృష్ణ-జయప్రదల నటించి ఈ చిత్రంలో దీప-అరుణ-చిత్ర- సత్యనారాయణ- గిరిబాబు పేట- సి. ఎల్. నారాయణ. అంజలిదేవి సూర్యకాంతం, జె.వి. సోమయాజులు మాస్టర్ అర్జున్, బేబిమీనా తమ తమ పాత్రలను ప్రతిభావంతంగా నిర్వహించారు.

రమేష్‌నాయుడు సంగీత సారధ్యంలో సూతనగాయకుడు రాజా సీతారామ్ ఈ చిత్రంలో కృష్ణకు సరిపోయే వాయిస్‌లో పాడాడు.

"గోదావరి చీరకట్టె కోనసీమ
మాగాణి చీరకట్టె ఎల్లసీమా"

అన్నపాటకు రమేష్‌నాయుడు స్వరకల్పనకు పోటీగా విప్లవీకరణలో తనదైన తనాన్ని ప్రదర్శించాడు పుష్పాల గోపీకృష్ణ.

"సూర్యచంద్ర"లో కృష్ణపాత్ర మనస్తత్వానికి అద్దంపట్టేదిగా ఉండంచే అతి శయోక్తికాదేమో! సంభవణలలో మరింత పండుదనం చేకూర్చాడు సత్యానంద్.

శ్రీమతి విజయనిర్మల దర్శకత్వ ప్రతిభకు మరొక ఉదాహరణగా చెప్పుకోతగిన "సూర్యచంద్ర" కృష్ణా ఎంటర్‌ప్రైజెస్ ద్వారా విడుదల.

—"లక్కరాజు"

ప్రజాస్వామ్య హక్కులకు హెచ్చుప్రాధాన్యం: ఉపేంద్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 16: తెలుగు దేశం ప్రభుత్వం పౌర స్వేచ్ఛ, మానవ హక్కులపై దాడి చేస్తున్నదని ఆరోపిస్తూ దేవస్థలిలో జనతాపార్టీ వార్షిక సమావేశం తీర్మానించడంపట్ల తెలుగుదేశం పార్టీ పెంటరీ నాయకుడు శ్రీ వి. ఉపేంద్ర విచారం వ్యక్తం చేశారు.

తెలుగుదేశం ప్రజల ప్రజా స్వామ్య హక్కులకు హెచ్చు ప్రాధాన్యత ఇస్తున్నదని శ్రీ ఉపేంద్ర స్పష్టం చేస్తూ, ఇటువంటి తీర్మానాన్ని ఆమోదించే ముందు జనతా పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కొందరు వచ్చి ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావుతో విషయాలను చర్చించి వాస్తవాలను తెలుసుకొనివుండే బాగుండేదని అన్నారు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న విషయాలను తెలిసిన జనతా పార్టీరాష్ట్రశాఖలో ఎవ్వరూ ఇటువంటి తీవ్రమైనఆరోపణచేయలేదని శ్రీఉపేంద్ర మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు పౌర హక్కుల రక్షణకు తంకణము కట్టుకున్నట్లు చెప్పుకొంటూ కొందరు చేసే దాష్టీకాలతో ప్రకటనలు జనతాపార్టీ శాసనసభ్యులు నాయకులు కొందరు నమ్మి వుండవచ్చునని ఆయన వ్యాఖ్యానించారు

ఆస్సాంలో "ఆస్సాం గణపరిషత్" అనే ప్రాంతీయ పార్టీ ఏర్పాటు కావటం వల్ల శ్రీ ఉపేంద్ర హర్షం వ్యక్తంచేశారు త్వరలో జరుగనున్న ఎన్నికలలో ఈ పార్టీకి పెద్ద యెత్తున ప్రజల మద్దతు లభించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

Printed and Published for Nageswara Rao Estates Privaet Ltd. by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada.5. Editor S. Radhakrishna Phones : Business 61247, 61248 Editorial 75667.

చీకటినుంచి వెలుగులోకి...1

సుమన్ డల్వార్‌గా మద్రాసులో చదువుకుని, మద్రాసు ఏ.ఐ.టి. నగర్‌లో నివాసం ఉంటున్న సుమన్ కాలేజీలో చదువు పూర్తి అవుతుండగానే తమిళంలో పలుచిత్రాల్లో నటించాడు.

యువనిర్మాత శ్రీ తమ్మారెడ్డి భరద్వాజ సుమన్ పర్సనాలిటీని చూసి తెలుగుతెరకు పరిచయం చేయాలన్న సంకల్పంతో "ఇద్దరుకిలాడీలు" చిత్రంలో బుక్ చేశాడు. "సుమన్ అతి విధేయుడేకాక అసాధారణ రహితుడు కూడా. తన వర్క్ ఏమిటో... తమ ఏమిటో అంతే నాకు అది కావాలి... యిదికావాలి అని అనాడే కాదు యీనాడు కూడా ఏ నిర్మాతని అడగలేదు... ఇప్పుడిస్తే పెట్టలేదు" అని అంటాడు తమ్మారెడ్డి భరద్వాజ. "ఇద్దరు కిలాడీలు" చిత్రం విడుదలలో కొంచెం జాప్యం జరగడంతో ప్రసుత నిర్మాత... ప్రతాప్ ఆర్ట్స్ అధినేత శ్రీ కె. రామచంద్రరావు తమ జాతీయ చిత్రం "తరంగిణి" లో సుమన్‌ను బుక్ చేశాడు. తెలుగు తెరకు పరిచయం "తరంగిణి" చిత్రంతోనే పరిచయం కావాల్సిన సుమన్. యీ చిత్రం రంగస్థలంపాటు అడి ఓ రికార్డును సృష్టించింది. అంతే నడుపగా సుమన్‌తో పలు చిత్రాలను వలు నిర్మాతలు నిర్మించారు. "వేట భారతం" చిత్రం సుమన్‌లోని పలువా సామర్థ్యాన్ని విడుదలైతే "జేమ్స్‌బాండ్ 999" చిత్రం సుమన్‌ని సుమన్ హీరోగా నిలబడగలిగేటట్లు ఋజువు చేసింది యీ చిత్రాల విజయంతో తెలుగువారు సుమన్ అందరికీ అభిమాన నటుడయ్యాడు. హీరోగా తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్నాడు నేడు తెలుగువారు సుమన్‌కు ఎన్నో అభిమాన సంఘాలు ఏర్పడ్డాయి.

తీరికవేది లేకుండా రేయింబగళ్ళు కొనసాగుతున్న సుమన్ పర్సనల్ రూమ్‌లోకి వెళ్లా "ఆంధ్రపత్రిక" విలేఖరివేనని ఒక్క క్షణంలో కరచాలనం చేసాడు బాగున్నారా? అని అడిగినప్రశ్నకు ఎంతో ఆనందంతోనిండివున్న తనకళ్ళతోనే సమాధానమిచ్చి గదిలోకి వెళ్ళాడు అతనితో పాటు "ఆంధ్రపత్రిక" విలేఖరికూడా ఆ గదిలోకి అడుగుపెట్టాడు. ఎక్కడచూసినా పూలమాలలే గుట్టలు గుట్టలుగా కన్పించాయి. చుట్టూ సాయిబాబా బొమ్మలు కన్పించాయి. ఆ విగ్రహాలముందు అగరొత్తులు వెలుగుతూవున్నాయి. ఆరోజున చిత్రపరిశ్రమలోని ప్రతి ఒక్కరూ సుమన్ దగ్గిరకు వచ్చి కౌగిలించుకుంటూ... పూలమాలలు వేసూ... కరచాలనం చేస్తూ...కుశలాపాగా క్షేమం చెప్పి సుమన్‌కు తమ అభిమానాన్ని తెలిపారు. ఆరోజు తనను చూడవచ్చిన మిత్రులతోనూ... బంధువులతోనూ... నిర్మాతలతోనూ, దర్శకులతోనూ, కోటి నటీనటులతోనూ...సాంకేతిక నిపుణులతోనూ ఆనందంగా గడిపి అక్టోబర్ 3న ఉదయం సైట్‌లో సుమన్ "మధురై" వెళ్ళాడు.

"ఆంధ్రపత్రిక" విలేఖరి అక్టోబర్ 11 న "పాండ్యన్ ఎక్స్‌ప్రెస్" లో బయల్దేరి సుమన్ దగ్గిరకు అక్టోబర్ 12 న చేరుకున్నాడు.

(ఇంకా వుంది)

-ఆంధ్రపత్రిక
మద్రాసు సినిమా ప్రతినిధి

గూండా చట్టం క్రింద అరెస్టయి ఇటీవలనే బెయిలుమీద విడుదలయిన గ్లామర్ హీరో సుమన్‌ను ఆంధ్రపత్రిక మద్రాసు సినిమా ప్రతినిధి శ్రీ జగన్ మధురైలో కలుసుకుని ప్రత్యేక ఇంటర్వ్యూ జరిపారు. అందుకు సంబంధించిన విశేషాలను పాఠకులకు అందజేయ సంకల్పించాము. (సం)

ఆకలి తీర్చేందుకే అగ్రరాజ్యాల నిదులు

న్యూఢిల్లీ, అక్టోబరు 16: అగ్రరాజ్యాలు తమ సైనికపాటవ పెంపుకు వినియోగించే భారీ సొమ్ములో 2 శాతం వ్యవసాయోత్పత్తులు పెంచటానికి మరలిస్తే ప్రపంచంలో ఆకలితో అలమటిస్తున్న అత్యధిక మానవులను ముఖ్యంగా తీవ్ర దుర్భిక్షానికి గురైన ఆఫ్రికాలోని వారిని ఆదుకోవచ్చునని గ్రామీణ అభివృద్ధి సహాయమంత్రి శ్రీ చండూ లాల్ చంద్రాకర్ అన్నాడు.

ప్రపంచ ఆహారదినం సందర్భంగా ఐక్యరాజ్య సమితి కేంద్రవద్ద వైస్ అభివృద్ధికై భారతీయ సంస్థ, ఆహార, వ్యవసాయ సంస్థ, ఐక్యరాజ్యసమితి సంస్థల భారతీయ సమాఖ్యలు సమిష్టిగా నిర్వహించిన గ్రామీణ దీదరికం, అటవీ పెంపకం అనే అంశంపై ఏర్పాటు చేసిన ఒక దర్శనాదికను ప్రారంభిస్తూ మంత్రి పైవిధంగా అన్నాడు.

ఆకలి సమస్యపైనగా, ప్రపంచంలో ఆయుధాలపై ఖర్చును తగ్గించి. ఆకలిగొన్నవారికి ఆహారాన్ని అందించేందుకు ఖర్చుచేసే విధంగా ఉద్యమాన్ని నిర్వహించేందుకూ ప్రపంచ దృష్టిని మరల్చాల్సిన అవసరం కలదని శ్రీ చంద్రాకర్ ఉద్ఘాటించాడు.

భారీ ఎత్తున అడవుల నిర్మూలనకు తలపెట్టడం. దానివలన వాతావరణం కాలుష్యమయ్యే ప్రమాదం ఏర్పడటాన్ని సమాధేశమైన నిర్వాహక సంస్థల ప్రతినిధుల ఎదుట ముచ్చటించాడు అదే సమయంలో అటవీ పెంపకం, పరిసర వాతావరణం మెరుగు పరచటం, వ్యవసాయోత్పత్తుల పెంపకంల అవసరాన్ని వివరించాడు.

ఈ సందర్భంలో వివిధ పథకాలలో భారతదేశం చేపట్టిన కృషిని వివరించాడు. ఆ పథకాలలో సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం (ఐ.ఆర్.డి.పి.) గ్రామీణ భూమిలేని నిరుద్యోగుల హామీ పథకం (ఆర్.ఎల్.ఈ.జి.పి) లను నిరుద్యోగులకు ఉపాధి కల్పించటమే గాక ఎక్కువ చెట్లు నాటటానికి కూడా ఈ పథకాలు ఉద్దేశించబడినవని ఆయన తెలియజేశాడు. దీనివలన ప్రజలు బీదరికపు రేఖను అధిగమించటానికి కూడా దోహదం అవుతుందని ఆయన అన్నాడు.

గత 5 సంవత్సరాలలో ఈ పథకాల వలన బీదరికపు రేఖకు దిగువన ఉన్నవారి శాతం 37 కి పడిపోయింది. ఈ 37 శాతంలో 40 శాతం మంది గ్రామ ప్రాంతాలకు చెందినవారు అని ఆయన వివరించాడు.

ఆంధ్రపత్రిక
డెయిలీ సీరియల్
భారతభాగ్యవిధాతా
(అన్నపూర్ణ రచన)
20-10-85 వ తేదీనుంచి ప్రారంభం

పాలడుగు ఆరోపణలు: కోటగిరి ఖండన

నూజివీడు, అక్టోబరు 16: పాలడుగు వెంకట్రావుపై జరిగిన దౌర్జన్యకాండలో తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ శ్రీ కోటగిరి హనుమంతరావు ఈ క్రింది విధంగా వివరించాడు.

శ్రీ వెంకట్రావుపై ఆదాడు జరిగిన దౌర్జన్యకాండలో తన ప్రమేయం వుందని దాష్టీకాలను. పోలీసు వారిని లోబరుచుకొని కేసును తాను బలహీనపరుస్తున్నట్లు ప్రచారంచేసిన వార్తను చూశాక ఆశ్చర్యం కలిగింది. కేవలం రాజకీయ దురుద్దేశంతో పాలడుగు చేసిన ప్రచారంగా భావిస్తున్నాను అన్నారాయన.

ఆ క్రిమినల్ కేసులో యేవో నెపాన్లను తాను కాదుమాదు చేయించటం వంటి అవికారాలు ఎన్నికలపై వచ్చిన ప్రజాప్రతినిధుల అంటాయనే విషయం తనకు కొంగ్రొత్తగా వుందనీ. శ్రీ వెంకట్రావు ఒకప్పుడు హయాంలో అయన చేదుకథలకు ఇట్టిఆరోపణలు దర్పణంగా వున్నాయని ఆరోపించాడు. ఇవి తనను కేవలం రాజకీయంగా అపఖ్యాతిపాలు చేయటానికై దురుద్దేశంతో కూడిన ఆరోపణలే నన్నారు తనమీదకాని తన అభిమానులైన పార్టీ కార్యకర్తలపై కాని ఆరోపణలు చేయవద్దని శ్రీ వెంకట్రావును కోరుతున్నాను అని కాసనసభ్యులు శ్రీ హనుమంతరావు పత్రికా విలేఖరులకు వివరించాడు. (క)

'నా ఆమరణ దీక్ష ఆగదు'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 16: కారంచేడు దళితులకోర్కెలను ప్రభుత్వం అంగీకరించేవరకు తన ఆమరణ నిరాహార దీక్షను కొనసాగిస్తానని మాజీ శాసనసభ్యుడు శ్రీ టి. అమృతరావు స్పష్టంచేశాడు.

విశాఖ ఉక్కుకర్మాగార స్థాపనసభ యందు 21వ రోజున తన ఉపవాసదీక్షను విరమించిన అంశాన్నిపత్రికలద్వారా తెలిపిన వార్తను చూశాక ఆశ్చర్యం కలిగింది. కేవలం రాజకీయ దురుద్దేశంతో పాలడుగు చేసిన ప్రచారంగా భావిస్తున్నాను అన్నారాయన.

ఆ క్రిమినల్ కేసులో యేవో నెపాన్లను తాను కాదుమాదు చేయించటం వంటి అవికారాలు ఎన్నికలపై వచ్చిన ప్రజాప్రతినిధుల అంటాయనే విషయం తనకు కొంగ్రొత్తగా వుందనీ. శ్రీ వెంకట్రావు ఒకప్పుడు హయాంలో అయన చేదుకథలకు ఇట్టిఆరోపణలు దర్పణంగా వున్నాయని ఆరోపించాడు. ఇవి తనను కేవలం రాజకీయంగా అపఖ్యాతిపాలు చేయటానికై దురుద్దేశంతో కూడిన ఆరోపణలే నన్నారు తనమీదకాని తన అభిమానులైన పార్టీ కార్యకర్తలపై కాని ఆరోపణలు చేయవద్దని శ్రీ వెంకట్రావును కోరుతున్నాను అని కాసనసభ్యులు శ్రీ హనుమంతరావు పత్రికా విలేఖరులకు వివరించాడు. (క)

పిఠాపురం మహారాజా జయంతి ఉత్సవం

పిఠాపురం, అక్టోబరు 16: శ్రీ రావు వెంకటకుమార సుహీపతి సూర్యారావుబహదూరు పిఠాపురం మహారాజావారి శత జయంత్యోత్సవం జరుపబడింది. స్థానిక జూనియర్ కళాశాలలో నిర్మించిన శ్రీ మహారాజావారి విగ్రహానికి శ్రీ చెరికాని బాపనరావు పూలమాల వేశారు. కోట గుమ్మం వద్ద బహిరంగసభ జరిపారు. కులమత వర్గరహితమైన సమాజ స్థాపనకై కృషిచేసి ఎన్నెన్నో సత్కార్యాలు చేసిన శ్రీ రావు వారిని స్మరిస్తూ వివిధ మత వక్తలు, వారివారి పవిత్ర గ్రంథాలను పఠనం చేశారు. శ్రీ బి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు. స్వీట్లు పంచారు. పేదలకు అన్నదానం చేశారు.

పొన్నాడలో వయోజన విద్యా కేంద్రాలు

పిఠాపురం అక్టోబరు 16: పొన్నాడ గ్రామంలో వయోజన విద్యాకేంద్రం ప్రారంభింపబడింది. స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ యర్రంశెట్ట సూర్యనారాయణరెడ్డి సభకు అధ్యక్షత వహించగా. శ్రీయుతులు పి. జె. బంద్ర పొలు, డా॥ మహ్మద్ వంషాద్ దదాల ఎమ్మదాసు, శ్రీమతి యస్. దయామణి యస్. సత్యనారాయణరాజు, పి. అప్పలరాజు, పి. సత్యనారాయణ, యస్. సర్దార్ పాహెబ్, ఆర్. సన్యాసిరావు, గ్రామపెద్దలు వయోజన విద్య ఆవశ్యకత వివరించారు.

కేంద్ర నిర్వాహకులైన శ్రీ షేక్ బషీరుద్దీన్ కుమారి అమ్ము మహాలక్ష్మిలను సభకు పరిచయం చేశారు.

మార్కెట్ ధరలు

మద్రాసు మార్కెట్

మద్రాసు, అక్టోబరు 16;

వేరుశనగ గింజ	470_00
వేరుశనగ నూనె	1390_00
వేరుశనగ పిండి	143_00
కొబ్బరినూనె (16.6 శా. జి.)	840_00
నువ్వుల నూనె	1290_00

వెండి, బంగారం ధరలు

	రు. పై
బంగారం 10 గ్రాములు	2185_00
వెండి (కిలో)	8940_00
10 గ్రాములు	40_40
22 క్యారెట్ల బంగారం	206_50

బొంబాయి మార్కెట్

బంగారం	2125_00
వెండి	8860_00

చిత్తూరు జిల్లాలో నీటిపారుదలకు నిదులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 16: చిత్తూరు జిల్లాలో ఈ ఏడాది నీటి పారుదల పథకాలకై ప్రభుత్వం రు. 375 లక్షలు కేటాయించినట్లు విద్యా శాఖ మంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు తెలియజేశాడు.

చిన్న నీటిపారుదల పథకాలకు కోటి రూపాయలు ప్రణాళికలోను, రాయలసీమ అభివృద్ధి పథకం క్రింద రు 2 కోట్లు, కడువు సహాయ పథకం క్రింద రు 20 లక్షలు: మధ్యతరహా నీటిపారుదలకు రు. 30 లక్షలు, మరమ్మతులకు రు. 20 లక్షలు కేటాయించడం జరిగిందని మంత్రి బుధవారం సచివాలయంలో పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పాడు.

నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఈ ఏడాది జిల్లాలో రు 2 కోట్ల వ్యయంతో 340 వ్యవసాయ గొట్టపు బావులను త్రవ్వతోందనీ, దీనివల్ల మూడున్నర వేల ఎకరాలకు నీరు లభిస్తుందని ఆయనచెప్పాడు.

ఈ జిల్లాలో 1984-85లో 10 చెక్ డాములను నిర్మించటం జరిగిందనీ, ఈ ఏడాది వంద చెక్ డామ్‌ల నిర్మాణాన్ని చేపట్టాలనుకోగా జిల్లా ప్రణాళికాకమిటీ సమావేశం రు 65 లక్షలతో 76 చెక్ డామ్‌ల నిర్మాణానికి అమోదం తెల్పిందని మంత్రి వివరించాడు.

జిలాలో ఈ ఏడాది పూట చెరువుల నిర్మాణం కొనసాగుతుందని మరో నాలుగు చెరువుల నిర్మాణానికి పెండ్లి పిలవడం జరిగిందనీ ఆయనచెప్పాడు. చిన్నవెంకటం పల్లి వద్ద రు. 20 లక్షల వ్యయంతో ఒక చెరువు త్రవ్వకం ప్రారంభమైందనీ, మరో నాలుగు చెరువుల త్రవ్వడానికి ప్రణాళికలోడ్డు ఆమోదం తెల్పిందని ఆయన చెప్పాడు.

తెలుగుగంగ పథకంవల్ల చిత్తూరు జిల్లాలో 33వేల ఎకరాలు సాగులోకి వస్తుందనీ, ప్రధాన కాలువనుండి పిల్లకాలువలు త్రవ్వితే నగరి, పుత్తూరు, చంద్రగిరి తాలూకాలలోని మరో 30 వేల ఎకరాలు సాగులోకి రాగలవని ముఖ్యమంత్రిని కోరగా ఈ ప్రతిపాదనను పరిశీలించవలసిందిగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని శ్రీ నాయుడుతెలిపాడు.

ఈ జిల్లాలో ప్రస్తుతం 15వేల ఎకరాలలో మల్బరీ తోటలు పెంచబడుతున్నాయనీ, ఏడవ ప్రణాళికాకాలానికి 30 వేల ఎకరాలలో ఈ తోటలను పెంచాలని నిర్ణయించామని ఆయన చెప్పాడు.

యు.పి.లో వరద బీభత్సం

లక్నో, అక్టోబరు 16: ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో వరద పరిస్థితి తీవ్రరూపం దాల్చి, నైనిటాల్, మరి కొన్ని కొండల్లోని పట్టణాలకు సంబంధాలు తెగిపోవడంతో పట్టణాలకు సంబంధాలు తెగిపోవడంతో పట్టణాలకు సంబంధాలు తెగిపోవడంతో